RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam





# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 12 || సంచిక : 67 || గుంటూరు || బుధవారం, జూలై 09, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 1.00 || పేజీలు : 12

# స్టేట్ ఫైట్‌కు సిద్ధమవుతున్నారా?



ఇన్నాళ్లు రెడ్ బుక్ అని భయపడి కొంత వెనక్కు తగ్గిన వారు ఇప్పుడు తలెత్తి మరీ తొడకొడుతున్నారు.


నిన్న మొన్నటి వరకూ ఇద్దరు ముగ్గురు వైసీపీ నేతలు మాత్రమే బయటకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేసేవారు.

మరికొందరు మాత్రం వ్యాపారాలు చూసుకుంటూ రాజకీయాలకు దూరంగా కాలం వెళ్లబుస్తున్నారు

అయితే కూటమి ప్రభుత్వం ఏడాది అయిన తర్వాత మాత్రం నేతలందరూ ఒక్కొక్కురుగా బయటకు వస్తున్నారు.

విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ నాయకులకు భయం పోయినట్లుంది. ఇన్నాళ్లు రెడ్ బుక్ అని భయపడి కొంత వెనక్కు తగ్గిన వారు ఇప్పుడు తలెత్తి మరీ తొడకొడుతున్నారు. నిన్న మొన్నటి వరకూ ఇద్దరు ముగ్గురు వైసీపీ నేతలు మాత్రమే బయటకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేసేవారు. వరస కేసులు నమోదవుతుండటంతో పాటు అక్రమ కేసులు బనాయిస్తుండటంతో కొంతకాలం మౌనం పాటించడమే మంచిదని భావించి తమ నియోజకవర్గానికే కొందరు వైసీపీ నేతలు పరిమితం కాగా, మరికొందరు మాత్రం వ్యాపారాలు చూసుకుంటూ రాజకీయాలకు దూరంగా కాలం వెళ్లబుస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఏడాది అయిన తర్వాత మాత్రం నేతలందరూ ఒక్కొక్కురుగా బయటకు వస్తున్నారు.ఏడాదిలోనే కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడటంతో పాటు ప్రధానంగా తమకు కూటమి వల్ల ఇబ్బందులుగా ఉన్న తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోనూ కొంత అనుకూలత కనిపిస్తుండటంతో ఇప్పుడిప్పుడే మీడియా ముందుకు వచ్చి అధికార పార్టీపై విమర్శలు చేస్తున్నారు. వల్లభనేనివంశీ, పోసాని కృష్ణమురళి, నందిగం సురేష్, కాకాణి గోవర్ధన్ రెడ్డి లాంటి వారు జైలుకెళ్లి బయటకు వచ్చారు. కేసులు పెట్టినా మహా అయితే రెండు నుంచి మూడు నెలలు జైల్లో ఉంటామని, ఆ తర్వాత నియోజకవర్గంలో సానుభూతి పెరగడంతో పాటు తమకు వచ్చే ఎన్నికల్లో అడ్వాంటేజీగా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారు. అందుకే దమ్మేంటే కేసులు పెట్టుకోవాలంటూ - మిగతా3లో



## డ్రీమ్‌లైనర్లు భద్రమే..

- 1000కి పైగా విమానాలున్నాయ్:
- ఆ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది
- అధికారిక దర్యాప్తు నివేదిక కోసం వేచిచూస్తున్నాం
- ప్రమాద ఘటనపై ఎయిరిండియా



## సీఎంగా డీకే శివకుమార్?

- వందమంది ఎమ్మెల్యేల మద్దతు
- రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారు
- రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు



## పురుషులకూ ఉచిత బస్సు ప్రయాణం?

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తరహాలోనే
- చర్చనీయంగా సీఎం సలహాదారు బసవరాజ రాయరెడ్డి వ్యాఖ్యలు
- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తోంది.

## ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయం



- బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదు
- జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామం
- రిజర్వాయర్లు.. ఆధునిక దేవాలయాల వంటివి
- నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారు
- సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలి
- సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

శ్రీశైలం

రాయలసీమను రతనాల సీమ చేయాలన్నదే తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. జులై మాసం తొలి వారంలోనే శ్రీశైలం ప్రాజెక్ట్ నీటితో నిండి పోవడం శుభపరిణామమని తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 200 టీఎంసీల నీరు ఉందన్నారు. మంగళవారం శ్రీశైలం సమీపంలోని సున్నిపెంటలో నీటి వినియోగదారులతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రిజర్వాయర్లు.. ఆధునిక - మిగతా3లో

## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం..
## ఏపీ లిక్కర్ స్కామ్

- "గత ప్రభుత్వం ఐదేళ్ల ఇసుకలో భారీ దోపిడీ చేసింది
- లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి
- మంత్రి కొల్లు రవీంద్ర



కృష్ణా

ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం ఏపీ లిక్కర్ స్కామ్ అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణా జిల్లాలోని నాగాయలంక మండలం, సోర్లగోంది గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "గత ప్రభుత్వం ఐదేళ్ల ఇసుకలో భారీ దోపిడీ చేసింది. లిక్కర్ స్కామ్‌లో చీమల పుట్ట కదుపుతుంటే అందరి పేర్లు బయటకు వస్తున్నాయి. - మిగతా3లో

## బస్తర్‌లో మందుపాతర పేలుడు..



## జగన్ భయంకర కుట్రలకు తెరలేపుతున్నాడు

- ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారు
- ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదు
- ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారు
- ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

## ఇడుపులపాయలో మహానేతకు ఘన నివాళులు

ఇడుపులపాయ

మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం వైయస్ఆర్ జిల్లా ఇడుపులపాయలోని వైయస్ఆర్ ఘాట్ వద్ద వైయస్ఆర్ సతీమణి వైయస్ విజయమ్మ, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు, అభిమానులు, వైయస్ఆర్‌సీపీ నేతలు నివాళులర్పించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు





## సంపాదకీయం

# సర్కారుబడిని సరిచేసుకోలేమా?

తమ పిల్లలకు 'మంచి' చదువు చెప్పించాలనే తల్లిదండ్రుల ఆరాటం కాస్తా విద్యావ్యాపారానికి దారితీస్తున్నది. నాణ్యమైన విద్య కావాలనే వారి తపనను తప్పుపట్టలేం. కానీ, ఇక్కడ గమనించాల్సింది చదువులేని లేదా అరకొర చదువులతో చట్టబండలైన తమ బతు కుల్లా కాకుండా, సగం కడుపు మాడ్చుకొనైనా, నెలనెలా ఫీజుకు కష్టమైనా సరే తమ పిల్లలను చదివించుకోవాలనే నిర్ణయం ప్రయివేటు యాజ మాన్యాల విద్యావ్యాపారానికి ఊతంగా మారాయి. తల్లితండ్రుల ఆశలే కార్పొరేట్ల దోపిడీ మార్గాలయ్యాయి. అయితే ఇక్కడ మనం చూడా ల్సింది సర్కార్ విధానాలే. చదువు 'రాజ్యం' బాధ్యత కదా! మరి పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తే.. 'మేం చేయలేనిదేముంది. గ్రామాలు, ఆవాసాలు అన్ని చోట్లా బడులు పెట్టాం. గురుకులాలు కూడా ప్రారంభించాం. దుస్తులు, పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అన్నీ సమకూర్చుతున్నాం' అనే సమాధానం లభిస్తుంది. మరి ఇలాంటి ప్రభుత్వ స్కూళ్లు ఇన్ని ఉన్నప్పుడు ప్రయివేటు అవసరమేమిటి? ప్రభుత్వ బడుల్లో పిల్లలు బోలోమని చేరడంతో పూర్తిగా నిండిపోయి కొత్తగా చేర్చుకోవడం లేదా? అంటే అదేం లేదు! రాష్ట్రంలో ఈరోజు విద్యార్థులు లేని పాఠశాలలు 1980 ఉండగా, ఉపాధ్యాయుల చొరవతో ఈ విద్యాసంవత్సరం అందులో 140 పాఠశాలలు తిరిగి ప్రారంభించబడినవి. బడైతే పెట్టారు కానీ దానివట్ల తల్లిదండ్రుల్లో నమ్మకాన్ని పాదుకొల్పలేకపోయారు పాలకులు. ఈ నమ్మకం సన్నగిల్లడానికి కారణాలు చాలానే ఉన్నాయి. బడి భవనం ఉన్నా దాన్ని రోజూ ఊడ్చే వారుండరు. అటెండరు కానరారు. మరుగుదొడ్లు, నీటి సౌకర్యం అంతకన్నా ఉండవు. పాఠశాల మూసిన తర్వాత పట్టించుకునేందుకు వాచ్‌మెన్ లాంటి నాథుడే కనపడడు. మరుసటిరోజు వచ్చేసరికి పాఠశాల ఆవరణ ఎలా ఉంటుందో చెప్పలేని సందర్భాలనేకం. ఎందుకంటే ఆబడి ఊరు ఉమ్మడి ఆస్తికదా! సబ్జెక్టు టీచర్ల కొరత సరేసరి. పదేండ్ల కాలం ప్రధానో పాధ్యాయులు, మండల విద్యాధికారులు లేకుండానే పాఠశాల విద్యను ఈడ్చు కొచ్చారు. నేటికీ మొత్తం 625 మండలాలకుగాను 606 మండ లాల్లో ఎంఈఓలు లేరు. 58 ఉపవిద్యాశాఖాధికారుల పోస్టులు ఖాళీగా పడి ఉన్నాయి. 33 జిల్లాలకుగాను 12 పూర్తిస్థాయి డిఈఓ పోస్టులు మాత్రమే ఉన్నాయి. గొప్పలు చెప్పుకున్న గురుకులాలన్నీ అద్దె భవనాల్లో ఇరుకు గదుల ఫ్లాట్లలో, పిల్లల మాటల ప్రతిధ్వనుల మధ్య కొనసాగు తున్నాయి. అనేక తంటాలు పడుతూ నెట్టుకొస్తున్నారు ప్రిన్సిపాళ్లు, టీచర్లు. ప్రభుత్వ బడి అంటే విశ్వాసం లేనిదిగా మారడానికీ కారణాలు చాలవా? ఇవన్నీ ఎలా ఉన్నా సమాజానికి కనిపించేది ఉపాధ్యాయులే. అపవాదు అంతా వారిపైతోసే ప్రయత్నమూ తక్కువేం కాదు! దీని వెనుక కార్పొరేట్ల ప్రోద్బలం సహజంగానే ఉంటుంది. టీచర్ల పిల్లలే మా బడిలో చదువుతున్నారంటూ విద్యావ్యాపారులు చేసే ప్రచారం మా మూలుగా ఉండదు. అం తెందుకు కార్పొరేట్ విద్యాసంస్థల అధిపతులే ప్రభుత్వ విద్యను కాపాడే ప్రతినిధులుగా చట్టసభలకు ఎన్నికై శాసనాలు చేసే స్థాయికి ఎదిగారు.

ఏదేమైనా 'బడిని బతికించుకోవడం' పౌరసమాజం బాధ్యత. అందులో టీచరు కూడా భాగస్వామి. అందుకే నేడు రాష్ట్ర వ్యాప్తంగా వేసవి సెలవుల్లో సైతం ప్రగతిశీల కాముకులైన ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా విద్యార్థుల నమోదు పెంచేందుకు జాతాలు నిర్వహిం చారు. తెలంగాణ రాష్ట్ర ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మే 25 నుండి జూన్ 5 వరకు గ్రామగ్రామాన సభలు సమావేశాలు ఏర్పాటు చేశారు. తల్లితండ్రులకు, ప్రజలకు 'బడి అంటే ముందు మేము, పిల్లలమేకదా!' 'మీ పిల్లల చదువుకోసం మేమున్నాం.' వారు చదువుకునే ఈ బడికేం కావాలో, ఈ బడిలో ఏం ఉండాలో చెపుతాం. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చివాటిని సాధించుకుందాం! నాణ్యమైన చదువెందుకుండదు? మేమంతా ఇలాంటి బడుల్లోనే కదా! చదువుకున్నది అని చెపుతూ విశ్వాసాన్ని పెంచే ప్రయత్నం చేశారు. 'తెలంగాణ పౌరస్పందన వేదిక' లాంటి ప్రజా సంఘాలు విద్య, వైద్యం, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉండాలని ప్రచార జాతాలు, తల్లితండ్రులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహి స్తున్నారు. సర్కారు బడిపట్ల సానుకూలతను పెంచుతూ గ్రామస్తుల్లో సమిష్టిగా ఊరిబడిని కాపాడుకోవాలనే తపనకై కృషి చేస్తున్నారు.పాఠశాల విద్యకుచేసే కేటాయింపులు భవిష్యత్ అభివృద్ధి కోసం వెచ్చించే పెట్టుబడిగా భావించనంత కాలం పరిస్థితుల్లో మార్పు ఆశించడం కష్టమైన పనే. గత ప్రభుత్వం దాదాపు పదేండ్లకాలం ముఖ్యమంత్రి స్థాయిలో విద్యారంగంపై సమీక్షా సమావేశం ఏర్పాటు చేయ లేదంటే, ప్రభుత్వ విద్యపట్ల పాలకుల నిబద్ధతకు ఇంతకు మించిన కొలమానం ఇంకేముంటుంది? అందుకే బడ్జెటుతో పాటు పాలకవర్గ చిత్తశుద్ధి అంతే ముఖ్యం. అసలు ఉన్న పరిస్థితుల్లోనే ఏం చేయగలమనేది నిర్ణయించి తక్షణ అమలు ప్రారంభించాలి. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఒక విద్యా సంవత్సరం గడిచిపోయి, రెండోది ప్రారంభమైంది. గతేడాది ఏం జరగలేదా, కొత్త ప్రభుత్వం ఏం చేయలేదా అంటే పదోన్నతులు, బదిలీలు ఉపాధ్యాయుల్లో ఉన్న అశాంతిని కొంతమేరకు దూరం చేసినా, అసలు సమస్యలపై కేంద్రీకరించ లేదనే చెప్పాలి.ఒక రోజంతా శాసన మండలిలో విద్యపై పూర్తిస్థాయి చర్చ చేయడం, విద్యాకమిషన్ ఏర్పాటు చేసి మౌలిక మార్పులపై సిఫారసులు కోరడం ఆహ్వానించ దగ్గ చర్యే. అయితే ఫలితాలిచ్చే పని మొదలు కావడానికింకా సమయం కావాలంటే ఆత్రం నిర్లిప్తత, ఉదాసీనతకు గురైన విద్యారంగాన్ని ఆ పరిస్థితులనుండి బయటపడేసేందుకు, సరిచేసేందుకు ఒక ప్రభుత్వాని కుండే ఐదేండ్ల కాలంలో గడిచిన ఏడాదిన్నర కాలం తక్కువేమీ కాదు! జరిగే జాప్యానికి కారాణలేవైనా గత పాలకులకు ప్రస్తుత ప్రభుత్వానికి తేడా పెద్దగా ఏముంది?అని చెప్పుకునేందుకు ఆస్కార మిచ్చినట్లవు తుంది. కీలకమైన ఉపాధ్యాయ విద్యనందించే కళాశాలలు అధ్యాపకుల ఖాళీలతో కునారిల్లి పోతు న్నాయి. రాష్ట్ర విద్యా పరిశోధనా సంస్థ (యస్‌సిఈ ఆర్‌టి) డిప్యుటేషన్లకు నిలయంగా మారింది. డైట్, జూనియర్ కళాశాలల్లో, దశాబ్ద కాలంగా ఖాళీలు కొనసాగుతున్నాయి. ఉప విద్యాశాఖాధికారులు లేనేలేరు. కొత్త మండలాలకు ఎంఈఓలు, జిల్లాలకు డీఈఓ పోస్టులు మంజూరు కావాల్సి ఉంది. 2000 స్కూల్ అసిస్టెంట్స్, ఏడువేల ఎస్జీటీ ఖాళీలున్నాయి. ఇలాంటి సమస్యల సుడిగుండంలో కూడా సగటు ఉపాధ్యాయుడు బడి బాధ్యత నాదే అని భావించడం అత్యంత ప్రధానం. ఇది సమాజం పట్ల రేపటి పౌరుల భవిష్యత్తు పట్ల ఉపాధ్యాయులకున్న బాధ్యతకు నిదర్శనం. నేడు అనేకచోట్ల ఉపాధ్యాయులు స్వచ్ఛం దంగా బడికోసం అవసరమైన డబ్బులు సైతం వెచ్చించి నిధులు సేకరించి, వేసవి సెలవులన్నీ వినియోగించి బడిబాగు కోసం కృషి చేస్తున్నారు. ఫలితంగా ఇప్పటికే కొన్ని చోట్ల విద్యార్థుల నమోదు పెరిగి 'నో అడ్మిషన్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. గతంలో మూసివేయబడ్డ బడులను పూర్వ విద్యార్థులు, గ్రామస్తుల సహకారంతో తిరిగి ప్రారంభిస్తున్నారు. విమర్శలకు సమాధానంగా మా పిల్లలను మా పాఠశాలలోనే చదివించు కుంటామని కొందరు ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. ఇలాంటివెన్ని చేసినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకున్నపుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయి. పాలకులు కేవలం ఎన్నికల కోసం ఆకర్షణీయ హామీలుగా కాకుండా నిర్దిష్ట చర్యలతో ముందుకెళ్లాలి. మాటలతో కాలం వెళ్లదీయకుండా ఆ వెంటనే మొదటి అడుగుపడాలి. సాధించిన ఫలితాలు, మెరుగైన పరిస్థితులు రాబోయే కాలంలో తమ రాజకీయ లక్ష్యానికి తోడవుతాయని, విద్యారంగానికి పెట్టే ఖర్చు సమాజం భవిష్యత్తుకు బాటవేస్తుందని, దేశ రాజకీయ భవిష్యత్తు సైతం అందులో ఇమిడి ఉంటుందనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

# కార్పొరేట్ రంగానికి కేంద్రం దాసోహం

కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం, దాని సైద్ధాంతిక భూమిక అయిన ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాల ప్రకారం కార్పొరేట్ పెట్టుబడిదారీ శక్తుల అనుకూల పరిపాలన సాగిస్తున్నది.2019లో రెండోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ అనేక ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేయటమేకాకుండా, దానికనుగుణంగా చట్టాలను రూపొందిస్తూ వస్తున్నది. మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాల అధికారాల్ని హరించి వస్తువుల, సర్వీసుల పన్ను (జిఎస్‌టి) చట్టాన్ని తీసుకొచ్చారు. జిఎస్‌టి చట్టం మూలమున రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు మున్సిపాలిటీ స్థాయికి దిగజారిపోయాయి. భారత రాజ్యాంగంలో చెప్పిన ఫెడరల్ స్ఫూర్తికి భిన్నంగా ఈ చట్టం ఉన్నది. ఆ తరువాత రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ), జాతీయ పౌరసత్వ పట్టిక (ఎన్‌ఆర్‌సి) బిల్లును, ఎన్‌పిఆర్ చట్టాలను తీసుకొచ్చింది. అదేవిధంగా భారత రాజ్యాంగంలో కశ్మీర్‌కు ఇచ్చినటువంటి స్వయం ప్రతిపత్తి 370, 35ఎ ఆర్టికల్స్‌ను రద్దు చేసింది. భారతదేశంలో ఇస్లాం ఫోబియాను రెచ్చగొట్టి మైనారిటీ ముస్లింలపై దారుణ మారణకాండ జరపటం దాని ఉద్దేశం. 1949 నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన మరుసటి దినం ఆర్‌ఎస్‌ఎస్ అధినేతలు డా. బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పడిన భారత రాజ్యాంగాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని, భారత రాజ్యాంగంగా మనస్మృతి ఉండాలని, అదే తమ అభిమతమని వారు ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ ప్రవేశికలో చెప్పినట్లుగా భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాతంత్ర, లౌకిక, గణతంత్ర రాజ్యంగా తాము ఒప్పుకోవటం లేదని వారు అనేక సందర్భాల్లో ఘంటాపథంగా చెప్పారు. ఒకే దేశం, ఒకే ప్రజ, ఒకే చట్టం పేరుతో భారతదేశాన్ని హిందూ దేశంగా లేదా హిందూ రాజ్యంగా ఏర్పడాలని ఆర్‌ఎస్‌ఎస్ ఉద్దేశమని వారు పదేపదే చెప్పారు. పూర్వం 'జనసంఘ్' రాజకీయ పార్టీయే నేటి 'భారతీయ జనతా పార్టీ'. భారతీయ జనతా పార్టీ ఏర్పడినప్పుడు గాంధీ సోషలిజం తమ లక్ష్యం అన్నారు. కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (1973) కేసులో సుప్రీం కోర్టు ధర్మాసనం భారత పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరణ చేసే అధికారం ఉన్నదనీ, అయితే పార్లమెంటు చేసే చట్టాలు రాజ్యాంగ మౌలిక స్వభావానికి లోబడి ఉండాలని, భిన్నంగా ఉండరాదని తీర్పు చెప్పింది.ఇటీవల ఆ పార్టీ నాయకులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ప్రవేశికలో 'సోషలిస్టు, సెక్యులర్' అనేటువంటి పదాలు లేవని పదేపదే చెబుతున్నారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హొసబాలే బహిరంగ ప్రకటన కూడా ఇచ్చారు. సుప్రీం కోర్టును కూడా ప్రభావితం చేసి బాబ్రీ మసీదు కేసులో తీర్పు వచ్చిన తీరును మనం చూసాం. అప్పటి ప్రధాన న్యాయమూర్తి రంజని గోగోయ్‌కి రాజ్యసభ సభ్యత్వం, మరో సుప్రీం కోర్టు న్యాయమూర్తి నజీర్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ పదవి పొందారు. భవిష్యత్తులో భారత రాజ్యాంగం మౌలిక స్వభావాన్ని కూడా పార్లమెంటు మార్చవచ్చు అనే తీర్పు వచ్చినా మనం ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. భారతీయ జనతా పార్టీకి మాతృసంస్థ అయినటువంటి రాష్ట్రీయ స్వయం సేవక సంఘానికి హిందూ రాష్ట్ర ఎజెండా ఉన్నది. భారతీయ జనతా పార్టీ ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ ఎజెండాకు అనుగుణంగా పరిపాలన సాగిస్తూ వస్తున్నది. 1991లో పివి నరసింహారావు నేతృత్వంలో తీసుకొచ్చిన లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ (ఎల్ పిజి) నయా ఉదారవాద విధానాలు బిజెపి ప్రభుత్వం మరింతగా అమలు చేస్తున్నది. అంబానీ, అదానీ లాంటి ఆశ్రితపక్షపాతులకు, కార్పొరేట్ దిగ్గజాలకు దేశసంపదను అప్పజెప్పటానికి మొత్తం ప్రభుత్వరంగ పరిశ్రమలన్నిటినీ ప్రైవేటీకరణకు పూనుకున్నది. అందుకనుగుణంగా అనేక చట్టాలను మారుస్తూ వస్తున్నది. అందులో భాగంగానే మూడు వ్యవసాయ నల్లచట్టాలను తీసుకొచ్చి మొత్తం వ్యవసాయ ఉత్పత్తులన్నిటిని అంబానీ, అదానీలకు వ్యాపార సరుకుగా చేయుటానికి పూనుకున్నది. ప్రధాన నరేంద్ర మోడీ అమెరికా సామ్రాజ్యవాదానికి జూనియర్ భాగస్వామిగా ఉంటూ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఆదేశాలకు అనుగుణంగా భారతదేశ చట్టాలను మారుస్తున్నారు అనే విషయాన్ని మనం ఇక్కడ దృష్టిలో పెట్టుకోవాలి. దీనిని భారతదేశ రైతాంగం, ప్రధానంగా ఉత్తర భారత రైతాంగం ముందు భాగాన నిలబడి దేశ రాజధాని ఢిల్లీ నగరంలో తిష్ట వేసుకుని ఆ చట్టాలను వెనక్కి తీసుకునేంతవరకు సంవత్సర కాలంపైగా దీర్ఘకాలం పోరాటం చేశారు. ఈ సందర్భంలో రైతు సంఘాలతో చేసుకున్న ఒడంబడికను నేటి వరకు అమలు చేయలేదు. అదే సమయంలో 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను 2020 సంవత్సరంలో తీసుకొచ్చారు. ఈ చట్టాలను వ్యతిరేకిస్తూ నాటినుండి నేటి వరకు కేంద్ర కార్మిక సంఘాల నాయకత్వాన, వామపక్ష పార్టీల నాయకత్వాన సుదీర్ఘమైన పోరాటంచేస్తూ ఉన్నారు. ఆశ్రితపక్షపాత పెట్టుబడిదారులకు ప్రభుత్వరంగ పరిశ్రమలను, జాతి సంపదను అప్పజెప్పటమే కాకుండా దానికనుగుణంగా గత 100 సంవత్సరాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలనే దుష్టతలంపుతో 29 చట్టాలను రద్దు పరిచి నాలుగు లేబర్ కోడ్‌లను తయారు చేసింది.మొదటిది, 2019 వేతనాల కోడ్ అమలులోకి వస్తే జాతీయ కనీస వేతనం పేరుతో రాష్ట్ర ప్రభుత్వాలు (పేమెంట్ ఆఫ్ వేజెస్)వేతనాలు నిర్ణయించే అధికారాన్ని కోల్పోతాయి. కనీస వేతనాలు (మినిమం వేజెస్) రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో అమలయ్యే అవకాశం ఉండదు. ఓవర్ టైం చేసినందుకు కానీ, సమాన పనికి సమాన వేతనం గాని కోరే హక్కును కార్మిక వర్గం కోల్పోతుంది. రెండవది, 2020 పారిశ్రామిక సంబంధాల కోడ్ అమలులోకి వస్తే సమ్మె హక్కు కోసం కార్మిక వర్గం చాలా కష్టాలు ఎదుర్కోవాలి వస్తుంది. ఈ కోడ్‌లో కార్మికులు సమ్మె చేయటానికి అనేక ఆటంకాలు కల్పించారు. 100 మంది కన్నా తక్కువ మంది కార్మిక సంస్థల్లో పని చేస్తుంటే వారిని పైనుండి తొలగించటం సులభతరం అవుతుంది. పరిశ్రమల్లో కార్మిక సంఘాల ఏర్పాటు కష్టభూయిష్టమవుతుంది. మూడవది, 2020 వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ వల్ల పది మంది కంటే తక్కువ కార్మికులు పనిచేసే కంపెనీలలో కార్మికుల ప్రాణాలకు భద్రత ఉండదు. కాంట్రాక్ట్ కార్మికులు రక్షణ కోల్పోతారు. గిగ్, ప్లాట్, ఫారం, కార్మికుల రక్షణపై సరైన నిబంధనలు రూపొందించలేనందున వారికి రక్షణ కరువవుతుంది. నాల్గవది, 2020 సామాజిక భద్రత కోడ్ అమలులోకి వస్తే ఎవరికైనా ప్రభుత్వం మినహాయింపులు ఇచ్చే అవకాశం వస్తుంది. అందువల్ల యాజమాన్యం ఇఎస్‌ఐ, పిఎఫ్‌లు, గ్రాడ్యుటి కవరేజ్ లేకుండా ఉంటుంది. కార్మికులకు ఏ అవకాశం ఉండదు. కేంద్ర ప్రభుత్వంలో పనిచేసే కోటి మంది పైబడిన స్కీం వర్కర్లకి ఈ కోడ్ వల్ల ఎటువంటి ప్రయోజనం లేకుండాపోయింది.

# కొత్తపుంతలు తొక్కుతున్న ప్రపంచ ఫ్యాషన్ టెక్నాలజీ

ప్రతి ఒక్కరు తమ ఫ్యాషన్ భావాలను వ్యక్తీకరించడానికి ఒక ప్రత్యేక మార్గాన్ని ఎంచుకుంటారు. ఒక్కొక్కరి వస్త్రధారణ ఒక్కో విధంగా ఉంటుంది. కులాలు, మతాలు, జాతులు, దేశాలు, ప్రాంతాలను బట్టి ఫ్యాషన్స్ మారుతుంటాయి. ఒక్కో జాతికి ఒక రకమైన విలక్షణ వస్త్రధారణ పద్ధతులు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచం, పరిశ్రమ చాలా పెద్దది. ఫ్యాషన్ టెక్నాలజీ క్షణక్షణం మారుతోంది. తరాలు మారిన కొద్దీ ఫ్యాషన్లు కూడా మారుతున్నాయి, కొన్ని సందర్భాల్లో వెర్రి పోకడలు కూడా సంతరించుకుంటున్నాయి. ప్రపంచ మానవాళి దృష్టిని తమ ఫ్యాషన్ల వైపుకు మరల్చడానికి, ప్రత్యేక సౌందర్య భావాలను వ్యక్తం చేయడానికి, వారి వారి విభిన్న దుస్తులు లేదా ఉపకరణాలను ప్రదర్శించడానికి ఒక వేదికగా ప్రతి ఏట 09 జూలై రోజున "అంతర్జాతీయ ఫ్యాషన్ దినోత్సవం (ఇంటర్నేషనల్ ఫ్యాషన్ డే)" పాటించుట 2016 నుంచి ఆనవాయితీగా మారింది. ఫ్యాషన్ రంగం చాలా పెద్దది. నేడు ప్రపంచ ఫ్యాషన్ పరిశ్రమ/ మార్కెట్ దాదాపు 1.84 ట్రిలియన్ డాలర్ల వ్యాపారంగా మారింది. ప్రపంచ మానవ జనాభా 8 బిలియన్లకు సాలీనా దాదాపు 100 బిలియన్ల వరకు దుస్తులు ఉత్పత్తి అవుతున్నాయి. ప్రతి ఒక్కరికి సగటున ఒక ఏడాదికి 12 – 14 దుస్తులు కొనుగోలు చేస్తున్నారు. వస్త్ర ఉత్పత్తిలో అతి పెద్ద దేశంగా చైనా తొలి స్థానాన్ని ఆక్రమించింది. ఫ్యాషన్ పరిశ్రమ ద్వారా సృజన, ఆవిష్కరణ, సంస్కృతి, వేషధారణ, పలు రకాలు దుస్తులు, కేశాలంకరణ, అలంకరణ, ఆభరణాలు లాంటి పలు అంశాలు ఉంటాయి. ఫ్యాషన్ ప్రపంచంలో వ్యక్తులు, డిజైనర్లు, క్రియేటర్స్, మోడల్స్, స్టైలిస్ట్స్, ఇన్నొవేటర్స్, ట్రెండ్స్, ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా పలు రకాల ఫ్యాషన్స్ పుట్టుకొస్తున్నాయి, మార్కెట్‌ను ముంచేస్తున్నాయి. నిన్నటి ఫ్యాషన్ నేడు పాతబడిపోయి, నేటి ఫ్యాషన్స్ కోకొల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదని, ఇది ఒక హద్దులు లేని వింత ప్రపంచమని అర్థం అవుతున్నది. ఫ్యాషన్ రంగం అంటేనే సృజనశీలత, ఆవిష్కరణ, సంస్కృతికి వైవిధ్యం, ప్రత్యేక గుర్తింపు లాంటి అంశాలకు పుట్టిళ్లు. సామాజిక మార్పులు, కళలకు అపూర్వ వేదికగా అంతర్జాతీయ ఫ్యాషన్ దినం ఉపయోగపడుతున్నది.

ఫ్యాషన్ డిజైన్ అంటే దుస్తులు, కొన్ని వస్తువులను అందంగా, వినూత్నంగా తీర్చి దిద్దే కళ అని తెలుసుకోవాలి. దీనిలో అవలంభించే పద్ధతుల సమాహారాన్ని ఫ్యాషన్ టెక్నాలజీ అని పిలుస్తాం. మానవ అభిరుచులను బట్టి దుస్తులు, అలంకార వస్తువులను తయారు చేసే నిపుణులను ఫ్యాషన్ డిజైనర్స్ అంటాం. దుస్తులు, ఉపకరణాల రూపకల్పన, ఉత్పత్తిలో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడాన్ని ఫ్యాషన్ టెక్నాలజీగా పిలుస్తున్నాం. ఫ్యాషన్ టెక్నాలజీలో ఫ్యాషన్ డిజైన్స్, వస్త్ర సాంకేతికత, ఫ్యాషన్ ఉత్పత్తులు, ఫ్యాషన్ మార్కెట్, రిటైల్ లాంటి పలు రంగాలు ఉంటాయి. నేటి డిజిటల్ యుగంలో కంప్యూటర్–సహాయ ఉత్పత్తి/డిజైన్స్, 3డి ప్రింటింగ్, ఆగ్మెంటెడ్ రియాలిటీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి పరిజ్ఞానాలు వాడబడుతున్నాయి. ఇవి ఫ్యాషన్ ప్రపంచ పరిశ్రమను మరింత సమర్థవంతంగా, సుస్థిరంగా, వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, ఆకర్షణీయంగా మార్చడంలో సహాయపడుతున్నది. ఆధునిక పౌర సమాజ అభిరుచులకు అద్దం పడుతున్నది నేటి ఫ్యాషన్ పరిశ్రమ. మారుతున్న కాలంతో పాటు ఫ్యాషన్లు కూడా అత్యంత వేగంగా మారుతున్నాయి. అంతర్జాతీయ ఫ్యాషన్ దినం వేదికగా ప్రదర్శనలు, పోటీలు, సామాజిక మాధ్యమ అవగాహనలు, నూతన బ్రాండ్ల ప్రదర్శనలు, డిస్కౌంట్స్, స్థానిక బ్రాండ్ల ప్రోత్సాహం, కొత్త బ్రాండ్ల ప్రారంభం, ఫ్యాషన్ టెక్నాలజీ సృజనకారుల గుర్తింపు లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. మానవ జాతి పుట్టుక నుంచి నేటి వరకు ఫ్యాషన్ రంగం కొత్తపుంతలు తొక్కుతూనే ఉన్నది. ఇదో వింత, విచిత్ర ప్రపంచం. పౌర సమాజంతో విడదీయరాని సంబంధం కలిగిన ఫ్యాషన్ ప్రపంచం నిన్నటి, నేటి, రేపటి తరాలకు తగిన విధంగా తమ ఉత్పత్తులను విడుదల చేస్తూనే ఉన్నాయి. ఫ్యాషన్ టెక్నాలజీ పెరగడం శుభ సూచకమే అయినప్పటికీ ఫ్యాషన్లు వెర్రితలలు వేయకూడదు,

మన సాంస్కృతిక మూలాలను మరిచి పోకూడదు. మన ప్రాంత వాతావరణాన్ని, అవసరాలను, సందర్భాలను బట్టి మన వేషధారణ ఉండాలి. ఫ్యాషన్ పేరుతో అసహ్యకర రూపును పొందరాదని గమనించాలి.

# దేశాన్ని మింగుతున్న మత్తు విపత్తు

గంజాయి అనే మత్తు పదార్థం ఈ కాలంలో దేశాన్ని మానవీయ విపత్తుగా ముప్పతిప్పలు పెడుతోంది. గ్రామీణం గానీ, పట్టణం గానీ, పాఠశాలలైనా, కళాశాలలైనా, యువతీ యువకులైనా ... తేడా లేకుండా ఈ మత్తు మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఇది కేవలం ఒక మానసిక వ్యసనం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, కుటుంబ పరిమితిని, సామాజిక సమతుల్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని నాశనం చేసే భయంకరమైన వ్యాధిగా రూపుదిద్దుకుంది. గంజాయి అనేది "గంజి మొక్క" నుండి వచ్చే మత్తు పదార్థం. దీనిలో ప్రధానంగా ఉండే క్రియాశీల పదార్థం టెట్రా హైడ్రో. కానబినాల్, ఇది మెదడులోని స్వభావాన్ని ప్రభావితం చేస్తూ తాత్కాలిక ఆనందానుభూతిని కలిగించ గలదు. అయితే దీర్ఘకాల వాడకం వల్ల మానసిక అస్థిరత, భ్రమలు, నిస్పృహ, బహుళ వ్యక్తిత్వ లక్షణాలు, ఆందోళన, విపరీత భావోద్వేగాలు తలెత్తుతాయి. ఆరోగ్యపరంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె వేగం పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి శారీరక దుష్ప్రభావాలు కలుగుతాయి. 2021లో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ రూపొందించిన డ్రగ్ వినియోగంపై జాతీయ సర్వే ప్రకారం దేశంలో సుమారు 3.1 కోట్ల మంది కనీసం ఒక్కసారి గంజాయి వాడినట్లు తేలింది. ఇందులో దాదాపు 70 లక్షల మంది గంజాయికి బానిసలుగా మారిన వారే. పట్టణాల్లో మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా 15 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కల యువత దీనికి బలవుతున్నారు. గంజాయి వినియోగానికి ప్రధాన కారణాలలో ఒకటి – సులభ లభ్యత. దేశంలోని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తృతంగా సాగవుతోంది. అక్కడినుండి ఇది దేశ వ్యాప్తంగా అక్రమంగా రవాణా అవుతోంది. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో కళాశాలలు, పబ్‌లు, పార్టీలు గంజాయి విక్రయాలకు కేంద్రాలుగా మారిపోయాయి. యువతలో స్నేహితుల ఒత్తిడి, సరదా ప్రయోగం అనే పేరుతో మొదలై, వ్యసనంగా మారుతోంది. నిరుద్యోగం, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలాలు వంటి మానసిక ఒత్తిళ్లు కూడా గంజాయి వైపు నెట్టేస్తున్నాయి. అంతేకాదు, "గంజాయి హానికరం కాదు", "ఇది ఆయుర్వేద మందు" అనే తప్పుడు ప్రచారాలు కూడా యువతను ఈ మత్తులోకి తొక్కిస్తున్నారు. ఈ మత్తు పదార్థం ప్రభావం కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్రంగా విస్తరిస్తోంది. గంజాయి వాడకం వల్ల పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గిపోతోంది. తరచుగా గైర్హాజరు అవుతూ చివరికి చదువు మానేస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మానసిక స్థిరత్వం కోల్పోవడం వలన ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నేరాల శాతం పెరుగుతోంది. గంజాయి కొనుగోలుకు డబ్బుల కోసం దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరిగాయి. డ్రగ్ ఆధారిత నేరాల శాతం గత ఐదేళ్లలో 32 శాతం మేర పెరిగిందన్నది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న నిజం. ఇటు తెలంగాణలో 2023లో మాత్రమే గంజాయి అక్రమ రవాణా కేసులు 850కి పైగా నమోదయ్యాయి. హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాల్లోనే దాదాపు 220 కేసులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, అల్లూరి సీతారామరాజు, పాడేరు, ముంపు ప్రాంతాల్లో గంజాయి సాగు కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 1,500 ఎకరాల గంజాయి సాగు గుర్తించబడి నాశనం చేయబడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వం 1985లో మాదక ద్రవ్యాలు మరియు మానసిక ప్రభావ పదార్థాల చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగం నేరంగా పరిగణించ బడుతుంది. కేంద్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్రాల్లో పోలీసు శాఖలు, ఎక్సైజ్ శాఖలు గంజాయి వ్యాపారాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి. డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ, సరిహద్దుల్లో తనిఖీలు, రహస్య సమాచార మాధ్యమాల ద్వారా గంజాయి వాణిజ్యాన్ని గుర్తించి నిర్వీర్యం చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు, కళాశాలల వద్ద డ్రగ్ నిరోధ శిబిరాలు నిర్వహించడం మొదలు పెట్టారు. 2025 నాటికి మత్తు పదార్థాల వినియోగాన్ని 50 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం "దేశీయ మత్తు నియంత్రణ చర్యల కార్యాచరణ పథకం"ను చేపట్టింది. ఇందులో అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, మానసిక చికిత్సలు, కుటుంబాల సహకారం వంటి అంశాలను మేళవించారు. కొన్ని రాష్ట్రాలు పాఠశాలల పాఠ్యాంశాలలో డ్రగ్స్ హానిపై ప్రత్యేక అధ్యాయాలు ప్రవేశ పెట్టాయి. అయితే ఈ చర్యలు సరిపోవు. సమాజం మొత్తం దీన్ని ఒక జాతీయ సంక్షోభంగా గుర్తించాలి. ప్రతీ పాఠశాల, కళాశాల, కుటుంబంలో ఈ విషయంపై చర్చ, చైతన్యం అవసరం. యువత మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండేందుకు వారికి మానసిక ఆరోగ్య మార్గదర్శకత అవసరం. ఉపాధి అవకాశాలు పెంచాలి. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా వంటి వేదికల్లో గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే దృశ్యాలను నియంత్రించాలి. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఈ పోరాటంలో భాగస్వామ్యం ఉండాలి. గంజాయి మహమ్మారి మన దేశ యువతను బలి తీసుకుంటోంది. అది కేవలం ఒక మత్తు పదార్థం కాదు – అది ఒక భవిష్యత్ హంతక మార్గం. ఈ మత్తు మాయను అంతమొందించాలి. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు, సమాజ సేవా సంస్థలు, యువతీ, యువకులు – అందరూ చేతులు కలిపి పని చేయాలి. అంతే కాదు, మానవతా దృష్టితో ఈ వ్యసనాన్ని ఔషధ చికిత్స, పునరావాసం, బోధన, శిక్షణ, క్రమశిక్షణ అనే అంశాలుగా అర్థం చేసుకుని ముందుకెళ్లాలి. మన దేశం ఆరోగ్యంగా ఉండాలంటే మన యువత ఆరోగ్యంగా ఉండాలి. యువత చేతులు సృష్టి కర్తలుగా ఎదగాలి. మత్తు పదార్థాలకు బానిసలుగా కాక. యువతను గంజాయి సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే – చైతన్యంతో, శక్తితో, స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి. అప్పుడు గంజాయి రహిత భారతం సాధ్యమే.

అప్పుడు మన దేశ భవిష్యత్తు వెలుగులవైపు ప్రయాణిస్తుంది.

# భారతదేశపు రాజసపు చిహ్నాం పులి

1969 జూలై 9 – భారత దేశ వన్యప్రాణి సంరక్షణ చరిత్రలో మైలురాయిగా నిలిచిన రోజు. ఆ రోజున భారత వన్యప్రాణి బోర్డు పులిని భారత జాతీయ జంతువుగా అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయం కేవలం ఒక జీవిని ప్రతినిధిగా ఎంపిక చేయడమే కాదు, భారత దేశం యొక్క సహజ సంపదను, వన్యప్రాణి సంరక్షణ పట్ల దేశం తీసుకున్న దృఢ నిశ్చయాన్ని ప్రతిబింబించే చిహ్నంగా నిలిచింది. ఆ కాలంలో పులుల సంఖ్య దేశ వ్యాప్తంగా వేగంగా తగ్గి పోతుండటంతో వేట, అక్రమ వాణిజ్యం, అటవీ విపత్తులు, నివాస ప్రదేశాల నాశనం వంటి కారణాల వల్ల పులుల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. 1947 నాటికి దేశంలో సుమారు 40,000 పులులు ఉన్నాయని అంచనా, కానీ 1972 నాటికి ఆ సంఖ్య 1,800కి పడిపోవడం ఆందోళనకరం. ఇలాంటి సంక్షోభంలో ప్రభుత్వం ప్రజల దృష్టిని ఆకర్షించే విధంగా పులికి జాతీయ గుర్తింపు ఇచ్చింది. ఇది ఒక అవగాహనాత్మక చర్యగా, ఒక రక్షణ ప్రమాణంగా మారింది. పులిని జాతీయ జంతువుగా ఎంపిక చేయడానికి గల ముఖ్యమైన కారణాలలో శక్తి, ధైర్యం, రాజసమైన రూపం ప్రధానమైనవి. భారతీయ సంస్కృతిలో పులి అంటే శక్తి, స్వేచ్ఛ, ఉత్సాహానికి చిహ్నం. ఇది దేశపు భౌగోళిక వైవిధ్యాన్ని ప్రతినిధిస్తుందే కాకుండా, దేశంలోని విభిన్న అటవీ ప్రాంతాల్లో – హిమాలయాల నుండి సుందర్బన్ల వరకు – విస్తరించి ఉంటుంది. పులి 'apex predatorగా, ఆహార గొలుసులో అగ్రస్థానంలో ఉండి, పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో కీలకంగా పనిచేస్తుంది. పులి భారతీయ సంస్కృతిలో, పురాణాలలో, మతపరమైన చిత్రీకరణల్లో విశేష స్థానం పొందింది. దుర్గాదేవి వాహనంగా పులి ప్రాచుర్యం పొందినదే కాదు, జానపద కళల్లో, శిల్పాల్లో, కథల్లో ఈ జంతువు కేంద్ర బిందువుగా ఉంటుంది. దీని అందం, శక్తి, విలాసవంతమైన ఆకృతి భారతీయులకు గర్వకారణం. 1969లో తీసుకున్న ఈ నిర్ణయం పులుల సంరక్షణకు ఒక బలమైన ఆరంభంగా నిలిచి, 1973లో "ప్రాజెక్ట్ టైగర్" అనే దేశ వ్యాప్తంగా అమలైన బృహత్తర పథకానికి మార్గం ఏర్పడింది. ఈ ప్రాజెక్ట్ పులుల నివాస ప్రాంతాల పరిరక్షణ, వేట నియంత్రణ, అటవీ అభివృద్ధి వంటి అంశాలలో విశేష పురోగతిని సాధించింది. 2006 నాటికి దేశవ్యాప్తంగా 1,411 పులులు మాత్రమే ఉన్నా, తర్వాతి దశాబ్దంలో అనేక చర్యల ఫలితంగా 2018 నాటికి ఆ సంఖ్య 2,967కి, 2022 నాటికి 3,167కి చేరింది. ఇది ప్రపంచంలో అత్యధిక పులుల సంరక్షణ భారత్‌దే అనే ఘనతకు మార్గం వేసింది. పులిని జాతీయ జంతువుగా ప్రకటించడ మొక గొప్ప మానవ విలువల ప్రతిబింబం. ఒక జంతువును కాపాడటానికి దేశం చేసిన సంకల్పం, సమగ్ర దృష్టిని, శాస్త్రీయ వ్యవస్థను కలిపి పనిచేయడమే దీనికి మూలం. పులిని కాపాడాలంటే ఆ నివాస వ్యవస్థను కాపాడాలి. అది పూర్తిగా ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని జీవుల జీవనశైలి సమతుల్యంగా ఉండాలి. ఇది పర్యావరణ పరిరక్షణకు, జీవవైవిధ్య రక్షణకు ప్రాథమిక బోధన. ఈ ప్రకటనతో పాటు పులి భారత దేశ చిహ్నాలలో స్థిరంగా స్థానం సంపాదించింది. ప్రభుత్వ లోగోలు, నాణేలు, తపాలా బిళ్లలు, పర్యాటక ప్రచారాలపై పులి ముఖచిత్రం కనిపించటం ప్రారంభమైంది. జాతీయ చిహ్నంగా పులి ప్రాముఖ్యత దేశ ప్రజల్లో గర్వాన్ని పెంచింది. పులి మన సంస్కృతిలో, ప్రకృతిలో, తత్వ శాస్త్రం లోనూ ఒక జీవిలా కాక, జీవితం అనే భావనను ప్రతిబింబించే జంతువుగా మారింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా భారత దేశం తన వన్యప్రాణుల పట్ల గౌరవాన్ని, బాధ్యతను ప్రకటించింది. పులి నేడు కేవలం ఒక జంతువు కాదు – అది జీవ వైవిధ్యానికి రక్షణ కవచం, భారత దేశానికి శక్తి ప్రతీక, మానవుడు ప్రకృతితో కలిసిన జీవన విధానానికి గుర్తింపు.పులిని కాపాడటం అంటే... మన భవిష్యత్తును కాపాడటం.

## ఘనంగా స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు....



కుత్బుల్లాపూర్, జులై 8,(వుదయం ప్రతినిధి),ప్రజల హృదయాలలో మహారాజుగా నిలిచి పేద ప్రజలకు అండగా నిలిచిన మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రగతినగర్, రాజీవ్ గృహకల్ప లోని వై ఎస్ ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరిస్తూ ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, వీరబాబు గౌడ్, రవీందర్ రెడ్డి, సాగర్ రెడ్డి, బండ్ల విజయ్ కుమార్, నారాయణరెడ్డి, తులసి దాస్, బొట్టు రవీందర్, ఆదిరెడ్డి, రవికుమార్, ఏ వి రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేందర్ యాదవ్, అంబారెడ్డి, మందలపు రమేష్, పంగా శ్రీనివాసరావు, శ్రీశైలం యాదవ్, మౌలేశ్వరరావు, సత్య ప్రసాద్, ప్రేమకుమార్, రఘు, మహిపాల్, లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, బాలకృష్ణ, పీతాని శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, ఆటో శ్రీను, గౌస్, రామానాయుడు, సుధాకర్, సుదర్శన్, చిరంజీవి, రామచంద్రనాయక్, నాగభూషణం, ఏడుకొండలు, భుజంగరావు, శివ నాగరాజు యాదవ్, రాధా, జ్యోతి, మార్తమ్మ, సరిత రెడ్డి, నవ్య, సత్యవతి, చిన్ని, వరలక్ష్మి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ప్రైవేటు నుండి ప్రభుత్వ పాఠశాలకు 35 మంది విద్యార్థులు

### లింగాపూర్ ఎంపీపీఎస్ ఆదర్శనీయం తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



మానకొండూరు 08(వుదయం ప్రతినిధి):అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతోందని, ప్రైవేట్ పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు లింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో చేరడం ఇందుకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.మానకొండూరు లింగాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి పేరెంట్స్ కచ్చితంగా హాజరు కావాలని అన్నారు. అప్పుడే పిల్లల చదువు తీరును తెలుసుకోవచ్చుని, ఉపాధ్యాయులతో మాట్లాడి మరింత మెరుగుపరచవచ్చని అన్నారు. ఐదవ తరగతి లోపు విద్యార్థుల పట్ల అత్యంత శ్రద్ధ అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లింగాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలకు వివిధ ప్రైవేటు పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరంలో చేరడం గొప్ప విషయం అన్నారు. ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అభినందించారు. ఈ గ్రామంలో ఐదేళ్లు నిండిన అంగన్వాడి చిన్నారులు మొత్తం మంది ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేరడం, ఏడవ తరగతి పూర్తి చేసిన నూరు శాతం విద్యార్థులు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లలో చేరడం పట్ల కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు చేసే వాట్సాప్ గ్రూపులు, యూట్యూబ్ ఛానల్ ద్వారా తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా విధానాన్ని తెలుసుకోవచ్చుని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. రెండవ తరగతి విద్యార్థినిని ఒడిలో కూర్చుండబెట్టుకొని న్యూస్ పేపర్ చదివించారు. పలువురు విద్యార్థులు ప్రయోగాత్మకంగా నేర్చుకున్న అంశాలను కలెక్టర్ కు వివరించారు. అనంతరం తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో తీసుకున్న చర్యల పట్ల అభినందించారు.

ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఎంఈఓ మధుసూదన్, తహసిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇళ్ల జాగలు రాని మాయాబజార్ అర్హులకు మళ్లీ సర్వే చేయించి న్యాయం చేస్తాం..



భద్రాద్రి కొత్తగూడెం జులై 08 (వుదయం ప్రతినిధి)చుంచుపల్లి మండల పరిధిలోని ధన్బాద్ పంచాయతీ మాయాబజార్ వీకే 7 ఓసి ప్రభావిత ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకి 3/10/2023 రోజున పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన హామీ మర్చిపోకుండా ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు ఇళ్ల జాగల పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే లిస్టులో లేని మాయాబజార్ వీకే7 ఓసి నిర్వాసితులకు మళ్లీ సర్వే చేయించి ఇళ్ల జాగలు రాని వారికి కూడా న్యాయం చేస్తామని చుంచుపల్లి మండల తాసిల్దార్ మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమిష కవి కావ్యాంజలి ,ధనసరి లక్ష్మి ,పదం శ్రీను ,ఓర్సు అనూష ,దుబ్బాల నాగమల్లేశ్వరి ,తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్



నారాయణపేట టౌన్ జూలై 8(వుదయం ప్రతినిధి)ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవగాహన కల్పించి మంజూరైన ఇండ్ల ను త్వరగా నిర్మించుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె నారాయణపేట మండలంలోని జాజాపూర్ గ్రామంలో బేస్ మెంట్ స్థాయిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారులు తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే డబ్బులు కూడా ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. అధికారులు సైతం లబ్ధిదారులను ఒకటి రెండు సార్లు కలిసి ఇండ్ల నిర్మాణాలను వేగిరం చేయించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలకు ఉచిత ఇసుక సరఫరా అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఏ ఈ, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి,తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు లో ఉన్న భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని ఊరుకొండపేట మహిళా రైతు ఆత్మహత్య ప్రయత్నం.

**-అక్రమ రిజిస్ట్రేషన్ ఆపాలని మహిళా రైతు ఆవేదన.**

**కోర్టు పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ఎలా?.**

**పోలీసుల తర్వాత సద్దుమణిగిన సమస్య.**

**ఆర్డీవో రిఫేర్ చేశాను. రెండు రోజుల గడుపు ఇచ్చాను తాసిల్దార్ యూసఫ్ అలీ తెలిపారు.**





ఊర్కొండ జూలై 08(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం మండల పరిధిలోని ఉరుకొండ పేట శివారులో గల220 సర్వే నెంబర్లు ఉన్న తమ వ్యవసాయ భూమి కొంతమంది అధికారి పార్టీ నాయకులు అక్రమంగా రిజిస్టర్ చేసుకున్నారంటూ కొండపేట గ్రామానికి చెందిన మహిళ రైతు కాయితి శశికళ శేఖర్ రెడ్డి ఊరుకొండ తాసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్య ప్రయత్నం చేయడం మండలంలో చర్చనీయశీ%శీ%గా మారింది. మండలంలోని ఉరుకొండ పేట గ్రామానికి చెందిన మహిళ రైతు శశికళ గ్రామ శివారు సర్వేనెంబర్ 220లో తమకు ఉన్న భూమిని కొంతమంది అధికార పార్టీ నాయకులు అక్రమంగా కబ్జా చేసి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని. అక్రమ రిజిస్ట్రేషన్ నిలిపివేయాలంటూ బాధ్యత మహిళ రైతు తహసీల్దార్ కార్యాలయం ముందు వాగ్దానానికి దిగారు. ఈ విషయంలో స్పందించిన తాసిల్దార్ యూసుఫ్ అలీ భూమి రిజిస్ట్రేషన్ విషయంలో స్లాట్ బుకింగ్ అయిన తర్వాత ఆపడం కుదరదని. మహిళా రైతు ఆత్మహత్య ప్రయత్నానికి పాల్పడడం చూసి స్పందించిన తహసిల్దార్ బాధ్యత మహిళా రైతును రెండు రోజుల కదుపు ఇస్తూ. ఈ విషయాన్ని కల్వకుర్తి ఆర్డీవోకు రిఫర్ చేసినట్టు తెలిపారు. మహిళ రైతు తాసిల్దార్ కార్యాలయం ముందు ఆత్మహత్య యత్నం చేయడంతో. కార్యాలయం ఆవరణలో గందరగోళంగా మారింది. స్థానిక ఎస్సై కృష్ణదేవరా. పోలీస్ సిబ్బంది రంగ ప్రవేశం చేయడంతో సమస్య సద్దుమణిగింది

## జాబ్ క్యాలెండరు విడుదల చేయాలని నిరుద్యోగుల ఆందోళన



హాసన్ పర్తి, జులై 9 (వుదయం ప్రతి నిధి): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చిన సంవత్సరం లోపే జాబు క్యాలెండరు విడుదల చేస్తామని అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ కుడా ఇవ్వలేద ని నిరుద్యో గులు మంగళవారం హన్మకొండ లో ని సెంట్రల్ లైబ్రరీ ముందు ఆందోళనకి దిగారు.నిరుద్యో గులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసగిస్తుందని మండిపడ్డారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి, ఆయా శాఖలలో ఉన్న ఖాళీలను గుర్తించి, వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

## స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం...

**: కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి**



కుత్బుల్లాపూర్, జులై 8,(వుదయం ప్రతినిధి),స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రగతినగర్ లోని వై ఎస్ విగ్రహానికి పూలమాల వేసి, కేక్ కట్టింగ్ చేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీనిఅధికారంలోకి తీసుకువచ్చి ఎన్నో అభివృద్ధి పనులు, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని వారి సేవలు చిరస్మరణీయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఏబీవీపీ ఆధ్వర్యంలో ర్యాలీ

జహీరాబాద్, జూలై 08(వుదయం ప్రతినిధి): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జహీరాబాద్ పట్టణంలో ఆచార్య డిగ్రీ కళాశాల నుంచి భాగారెడ్డి మైదానం వరకు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఉమ్మడి మెదక్ విభాగ్ కన్వీనర్ ఆకాష్ మాట్లాడుతూ ఏబీవీపీ సంఘం విద్యార్థి సమస్యలతో పాటు జాతీయ భావజాలాన్ని నేర్పిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

నారాయణఖేడ్, జూలై 08(వుదయం ప్రతినిధి): అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని డిసిసి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. సిర్గాపూర్ మండలం వాసర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పనులను మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మారుతి పాల్గొన్నారు.

## ఉరుకొండ మండలం ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం

**- ఎంపీడీవో కృష్ణయ్య**



ఊర్కొండ జూలై 08వుదయం ప్రతినిధి): జిల్లా కలెక్టర్ గారు మరియు డి.ఆర్.డి.ఓ గార్ల ఆదేశాల మేరకు ఉరుకొండ మండలంలోని అన్ని గ్రామాల మహిళా సంఘ అధ్యక్ష కార్యదర్శులు, కోశాధికారి, %ఋూ%లతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమం తేదీ 8-7-2025 నాడు ఉర్కొండ గ్రామ రైతు వేదిక యందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గత ఆర్థిక సంవత్సరం నుండి నేటి వరకు మహిళా సాధికారత లో భాగంగా వివిధ మహిళా సంఘాలు చేపట్టిన సక్సెస్ స్టోరీలను ఈ సందర్భంలో గుర్తు చేసుకోవడం శ్రీనిధి లోన్లు, బ్యాంకు లోన్లు అత్యధికంగా రికవరీ చేపట్టిన వారి వివరాలను ఈ సంబరాల్లో భాగంగా అభినందించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ముచ్చర్లపల్లి గ్రామ సంఘం, రాచర్ల పల్లి రికవరీ, మాదారం వారు బ్యాంకు నుండి కోటి 20 లక్షల బ్యాంకు లింకేజీ, ఊరుకొండ పేట 80 లక్షల శ్రీనిధి లింకేజీ అలాగే స్కూల్ యూనిఫామ్ నిర్ణయిత సమయంలో ఇచ్చినందుకు, బొమ్మరాశిపల్లి వరి కొనుగోలు కేంద్రాలు, జకినాలపల్లి ఆహార శుద్ధి యూనిట్ నిర్వహించి ముందంజలో నిలిచిన అందరికీ శాలువాలతో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కృష్ణయ్య ఎంపీడీవో ఊరుకొండ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలు సాధించిన సాధించబోయే విజయాల గురించి పొదుపు గురించి సహకారం గురించి అభివృద్ధి పథంలో పయనించాలంటే తీసుకోవాల్సిన చర్ల గురించి గ్రామ సంఘ అధ్యక్షులకు సూచన చేయడం జరిగింది. ఇలాంటి సమావేశాలు అన్ని గ్రామాలలో రేపే నిర్వహించుటకు అందరు అధ్యక్ష కార్యదర్శులకు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంతోష్ ఏపిఎం శ్యామలమ్మ మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, లక్ష్మీదేవి కార్యదర్శి లావణ్య గారు కోశాధికారి MPO లక్ష్మణ్ గారు, నరసింహా ఏపీఓ గారు సిసిలు ప్రభాకర్, సునీల్ పాల్గొనడం జరిగింది.

## పిల్లల సంరక్షణ మన అందరి భాద్యత

**: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశం.**





భద్రాద్రి కొత్తగూడెం జూలై 08( వుదయం ప్రతినిధి):జిల్లా బాలల సంరక్షణ యూనిట్ డి సి పి యు సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్,ఇటుక బట్టీలు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రం కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి, జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు.చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి, విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంజారా సామాజిక గురువు సేవాలాల్ మహారాజ్ జయంతికి జాతీయ గుర్తింపు ఇవ్వాలి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయిక్



కరీంనగర్ జూలై 08వుదయం ప్రతినిధి): దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 12 కోట్ల బంజారా ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తూ, ప్రముఖ బంజారా నాయకుడు, మాజీ పార్లమెంట్ స్యుడు ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయిక్ గారు కేంద్ర ప్రభుత్వానికి వినమ్ర విజ్ఞప్తి చేశారుఈ విజ్ఞప్తిలో ఫిబ్రవరి 15వ తేదీని శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జన్మదినాన్ని జాతీయ స్థాయి అధికారిక జయంతిగా ప్రకటించాలని కోరారుసంఘర్షణల సమయంలో బంజారాల నాయకుడిగా వెలుగులోకి వచ్చిన శ్రీ సేవాలాల్ మహారాజ్ గారు, 1739 ఫిబ్రవరి 15న, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా సమీపంలోని రాంపీ తండాలో జన్మించారు. ఆయన మద్యపానానికి, ధూమపానానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తూ, మతమార్పిడులకు వ్యతిరేకంగా, గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా ఉద్యమించారుబంజారాల జీవనశైలి, వారి ప్రత్యేక వేషధారణ, గోర్ బోలీ భాష, సంప్రదాయాలు, తాత్కాలిక జీవన విధానం తదితరాల ద్వారా వారు భారతీయ సంస్కృతికి ప్రత్యేకమైన ముద్రవేశారు. లాడ్నీ వ్యవస్థ ద్వారా బ్రిటిష్ పాలనకు ముందు దేశవ్యాప్తంగా సరుకుల రవాణాకు వారు ప్రధానంగా సహకరించేవారుబ్రిటిష్ పాలకులు 1871లో 'క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్' అమలు చేసి, బంజారాల సమాజాన్ని తీవ్రంగా దెబ్బతీశారు. ఈ క్రమంలో సేవాలాల్ మహారాజ్ గారు తమ సమాజాన్ని రక్షిస్తూ, విద్య, విలువలు, ఆత్మవిశ్వాసాన్ని నేర్పించిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందారు

ఫిబ్రవరి 15వ తేదీని శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిగా జాతీయ స్థాయిలో ప్రకటించాలి.

ఆయన్ను గౌరవిస్తూ డాక్యుమెంటరీలు, పాఠ్యాంశాల్లో చరిత్ర చేర్చాలిఅన్ని రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక కేంద్రాలు, విగ్రహాలు, పోస్టల్ స్టాంపు విడుదల చేయాలివిశ్వవిద్యాలయాల్లో సేవాలాల్ మహారాజ్ చైర్ ఏర్పాటు చేయాలిబంజారాల గోర్ బోలీ భాష, జీవన విధానం, వీరగాథలు అధ్యయనానికి ప్రత్యేక పరిశోధనా కేంద్రాలు ఏర్పాటు చేయాలిఈ డిమాంలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చినట్లయితే, దేశవ్యాప్తంగా ఉన్న లంబాడీలు (బంజారాలు) గర్వంగా భావించి, దేశానికి తమ భాగస్వామ్యాన్ని మరింతగా చాటుకుంటారని అజ్మీరా సీతారాం నాయిక్ స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు తిరుపతి నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోతు రాజు నాయక్ ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ భాస్కర్ నాయక్ లంబాడీల ఐక్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గుగులోతు లక్పతి నాయక్ బానోత్ శ్రావణ్ నాయక్ సంతోష్ చౌహాన్ సోషల్ మీడియా సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ రాథోడ్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ నాగరాజు నాయక్ శాతవాహన యూనివర్సిటీ గిరిజన నాయకులు సుభాష్ రంజిత్ శ్రీకాంత్ తారభాయ్ గౌతం దస్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## దంచి కొడుతున్న వర్షం

వికారాబాద్, జూలై 08వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల వ్యాప్తంగా వర్షం భారీ వర్షం కురుస్తుంది. ఉదయం నుంచి ఆకాశం మొత్తం మేఘాలతో కమ్ముకుంది. వర్షాలు కురవడంతో రోడ్లు మొత్తం జలమయమయ్యాయి. దీంతో గత కొన్ని రోజులుగా వర్షాలు లేకపోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## 1వ డివిజన్ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన...



కుత్బుల్లాపూర్, జులై 8,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని 1డివిజన్ క్రాంతినగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం బస్తి వాసులు కోలన్ హన్మంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఎన్ఎంసీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజి రెడ్డి, జీవీ.రెడ్డి, నవీన్, ప్రభాకర్, బుగ్గ రెడ్డి, రాజసుర, శ్రీధర్, సురేష్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

సిర్పూర్, జూలై 08(వుదయం ప్రతినిధి): కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో రైతులు మంగళవారం యూరియా కోసం రోడ్డెక్కారు. గత వారం రోజులుగా రైతులకు ఎరువులు సరఫరా చేయకపోవడంతో రోడ్డుపై బైఠాయించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. పొలంలో తమ పనులను వదులుకుని వారం రోజులుగా తిరుగుతున్నామని ఎవరూ పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టర్ తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతుల నిరసనలతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

## ఆరోగ్య శ్రీ, 108 వంటి పథకాలు వైఎస్ ఘనత

చొప్పదండి,జూలై 08(వుదయం ప్రతినిధి): పేదల గుండెల్లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోయారని ఎంసీసీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వైఎస్ 76వ జయంతి మంగళవారం చొప్పదండి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలు చరిత్రలో నిలిచి పోతాయన్నారు. మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడ సామాగ్రి పంపిణి

- విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలి
- క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం
- చిట్యాల లైన్స్ క్లబ్ అధ్యక్షులు జనగాం రవీందర్



చిట్యాల జులై 18(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా చిట్యాల మండలం వణిపాకల గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ చార్టర్ మెంబరు లయన్ రాం నరసింహారెడ్డి కర్నాటి అకాల మరణం సందర్భంగా వారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ చిట్యాల ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ వనిపాకల పాఠశాలలో అధ్యక్షులు రవీందర్ గౌడ్ జనగాం చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్స్ బహూకరించనైనది. ఈ సందర్భంగా జనగాం రవీందర్ మాట్లాడుతూ రాం నరసింహ రెడ్డి అకాల మరణం మనందరికీ తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో ఉపయోగపడతాయి, విద్యార్థులు యుద్ధతో పాటు క్రీడలలో కూడా రాణించాలి. క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి లైన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రేగులగడ్డ నరసింహా గౌడ్, కోశాధికారి శ్రీకాంత్ కొల్లోజు, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య గౌడ్, కంబంపాటి సతీష్, అవినేని రమణయ్య చౌదరి, గంగాపురం భాస్కర్ గౌడ్, కోనేటి ఎల్లయ్య, ఏర్పుల పరమేష్, రంగ వెంకటేశ్వర్లు, దంతూరి సైదులు తదితరులు హాజరైనారు.

## కార్మిక సంఘాల సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం.

### టిడబ్ల్యుజెఎఫ్ పరకాల నియోజకవర్గ కన్వీనర్ కోగిల చంద్రమౌళి.

పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)పరకాల నియోజకవర్గ కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు నియోజకవర్గ కన్వీనర్ కోగిల చంద్రమౌళి తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపుల చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ఇస్తున్నట్లు తెలియజేశారు. సమ్మెలో జర్నలిస్టులంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలోని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులంతా జూలై 9న బుధవారం కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో



పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించే ధర్నాలు, ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలన్నారు. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్ట వృత్తి ప్రమాణాలను కాపాడుకునేందుకు అందరూ ఐక్యంగా నిరసన చెప్పాలని టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ చంద్రమౌళి ప్రకటన విడుదల చేశారు.

## రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్గొండ జులై 08(వుదయం ప్రతినిధి): రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు పౌష్టికాహారం తీసుకునే విధంగా అవగాహన కల్పిస్తుండడం పట్ల నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవానిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అభినందించారు. అంతేకాక రోగులకు వారి సహాయకులకు, బంధువులకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పిస్తుండడం పట్ల కూడా ఆమె అభినందించారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది ఇలాగే మంచి వైద్య సేవలు అందించాలని చెప్పారు. మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, నాంపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. డాక్టర్లు, రోగులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ భవాని తో ఆమె మాట్లాడి గత నెల ఎన్ని కాన్పులు చేశారని అడగగా....? రెండు కాన్పులు చేసినట్లు డాక్టర్ తెలిపారు. ఆసుపత్రి ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతేకాక మంగళవారం డాక్టర్ భవాని రోగులకు ఆరోగ్య విద్య పై అవగాహన కల్పిస్తుండగా, రోగులతో పాటు, వారి భర్తలు,బంధువులు కూడా ఈ అవగాహన కార్యక్రమానికి హాజరు కావడం పట్ల డాక్టర్ భవాని ని కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేయించి మొక్కలు నాటేందుకు డాక్టర్ చర్యలు తీసుకుంటుండడం పట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ భవానిని ప్రత్యేకంగా అభినందిస్తూ ఇలాగే విధులు నిర్వహించాలని చెప్పారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్



కేజీబీవీని సందర్శించి కేజీబీవీలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. కాగా టాయిలెట్ సమస్యను, ఇతర సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిపై నివేదిక పంపించాలని ఎంపీడీవో శ్రీనివాస శర్మను ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూ భారతి దరఖాస్తులన్నింటిని ఆగస్ 14 లోగా పరిష్కరించాలని తహసిల్దార్ జి. దేవసింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, ఎం పి ఓ ఝాన్సీ, ఆర్ఐ విజయ, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం అభినందనీయం




జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడం అభినందనీయం అని భూపాలపల్లి జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ అన్నారు మహాదేవపూర్ మండలం బెగ్లూర్ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సందర్శించి తనిఖీ చేశారు అనంతరం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజేందర్ మాట్లాడుతు బెగ్లూరు ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల నమోదును ఎక్కువగా పెంచడం చాలా అభినందనీయమని అన్నారు గ్రామ పెద్దల సహకారంతో పిల్లల ఎన్రోల్మెంటుకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు లతోపాటు ఉపాధ్యాయులను సన్మానించినారు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలను దత్తత తీసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రగతికి అనేక సౌకర్యాలు కల్పిస్తూ ఎక్కువగా చొరవ తీసుకుంటుందని ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలన్నారు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు అనంతరం సీఎంవో సామల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ఉచిత దుస్తులు పుస్తకాలు రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నదని పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు కూడా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమలో డిసియిబి అసిస్టెంట్ సెక్రటరీ చల్లా కిషన్ రెడ్డి. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పురుషోత్తం రెడ్డి.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తి.ఏ ఏ పి సి చైర్మన్, ఉపాధ్యాయులు దాదాపుగా గ్రామస్తులు పాల్గొన్నారు.

## వుదయం వార్తకు స్పందన....

### తూ తూ మంత్రంగా వల్లంపల్లి రోడ్డు పనులు

### -ఎన్నిసార్లు చెప్పినా మంత్రి పట్టించుకోవడం లేదు

### - స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గ్రామస్తులు





నారాయణపేట టౌన్ జూలై 8(వుదయం ప్రతినిధి) ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు... అనే కథనం జూన్ 28వ తేదీ,జూలై 2 తేదీ నాడు వుదయం పత్రికలో ప్రచురితం కావడంతో రోడ్డును అభివృద్ధి చేయాలని ఆ గ్రామంలోని కొందరు వ్యక్తులు కలిసి సొంత ఖర్చులతో మంగళవారం టిప్పర్లతో మొరం వేసి రోడ్డును మరమ్మత్తు చేసుకున్నారు. రోడ్డు వేయాలని గతంలో ఎన్ని సార్లు మంత్రికి విన్నవించిన పట్టించుకోవడంలేదని తామే స్వయంగా రోడ్డు వేసుకుంటున్నట్లు ఆ గ్రామంలోని కొందరు వ్యక్తులు మంగళవారం నాడు వుదయం ప్రతినిధికి చెప్పారు.వల్లంపల్లి గ్రామానికి వెళ్లేందుకు రోడ్డుపనులు తూ తూ మంత్రంగా కొనసాగుతున్నాయని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా కేంద్రం నుండి వల్లంపల్లికి వెళ్లేందుకు దాదాపు మూడు కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఈ రోడ్డు మొత్తం మెటల్ రోడ్డుగా గుంతల మయంగా మారిపోయింది. చినుకు పడితే చాలు ఆ రోడ్డు మొత్తం చిత్తడి చిత్తడిగా మారుతుంది. కాగా ఆ గ్రామంలోని కొందరు వ్యక్తులు కలిసి మంగళవారం స్వచ్ఛందంగా టిప్పర్లతో మొరం వేసి రోడ్డు పనులను ప్రారంభించారు. సత్యనారాయణ స్వామి మందిరం నుండి వల్లంపల్లి వరకు గుంతల మయంగా ఉండడంతో ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి దాపురించింది. ఈ విషయాలను మంత్రి దృష్టికి ఎన్ని సార్లు తీసుకుపోయిన పట్టించుకోవడంలేదని ఆ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత పాలకులు సైతం ఈ రోడ్డు వైపు చూడలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మంత్రి వల్లంపల్లి రోడ్డుపై దృష్టి సారించి పూర్తిస్థాయిలో సిసి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా ఆసుపత్రికి గ్రామం నుండి వెళ్లాలంటే రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెంటనే సిసి రోడ్డు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేద కుటుంబాలకు అండగా పరుపాటి శ్రీనివాసరెడ్డి.!



వరంగల్/రాయపర్తి, జూలై 08(వుదయం ప్రతినిధి) : రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో నిరుపేద కుటుంబలకు చెందిన గిద్దె రాజు, సిరిమల్లె సోమయ్య ఇటీవల మృతిచెందగా ఈ రోజు వారి చిత్రపటాలకు నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, గారే నర్సయ్య, నాగపూరి సోమయ్య, ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ నాయకులు పెద్దగోళ్ళ రాజ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, కుంట రాంబాబు, ఉబ్బని సింహాద్రి, బల్లెం యాదగిరి,గారే నరేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్, తాజా మాజీ సర్పంచ్ చెడుపాక కుమారస్వామి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు పసునూరి యకూబ్ రెడ్డి, పార్టీ నాయకులు తాళ్లపెల్లి మల్లేష్, నాకిర్త అశోక్, చెడుపాక చిన్న వీరయ్య, అంజయ్య, ప్రభాకర్, రవి, కుక్కల మహేందర్, యాకయ్య, చిలుముల యాకస్వామి, ప్రసాద్, గారే ప్రశాంత్, పవన్, కుక్కల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీనారాయణను సన్మానించిన జర్నలిస్టులు



గద్వాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్గా పనిచేస్తూ జిల్లా అడిషనల్ కలెక్టర్ గా వి.లక్ష్మీనారాయణ పదోన్నతి పొందిన శుభ సందర్భంగా మంగళవారం సీనియర్ పాత్రికేయులు వరప్రసాద్, విల్సన్, రవి కుమార్, నడిగడ్డ జర్నలిస్టు సేవా సమితి అధ్యక్షుడు టి.వీరన్న, బి.కె.సురేష్ మర్యాద పూర్వకంగా కలిసి అడిషనల్ కలెక్టర్ వి.లక్ష్మీ నారాయణకు శాలువతో పాటుగా పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొడకండ్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

జనగామ, జూలై 08(వుదయం ప్రతినిధి): జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో కొడకండ్ల లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో కొడకండ్ల మండల ప్రాంత ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్ క్లబ్ రీజియన్ అడ్వైజర్ డా. రాజేందర్ రెడ్డి, అధ్యక్షుడు రాములు, క్లబ్ సభ్యులు, పేషెంట్స్ పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

కామారెడ్డి, జూలై 08(వుదయం ప్రతినిధి): కామారెడ్డి జిల్లా బిక్కనూర్ శివాజీ బీడీ సెంటర్ లో రేపు జూలై 9న జాతీయ సమ్మె జరుగనుంది. ఈ సమ్మెలో శివసాగర్ బీడీ సెంటర్ కార్మికులు పాల్గొంటున్నారు. బీడీ కార్మిక సంఘం (బీఎల్టీయూ) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు సని సెంటర్ మేనేజర్కు ఇచ్చారు. కార్మిక హక్కుల కోసం జరుగుతున్న ఈ సమ్మెను విజయవంతం చేయాలని నేతలు సిద్దిరాములు, యెల్లయ్య పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచాలి ఎస్ఎఫ్ఐ.

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్.

పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో పరకాల మండలంలో ఉన్నటువంటి హైపోత్ పల్లె. వెంకటాపూర్ మలకపేట స్కూల్లో ప్రిన్సిపాల్ మరియు టీచర్లతో ఎస్ ఎఫ్ ఐ నాయకులు కలిసారు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా తల్లిదండ్రులకు చెప్పి తీసుకురావాలన్నారు. బడి బాట కార్యక్రమాన్ని కొనసాగించాలని ప్రభుత్వ స్కూల్లో చదివితే భవిష్యత్తులో ఏ విధంగా ఉంటుందో విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పి ప్రభుత్వ పాఠశాలను రక్షించాలన్నారు. గతంలో మూసి ఉన్న హైబోతు పల్లె స్కూల్.ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా తిరిగి ప్రారంభించారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మణికొండ ప్రశాంత్ పట్టణ కార్యదర్శి కోగిల సాయి తేజ రాజశేఖర్ పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లల రక్షణ, సంక్షేమం, శక్తివంతీకరణ కోసం ప్రత్యేకంగా పనిచేసే ఉద్దేశంతో పుట్టుకొచ్చిందే సంకేత ఫౌండేషన్

-విద్య, వైద్యం, న్యాయ, మహిళా, శిశు సంరక్షణే ధ్యేయం

-వేధింపులకు గురైన వారికి సహాయక కేంద్రాలు, హెల్ప్ లైన్లు, షెల్టర్ హోమ్స్ త్వరలో ఏర్పాటు

-సంకేత ఫౌండేషన్ సమావేశం - లక్ష్యాలు ప్రకటించిన ట్రస్టు సభ్యులు





హైదరాబాద్ జూలై 08.(నిఘా న్యూస్). లక్డీకాపూల్‌లో సంకేత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి లలిత కామేశ్వరి అధ్యక్షతన ట్రస్టు సభ్యులు సమావేశమై సంస్థ యొక్క లక్ష్యాలు, సేవా కార్యక్రమాలపై చర్చించారు. మహిళలు మరియు పిల్లల రక్షణ, సంక్షేమం, శక్తివంతీకరణ కోసం ప్రత్యేకంగా పనిచేసే ఉద్దేశంతో ఈ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసినట్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు ప్రధాన లక్ష్యాలను వివరిస్తూ. మహిళలు, పిల్లల రక్షణ, సురక్షితత, శక్తివంతీకరణ కోసం సేవలు అందించడ జరుగుతుందని అన్నారు, ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కుటుంబ సలహా కేంద్రాలు, బాలల కౌన్సెలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన (పోస్కో, డొమెస్టిక్ వాయిలెన్స్, జె జె చట్టం మొదలైనవి) కల్పించడం జరుగుతుందని, విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ అభివృద్ధి, నాయకత్వ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు, పోలీస్ శాఖ, న్యాయ సంస్థలు, ఆసుపత్రులు, విద్యా సంస్థలతో కలసి ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వేధింపులకు గురైన వారికి సహాయక కేంద్రాలు, హెల్ప్ లైన్లు, షెల్టర్ హోమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు, బాల్యవివాహాలు, బాల కార్మికత్వం, మాదకద్రవ్య దుర్వినియోగం వంటి వాటి నిర్మూలనకు శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు, పారదర్శకతతో ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ సమావేశానికి సంస్థ వ్యవస్థాపకురాలు శ్రీమతి లలిత కామేశ్వరి, గౌరవ సీనియర్లు నాగ రఘు, సాదిక్ హుస్సేన్, రవీంద్ర బాబు, ఇతర సభ్యులు, తదితరులు హాజరయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

చంద్రుగొండ, జులై07: (వుదయం ప్రతినిధి.)రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. తిప్పనపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి తేజావత్ గోపి(38) ఆదివారం రాత్రి గ్రామంలోని ప్రధాన సెంటర్ లో గల మందుల షాపు దగ్గరకు మందుల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా, జాతీయరహదారి ప్రక్కన నడుస్తుండగా చంద్రుగొండ నుండి కొత్తగూడెం వైపునకు వెళ్తున్న కారు వేగంగా వెళ్తూ వెనుకభాగం నుండి గోపి (38 )ను ఢీకొట్టడంతో తీవ్రగాయాలైనాయి. క్షతగాత్రుడిని వెంటనే గ్రామస్తులు, కుటుంబ సభ్యులు కొత్తగూడెం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎస్సై శివరామక్రిష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## సిద్దినేనిగూడెం గ్రామంలో ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

-ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





మధిర జూలై 8 (వుదయం ప్రతినిధి) మధిర మండలం సిద్దినేనిగూడెం( మర్లపాడు) గ్రామంలో ఎస్సీ కాలనీ వాటర్ ట్యాంక్ సెంటర్ నందు ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా గ్రామ ప్రజల సమీక్షలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కేక్ కట్ చేసి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు మధిర ఎం ఎస్ ఎఫ్ విద్యార్థి ఫెడరేషన్ మండల అధ్యక్షులు వేల్పుల పవన్ కళ్యాణ్ మాదిగకి ఉద్యమం లో పనిచేస్తున్న తన ప్రతిభను గుర్తించి గ్రామ యువకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఒక చిన్న గ్రామంలో ఆయన ఈదుముడి నుండి ప్రారంభమైన ఎన్నో రాష్ట్రాలకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం నడుస్తోంది ఉద్యమ ఫలితం పద్మశ్రీ అవార్డులో భారత ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ని ప్రతి మాదిగ బిడ్డ చదువుకొని రిజర్వేషన్ యువకులు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొండూరి నాగేశ్వరరావు మాదిగ,కుక్కల ఆదాము మాదిగ ,కొంగల వీరస్వామి మాదిగ, కొంగలు సురేష్ మాదిగ,సంగెపు పుల్లయ్య మాదిగ ,వేల్పుల వెంకయ్య బాబు మాదిగ, వేల్పుల వెంకటేశ్వర్లు మాదిగ, వేల్పుల అంజయ్య మాదిగ, కోట వెంకటేష్ మాదిగ, గ్రామస్తులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముకం

-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ






జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) సర్వే ప్రక్రియ రెవెన్యూ వ్యవస్థకు వెన్నుముకని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని గనుల వృత్తి శిక్షణా కేంద్రంలో నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడి, శిక్షణా కార్యక్రమం తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వే విషయంలో సంపూర్ణ అవగాహన అవసరమని, భూ సమస్యల పరిష్కారానికి సర్వే చాలా కీలకమని వివరించారు. సర్వేలో సరిగ్గా మరియు శాస్త్రీయంగా సర్వే చేసి భూమి హద్దులు నిర్ణయించాల్సి ఉంటుందని, అందువల్ల శిక్షణా కార్యక్రమంలో సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భూ కొలతలు, బౌండరీలు నిర్దేశించడం, భూ వివాదాలు నివారించడంలో సమగ్రమైన సర్వే కీలకమని తెలిపారు. సర్వేలో ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహనతో శిక్షణ పొందుతూ, భవిష్యత్తులో పటిష్టమైన సర్వే నిర్వహణకు మీరు ఆధారంగా నిలవాలన్నారు. అభ్యర్థుల సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో ఎంపిక చేసిన 87 మంది అభ్యర్థులకు మే 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణా కాలం 50 పని రోజులు ఉంటుందని, శిక్షణా కాలంలో ఉదయం తరగతులు, సాయంత్రం క్షేత్రస్థాయిలో భూమి కొలతలు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఈ నెల 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, తహసీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటి ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్లు గంగాధర్, గణేశ్ యాదవ్, రాములు, టెక్నికల్ సిబ్బంది పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురి మృతదేహాలకు శ్రద్ధాంజలి ఘటించిన డివిజన్ వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు వెంకన్న





ఖానాపురం జులై 7 (వుదయం ప్రతినిధి): ఖానాపురం, నల్లబెల్లి మండలాలకు చెందిన ఇరువురు వెలమ కులస్తులు తక్కల్లపెల్లి ఆగరావు (87), నేలవెల్లి జానయ్య (90) అనారోగ్యంతో మృతి చెందగా ఇరువురి మృతదేహాలను నర్సంపేట డివిజన్ వెలమ పరపతి సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ వెలమ పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి సంపత్ రావు, కోశాధికారి తక్కలపల్లి ప్రవీణ్ రావు,గౌరవ అధ్యక్షుడు నడిపల్లి రాజేశ్వర్ రావు, సలహాదారులు సభ్యులు పోల్సాని రవీందర్ రావు, పల్లెల్ల సోమేశ్వర్ రావు, తక్కలపల్లి గవస్కర్ రావు, హనుమంతరావు, దేవేందర్ రావు, గండ్ర రాజు, అడ్డూరి మోహన్ రావు, కొలుకూరి రవి, తక్కలపల్లి కర్ణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీ వీల్స్ తో ట్రాక్టర్ లు రోడ్లపై తిరగరాదు : ఎస్ఐ




జన్నారం, జూలై 7(వుదయం విలేకరి) జన్నారం మండలంలోని ప్రధాన రహదారులపై ట్రాక్టర్ లను కేజీ వీల్స్ తో రోడ్లపైకి తీసుకురావద్దని ఎస్ఐ గొల్లపెల్లి అనూష సూచించారు.ట్రాక్టర్లను రోడ్లపైకి కేజీ వీల్స్ తో తీసుకొచ్చే సమయంలో తొడుగులు ఉపయోగించి టైరు సహాయంతో మాత్రమే తీసుకురావాలని లేనియెడల కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు.కేజీ చక్రాలను రోడ్లపైకి తీసుకురావడం వలన రహదారులు చెడిపోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆమె అన్నారు.ఈ విషయాన్ని ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్ లు అందరూ గమనించి సహకరించాలని ఆమె కోరారు.

## ఇల్లూరు గ్రామంలో సీజనల్ వ్యాధులపై సారధి కళాకారుల ఆటపాట



మధిర జూలై 8(వుదయం ప్రతినిధి) ఖమ్మం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కాల్వకట్ల జాన్ టి.ఎస్.ఎస్ కళాబృందం పచ్చదనం, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం, చెట్ల వలన కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర అంశాలపై కళాకారులు తమ ఆటపాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పిడియాల లక్ష్మణ్, కొమ్ము రమేష్, మాచర్ల కృష్ణ, కోండ్రు జ్యోతి హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్ గ్రామ పెద్దలు కోట జోజప్ప, కోట నాగేష్ కోట నాగేశ్వరరావు కోట నగేష్, కోట విశ్వనాథం, కోట ఏసురత్నం, కటారపు ముత్తయ్య, కోట సందీప్, గద్దల కళ్యాణ, మదుపల్లి సుందర్రావు, కోట శ్రీను అంగన్వాడీ టీచర్ ప్రసన్న, ఆశా కార్యకర్త, చంద్రకళ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మీ సేవా కేంద్రాలలో సేవల ధరలను తెలిపేలా పౌర సేవ పత్రం ఏర్పాటు చేయాలి.



మధిర జూలై 8 (వుదయం ప్రతినిధి) బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో మీ సేవా కేంద్రాలలో వివిధ రకాల సేవలు వాటి ధరలను తెలిపేలా పౌర సేవ పత్రం సేవా కేంద్రాల వద్ద ప్రకటించాలని, అదేవిధంగా ప్రభుత్వ సేవలకు ఎక్కువ రుసుము వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ అనుమతితో నడిచే మిగతా సేవా కేంద్రాల్లో కూడా అన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, మధిర పట్టణంలో వైరా రోడ్ లో కూడా ప్రభుత్వ మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, ఇప్పుడు ఉన్న ప్రభుత్వ మీసేవ కేంద్రాన్ని వేరే బిల్డింగ్ లోకి మార్చి ప్రజలకు బాలింతలకు ఇబ్బంది లేకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మధిర మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో మధిర తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు గుండా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభం విరిగిపోయి రెండు నెలలు వస్తున్న నేటి వరకు మరమ్మతులు చేయలేదు.

-ఎన్నిసార్లు విద్యుత్ ఏఈకి చెప్పిన పట్టించుకున్న పాపనపోలేదు.

-రైతు ఉడుగుల కాసినాదం ఆవేదన.





ఖానాపురం జూన్ 8 (వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట శివారు ఆయనపల్లి గ్రామంలోని విజేత ఐటిఐ కాలేజీ సమీపంలోని పంట పొలంలో గత రెండు నెలల క్రితం కురిసిన అకాల వర్షాలకు భారీ గాలి బీభత్సానికి పుదుగుల కాశినాదం అనే రైతు పంట పొలంలో విద్యుత్ స్తంభం విరిగిపోగా విద్యుత్ అధికారు లకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకున్న పాపాన పోలేదని రైతు కాశీనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వుదయం విలేకరితో రైతు మాట్లాడుతూ నా పంట పొలంలో గాలి దుమారానికి విద్యుత్ స్తంభం విరిగిపోయిన విషయాన్ని విద్యుత్ ఏఈ మంగమ్మ దృష్టికి తీసుకువెళ్లగా వారంలోపులో క్లియర్ చేస్తానని చెప్పినదని తెలుపుతూ, ఇప్పటికీ రెండు నెలలు కావస్తున్న ఎప్పుడూ అడిగిన ఒకటి రెండు రోజుల్లో స్తంభాన్ని వేయించి విద్యుత్ లైన్లను పునర్ధన చేస్తామని తెలుపుతున్నారు తప్ప నేటి వరకు విరిగిపోయిన స్తంభం వద్ద మరో స్తంభం వేసి విద్యుత్తు లైన్లను సరి చేయలేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ, నార్లు పోసుకోవాలని తెలిపిన కూడా విద్యుత్ అధికారులు రోజు తిప్పుకుంటున్నారు తప్ప పనులు చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు ముందస్తుగా నార్లు పోసుకొని పంట పొలాలు సాగు చేయాలని ప్రభుత్వ అధికారులు చెప్పినా కూడా అందుకు విరుద్ధంగా విద్యుత్ శాఖ అధికారులు విరిగిపోయిన స్థలం వద్ద నూతన స్తంభం వేసి విద్యుత్ లైన్లను సరి చేయట్లేదని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యశాఖ అధికారులు స్పందించి తక్షణమే విద్యుత్ అధికారులు స్పందించి విరిగిన స్తంభం వద్ద వేరే స్తంభాన్ని వేసి లైన్లు సరిచేసి రైతులు నార్లు పోసుకునే విధంగా రైతులకు సహకారం అందించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ సాంబశివరావు.





ఖానాపురం జూలై 8 (వుదయం ప్రతినిధి): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ ఆకస్మికంగా సందర్శించి కార్యాలయ రిజిస్టర్లు మెడిసిన్ తదితర వాటిని తనిఖీ చేశారు. అనంతరం ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళా ప్రోగ్రాంను సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అలాగే డెంగ్యూ మలేరియా వ్యాధులను పట్ల అశ్రద్ధ వహించవద్దని ప్రజలకు తెలుపుతూ,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమతెరలు వాడాలని సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవాలని ప్రజలకు తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది ఇంటింటి ఫీవర్ సర్వే చేయాలని ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే చేయాలని తెలిపారు. నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్, మాతా శిశు సంరక్షణ గురించి వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా టైం ప్రకారం టీకాలను వేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని గ్రామాల్లోని ఇండ్ల చుట్టూ నీరు నిలువ ఉండకుండా ఇంటి వారికి అవగాహన కల్పించాలని గ్రామపంచాయతీ సమన్వయంతో వివిధ రకాల వ్యాధుల నివారణ మందులను స్ప్రే చేయించాలని వైద్య సిబ్బందికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ జ్యోతి, పల్లె డాక్టర్ కల్పన,సునీత, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య,నర్సింగ్ ఆఫీసర్స్ చిన్ని, హేమలత, సబిత,ఫార్మసిస్ట్ శ్రీనివాసచారి,హెల్త్ సూపర్వైజర్స్ దామోదర్ రెడ్డి, దేవిక, డెమో అనిల్ కుమార్,నాగరాజు,ఏఎన్ఎంలు కనకలక్ష్మి, మేరీ, జ్యోతి, భార్గవి,విజయారాణి, రమ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ తిరుపతి నాయక్ పరమాశించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్



కరీంనగర్ జూలై 8 (వుదయం ప్రతినిధి): గత మూడు రోజుల క్రితం మాజీ ఎంపిటిసి చింతకుంట భూక్యతిరుపతి నాయక్ బైక్ యాక్సిడెంట్ లో తలకు తీవ్ర గాయమై వన్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారి బాగోగులు తెలుసుకోవడం జరిగింది మాజీ ఎంపీ సీతారాం నాయక్ మాట్లాడుతూ డాక్టర్లతో మంచి ట్రీట్మెంట్ ఇయ్యాలని కోరారు అలాగే తిరుపతి నాయక్ త్వరగా కోలుకోవాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నా మరియు రాష్ట్ర బిజెపి నాయకుడు గూగుల్ తిరుపతి నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి గుగులోత్ రాజు నాయక్ సంతోష్ రాథోడ్ దావత్ నరసింహ నాయక్ ఇస్లావత్ నాగరాజు నాయక్ గూగుల్లో రాందాస్ నాయక్ శాతవాహన యూనివర్సిటీ పీజీ స్కాలర్ రంజిత్ నాయక్ భాస్కర్ నాయక్ లక్పతి నాయక్ తదితరులు పాల్గొన్నారు

## మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో వ్యవస్థాపక అధ్యక్షుడు బన్సోడా రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్, (వుదయం) ఉపాధ్యక్షులుగా జాగరి అశోక్,(ఆంధ్ర జ్యోతి) వీరగంటి రాజు,(ప్రజా జ్యోతి)ప్రధాన కార్యదర్శి అడవ రమేష్,(10టీవీ)కార్యదర్శి సుభాష్ చంద్రబోస్,(వెలుగు)కోశాధికారి మజీద్,(ప్రజాపక్షం) కార్యవర్గ సభ్యులు చిటికేసి శ్రీనివాస్,(నినాదం) దేవేందర్,(మెట్రో న్యూస్)సాకేత్, (ఏ బి ఎన్)శ్రీనివాస్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్ మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ సభ్యులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారంతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శశాంక్, కేదారి ప్రవీణ్ కుమార్, పరమ రాజ్యుల శివకుమార్, రాజబాబు, సంతోష్, రాజు, బాపు తదితరులు పాల్గొన్నారు

# తన పుట్టినరోజును హరితోత్సవంగా మార్చిన ఎమ్మెల్యే జారె



జులై 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): అశ్వారావుపేట నియోజకవర్గ గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జన్మదినాన్ని స్వగ్రామం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో నిర్వహించారు అయితే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను హంగు ఆర్భాటాలతో జరుపుకోకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా మొదటిగా వారి చేతులతో గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జారే అభిమానులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు జరిగే ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయండి



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) నేడు జరిగే ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయండి అని కార్మిక వర్గానికి ,తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు జూలై 9తేదీ (నేడు) దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్కరోజు సమ్మెను కార్మిక, కర్షక వర్గం జయప్రదం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కోరుతున్నది.మోడీ ప్రభుత్వం "ఆత్మ నిర్భర్ భారత్" లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల న్యాయమైన చట్టాలకు తూట్లు పొడిచారు. దీనికి నిరసనగా జులై 9, 2025.నకార్మిక లోకం ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపునివ్వడం మంచి పరిణామం దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కమిటీ సంఘీభావం తెలుపుతూ తమ శ్రేణులను ఆ సమ్మెలో పాల్గొనాలని, పిలుపునిస్తున్నాం. అయితే ఒక్కరోజు సమ్మెలకు ఇప్పటికైనా ముగింపు పలకాలని ఈ సమ్మెలు "సుదీర్ఘ సమ్మెల"కు మార్గం కావాలని స్పష్టం చేస్తున్నాము. దేశవ్యాప్తంగా గల అశేష సంఘటిత – అసంఘటిత రంగ కార్మికుల న్యాయమైన కోర్కెల సాధనకు ఈ సమ్మె నిలబడాలి.తద్వారా పెట్టుబడిదారీ వ్యవస్థకు రేపు చేపట్టబోయే సమ్మె "శాశ్వత ముప్పుగా" నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరుతున్నాం. అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి,కార్మిక చట్టాలకు బలం చేకూరుతుందని ,కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగులు వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భావిస్తున్నది. కావున అన్ని వర్గాల కార్మికులు,కర్షకులు సమ్మెను,భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు...

# ఘనంగా బసవ ఆంజనేయులు 13వ వర్ధంతి



జులై 8 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ సిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ బసవ ఆంజనేయులు గారి 13వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు మొట్టమొదట ఆంజనేయులు స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను మండల పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ లక్ష్మీనారాయణ ఎగురవేశారు చిత్రపటానికి మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు మోరం పూడి శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు తరువాత ముష్టిబండ్ల గ్రామ శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు కొలిక్కిపోగు శ్రీనివాసరావు అధ్యక్షతన సభ జరిగింది ఈ సభలో వక్తలుగా దొడ్డ లక్ష్మీనారాయణ మొరంపూడి శ్రీనివాసరావు లు మాట్లాడుతూ ఆంజనేయులు ఆనాటి జమీందారుల పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున వ్యవసాయ కార్మికులు రైతులు తరఫున వారి వారి సమస్యలపై ఎర్రజెండా ఎత్తి మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు అని ఘనంగా నివాళులర్పించారు ఈనాడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు 10 గంటల పెంచి లేబర్ కోడలు రద్దుచేసి ఇబ్బందులు గురిచేస్తుంది దీనికి నిరసనగా భారతదేశ వ్యాప్తంగా రేపు అనగా జులై. 9. తేదీ జరిగే సమ్మెలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు బసవ ఆంజనేయులు గారి కి ఘనమైన నివాళులర్పించారు ఇంకా ఈ సభలో కొలికి పోగు పెద్ద వెంకటేశ్వరరావు, కే లక్ష్మీనారాయణ, కె లచ్చన్న, నారపోగు అనిల్ కుమార్, మురహరి రఘు, సిహెచ్ బ్రహ్మయ్య,గొల్ల నాని, బసవ ఆంజనేయులు కుటుంబ సభ్యులు బసవ శ్రీనివాసరావు, విజయ్, మనుమళ్లు బసవ సాయి, బసవ దినేష్, షేక్ అటేల్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఎంపి క్లినిక్లను తనిఖీ చేసిన ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) ఆర్ఎంపి క్లినిక్లను ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మూడు ఆర్ఎంపి పిఎంపి చికిత్స కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు ప్రథమ చికిత్స కేంద్రంలోని అని బోర్డు పెట్టాలని తెలిపారు రోగ నిర్ధారణ చేసి మందులు ఇచ్చుట లేదా ఇంజక్షన్లు చేయుట,ఎటువంటి వైద్య మందుల చిట్టిని వాడకూడదని సూచించారు, సెలైన్ బాటిల్స్ ఎక్కించడం చేయకూడదని, రక్త పరీక్షలు,మూత్ర పరీక్షలు, చేయరాదని అధిక మోతాదు మందులు వాడడం రక్త పరీక్షలు చేయడం అబార్షన్లు చేయడం కాన్పులు నిర్వహించడం చేయరాదని హెచ్చరించరు,కేవలము ప్రథమ చికిత్స మాత్రమే అందించి అర్హతగల ఆసుపత్రులకు పంపించాలని సూచించరు, గతంలో ఇచ్చిన నోటీసులు ఇవ్వడం జరిగిందని నిబంధనలను అతిక్రమించి చికిత్స చేసిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించినారు అదేక్రమంలో మెడికల్ షాపులను సందర్శించి ఆర్.ఎం.పి ల యొక్క ప్రిస్క్రిప్షన్ నందు మందులు అమ్మ రాదని హెచ్చరించరు లేనియెడల మెడికల్ షాపులు సీజ్ చేయాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి, డెమో శ్రీదేవి, భూపాలపల్లి హెచ్ వి, ఏఎన్ఎం పాల్గొన్నారు

# వెలమ సంక్షేమ సంఘం అభివృదే ధ్యేయంగా ముందుకు వెళ్లాలి.

## ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షునికి సన్మానం. ఆల్ ఇండియా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాపారావు.



ఖానాపురం జూలై 8 (వుదయం ప్రతినిధి): ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అభివృదే ధ్యేయంగా ముందుకు వెళ్లాలని ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడు నడిపెల్లి వెంకటేశ్వర్ రావును ఆల్ ఇండియా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు తెలిపారు. హైదరాబాద్లోని ఆల్ ఇండియా వెలమ సంఘం కార్యాలయంలో ఐవా ఆఫీసర్ బేరర్స్ సమావేశంలో ఇటీవలే నూతనంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన నడిపెల్లి వెంకటేశ్వర్ రావుని ఆల్ ఇండియా వెలమ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి పులబొక్కే అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వెలమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమనేని పాపారావు, ఉపాధ్యక్షులు నీలగిరి ప్రదీప్ రావు, ప్రధాన కార్యదర్శి కోట్ల వీణ, కోశాధికారి చెప్యాల హరీశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న బీసీ వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) సుభాష్ కాలనీలో నిర్మాణంలో ఉన్న బీసీ బాలురు, బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహ నిర్మాణ పనుల పురోగతిని పంచాయతి రాజ్ ఈఈని అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో ఆలస్యానికి కారణాలు ఏమిటని కలెక్టర్ ప్రశ్నించగా మొత్తం 8 గదుల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కలెక్టర్ గదులను ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యత, వేగంపై పలు సూచనలు చేశారు. నిబంధనలకు అనుగుణంగా, వేగంగా పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



పెద్దవంగర, జులై 8 (దయం ప్రతినిధి): మండలంలోని గంట్లకుంట గ్రామంలో 5 వ్యవసాయ బోర్లకు డీడీలు చెల్లించిన రైతులకు 63 కేవిఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసి ప్రారంభించారు. విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ. రైతులు ప్రమాదాల బారిన పడకుండా తగు సూచనలను చేశారు. లూజ్ లైన్లో గాని విరిగిపోయిన స్తంభాలు గాని తెగిపడిన తీగలు గాని ఏమైనా ఉంటే సంబంధిత లైన్మెన్ దృష్టికి తేవాలని సూచించారు .రైతులందరూ శాంక్షన్ లేని మోటర్లకు డీడీలు చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని, మోటార్లకు కెపాసిటర్లు వాడటం ద్వారా మోటార్ యొక్క సమర్థాన్ని పెంచడమే కాకుండా ట్రాన్స్ఫర్ పై అదనపు భారం పడకుండా ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్స్ గృహజ్యోతి పథకం లో మీటర్ ద్వారా ఉపయోగించుకోవాలని, మీటర్ లేకుండా కరెంటు వాడడం చట్టరీత్యా నేరమని తెలియజేశారు. మీ సేవలో తగు చార్జీలు చెల్లించి ప్రతి ఇంటికి మీటర్ బిగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకన్న, లైన్ ఇన్స్పెక్టర్ రవికుమార్, లైన్మెన్ అంజనా చారి, పాషా తదితరులు రైతులు పాల్గొన్నారు.

# రాం నరసింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన లైన్స్ క్లబ్ సభ్యులు



చిట్యాల జులై 08(వుదయం ప్రతినిధి): నల్గొండ జిల్లా చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన చిట్యాల లయన్స్ క్లబ్ చాటర్ మెంబర్ కర్నాటి రాం నర్సింహారెడ్డి ఇటు వలె అనారోగ్యంతో మరణించారు. మంగళవారం రాం నర్సింహారెడ్డి పెద్దకర్మ కార్యక్రమం సందర్భంగా చిట్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ జనగాం రవీందర్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి ఉప్పల్ రెడ్డి, చిట్యాల లైన్స్ క్లబ్ మెంబర్స్ రేగుల గడ్డ నరసింహ గౌడ్, కొల్లోజు శ్రీకాంత్, నర్రా మోహన్ రెడ్డి, పొన్నం లక్ష్మయ్య, భాస్కర్ గౌడ్, రంగ వెంకన్న, కోనేటి ఎల్లయ్య, కంభంపాటి సతీష్, ఏర్పుల పరమేష్, అవినేని రమణయ్య, సైదులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీత్లా భవాని పండుగ.



ఖానాపురం జూలై 8 (వుదయం ప్రతినిధి): గిరిజనుల ఆరాధ్య దైవమైన సీత్లా భవాని దాటుడు పండును పిల్లాపాపలతో కలిసి అంగరంగబలంగా నిర్వహించినట్లు సొసైటీ పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గూగులోతు రామస్వామినాయక్ తెలిపారు. మండలంలోని బుధరావుపేట శివారు అయిన పల్లి గ్రామంలోని సొసైటీ పర్సన్ ఇన్చార్జ్ చైర్మన్ ఆధ్వర్యంలో తండావాసులు సీత్లా భవాని పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తండావాసులు గుగులోతు రామోజీ,గూగుల్ నిమ్మనాయక్, బాలునాయక్, బుక్య సోమ్లా నాయక్, శ్రీనునాయక్ మరియు గిరిజన మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా తయారీలో బిఎల్ఓల పాత్ర కీలకం: తహసిల్దార్ రాంబాబు




మధిర, జూలై 8 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలో గల బిఎల్ఓ లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా శిక్షణ కార్యక్రమం స్థానిక టివిఎం స్కూల్లో తాహసిల్దార్ ఆర్. రాంబాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆర్. రాంబాబు మాట్లాడుతూ బిఎల్ఓ లు అందరూ పరిధిలోగల 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలని, ప్రతి బిఎల్వో ఫారం 6,6 ఏ,7,8 లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో మీ,మీ విధులను చక్కగా నిర్వహించాలని ,మీ పాత్రను సమర్ధవంతంగా పోషించాలని తెలిపారు. ఎన్నికల డిటి డేవిడ్ కరుణాకర్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ లో బిఎల్ఓ విధులు ,ఇంటింటి హౌస్ టు హౌస్ గణన గురించి ప్రతి బి ఎల్ ఓ బి ఎల్ ఓ యాప్,ఓటర్ హెల్ప్ లైన్ యాప్, సి విజిల్ యాప్ కలిగి ఉండాలని తెలిపారు.మధిర నియోజకవర్గం ఏ ఎల్ ఎం టి లు ఎండి. జమీర్, జె . విశ్వనాధం లు శిక్షణ కార్యక్రమంలో ఫారం 6,6ఏ,7,8 మరియు ఇఆర్వో ఆఫీసులో తయారు చేయవలసిన మరియు అభ్యంతరాలకు సంబంధించిన వివిధ పారాలు 9, 10, 11,11 ఏపి, 1 బి, నజరీ నక్ష, బిఎల్ఓ ఆప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్, బూత్ స్థాయి వాలంటీర్లు బివిల్వి, బూతు స్థాయి అవగాహన బృందాలు బిఏజి, బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఎ , స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ఎస్ ఐ ఆర్ ల గురించి అవగాహనతో పి పి టి ల ద్వారా వివరించడం జరిగినది. బిఎల్ఓ ల అందరికి ఆన్లైన్ లింకు ద్వారా ఎగ్జామ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ భాను ప్రసాద్, ఏ ఎస్ ఓ సాయి, ఎస్ ఏ వాసు, ఆఫీను సిబ్బంది, మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

# పులి దాడిలో లేగ దూడ హతం కాపరులు రైతులు అటవీ ప్రాంతానికి వెళ్ళవద్దనీ సూచించిన అటవీ శాఖ అధికారులు





కాసిపేట జులై 8 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు బుద్దే రాజలింగు కు చెందిన లేగ దూడను పులి హతమార్చింది జరిగిన ఘటనను రాజా లింగు మంగళవారం తన లేగ దూడ పులి దాడిలో చనిపోయిందని అటవీశాఖ అధికారులకు తెలుపగా రాజా లింగు ఇచ్చిన సమాచారం మేరకు అటవీ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగిందని తెలిపారు, ముత్యంపల్లి సెక్షన్ పరిధిలో మల్కేపల్లి, వెంకటాపూర్ ఎం బీట్ల సరిహద్దుల్లో ఈ ఘటన జరిగింది అని ఘటన జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగినదని అటవీశాఖ అధికారులు తెలిపారు , పెద్దపులి అడుగులు కుంట వద్ద అగుపించాయని, పెద్దపులి సంచరిస్తున్నందున వెంకటపూర్ లక్ష్మిపూర్ మల్కే పల్లి పెద్దగూడ సోనాపూర్ గ్రామ ప్రజలు పంట పొలాల్లోకి వెళ్ళేటప్పుడు గుంపులుగా వెళ్లాలని, పశువుల కాపరులు అడవిలోకి వెళ్లకుండా, బయట మేపుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఎవరికైన పెద్దపులి సమాచారం తెలిసినట్లు అయితే ముత్యం పల్లి డిప్యూటీ ఆఫీసర్ కి బీట్ ఆఫీసర్ కి సమాచారం అందించాలని కోరారు, సమీప గ్రామాల లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని బాధిత రైతుకు నష్టపరిహారం కొరకు పై అధికారులకు వివరాలు పంపించినట్లు అటవీ క్షేత్ర అధికారి బెల్లంపల్లి సిహెచ్.పూర్ణచందర్, తెలిపారు

# వంగవీడు లో ఘనంగా శీతల భవాని పండుగ



మధిర, జూలై 8 (వుదయం ప్రతినిధి): మధిర మండలం వంగవీడులో బంజారా సమాజం ఆధ్వర్యంలో శీతల భవాని పండుగను ఘనంగా నిర్వహించారు.తండా పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని, నృత్యాలు, సంగీతంతో పండుగ వాతావరణాన్ని మరింత రసప్లావితం చేశారు.ప్రకృతి ఆధారంగా జీవనం సాగిస్తున్న బంజారాల సాంస్కృతిక చిహ్నంగా శీతల భవాని పండుగ నిలుస్తోంది. సింధు నాగరికత నుంచి నేటి వరకు బంజారాల సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైనగౌరవాన్ని పొందుతున్నాయి. అడవి, పశు సంపద, ప్రకృతి వనరులపై ఆధారపడి తండాలుగా జీవనం కొనసాగిస్తూ, తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వస్తున్న బంజారాలు, ఈ పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఇస్తారు.శీతల భవాని పండుగను బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాఢ మాసంలో వచ్చే మంగళవారం రోజునే జరుపుతారు. ఇది బంజారాల సాంప్రదాయిక పండుగలలో ముఖ్యమైనదిగా గుర్తింపు పొందింది. తండాల సరిహద్దుల్లోని పొలిమేర కూడలి వద్ద శీతల భవాని ప్రతిష్టను ఏర్పాటు చేసి, పురుషులు నంగారా వాయిద్యాలు వాయిస్తూ, కోళ్లు, మేకలతో, మహిళలు, యువతులు బోనాలతో ఆడుతూ పాడుతూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లాప్సి పాయసం సమర్పించడం, కోళ్లు, మేకలను బలి ఇవ్వడం, వాటిని పశువులపై నుండి దాటించడం వంటి సంప్రదాయాలు ఈ పండుగ విశిష్టతను ప్రతిబింబిస్తాయి. ఇలా చేయడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా పంటలు బాగా పండుతాయనిబంజారాల నమ్మకం. గోర్ల దాటుడు కూడా ఈ పండుగలో ఒక ప్రత్యేక ఆచారం. శీతల భవాని ఆలయం ఎదుట, రోడ్డుపై చిన్న ఊతికట్టు (అంతస్తిరంగా కడతారు) వేసి, గ్రామస్థులు తమ పశువులను ముఖ్యంగా ఆవులు,గేదెలను, ఆ ఊతికట్టు మీద నుండి దాటిస్తారు. దీని ద్వారా జంతువులు వ్యాధులను దూరం చేసుకోవాలని, ఆరోగ్యంగా డాలనివిశ్వసిస్తారు. ఇది బంజారాల పశుపోషణ సంస్కృతిలోని ఒక ప్రత్యేక ఆచారం.బంజారాల వ్యవసాయ సీజన్లను దృష్టిలో ఉంచుకుని ఈ పండుగను చిన్న పుసల (చిన్న పంటల సీజన్) మరియు పెద్ద పుసల (పెద్ద పంటల సీజన్) మధ్యన నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో తండా నాయక్ కార్బారి తండా పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జులై 08(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండల కేంద్రంలో దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్కూ౦ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని తన కార్యాలయ ఆవరణలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కేక్ కట్ చేసి తీపి పంపకాలు జరిపారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల మన్ననలు పొందిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పేద ప్రజల కోసం ఆరోగ్య శ్రీ పథకం, ఫీజు రియంబర్సమెంట్ లాంటి పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఫ్యాక్స్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రాణి బాయి రామారావు,మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,మాజీ పాక్స్ చైర్మన్ వామన్ రావు,అంబటపల్లి మాజీ సర్పంచ్ ఎరవెల్లి విలాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తడకల జగదీశ్,దాగం సంతోష్, రాఘవేంద్ర, చెక్రధర్,పోత రామకృష్ణ, చెంద్రశేఖర్ రెడ్డి,అయిత తిరుపతి రెడ్డి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వై ఎస్ ఆర్ జన్మదిన వేడుకలు..





రామకృష్ణాపూర్/జూలై 08(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపిన ఘనత ఆయనకే దక్కుతుందనీ కొనియాడారు.

ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధికి.., సంక్షేమానికి.., రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసే వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ఓఆర్ ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము దాన్ని పక్కన పెట్టకపోతే ఈ రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సస్యశ్యామలమై ఉండేదని వైయస్సార్ దర్శనికతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్,గోపతి బానేష్,గోపు రాజం,రామ కృష్ణ,బొద్దుల ప్రేమ్ సాగర్,పసరకొండ కృష్ణ,గోళ్ళ మల్లేష్,రామ్ సాయి,రవీందర్,గూడ సత్తయ్య, లచ్చులు, మహిళ నాయకురాళ్లు పందుల సునీత, కమల,జాలిగపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బ్యాంకింగ్ సైబర్ క్రైమ్ జర్నలిజం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### స్పూర్తి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ.



చెన్నరావుపెట జూలై 08(వుదయం ప్రతినిధి): చెన్నారావుపేట మండల కేంద్రంలోవిద్యార్థినీ విద్యార్థులు చదువులతో పాటు బ్యాంకింగ్ మరియు సైబర్ క్రైమ్ జర్నలిజంపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని చెన్నారావుపేట స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ తెలిపారు. ఈ రోజు అనగా మంగళవారం నాడు చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ నందు ఏర్పాటుచేసిన స్పూర్తి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని పదవ తరగతి మరియు ఇంటర్ తరువాత ఏఏ చదువులు చదవాలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం చెన్నారావుపేట సీనియర్ పాత్రికేయులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మన్నెం వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిజం అనేది నాలుగో స్తంభంగా ఉందని దానిపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏ సబ్జెక్టు అయితే చదువుతున్నాము ఆ సబ్జెక్టు పైనే కాకుండా అన్ని సబ్జెక్టులపై పూర్తి పట్టు కలిగినప్పుడే జర్నలిజంలో రాణించడం జరుగుతుందని ప్రజాస్వామ్యంలో పౌరునికి ఉండే హక్కులు విధుల గురించి ఆయన తెలపడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించినప్పుడే ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో నెగ్గుకు రాగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ దుంపేటి రాజు పిజిటి జువాలజీ ఉపాధ్యాయుడు సిహెచ్ రవి మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ రజక సంఘ నూతన కమిటీ ఎన్నిక.

### నూతన అధ్యక్షుడిగా కొల్లూరి లక్ష్మీనారాయణ.



నర్సంపేట జూలై 08(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ రజక కమ్యూనిటీ హాల్లో నర్సంపేట పట్టణ రజక సంఘ నూతన అధ్యక్ష మరియు కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది. నర్సంపేట మాజి డివిజన్ అధ్యక్షులు రాయరాకుల సారంగపాని ఆధ్వర్యంలో పట్టణ మాజీ అధ్యక్షులు ఐలోని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో కొల్లూరి లక్ష్మీనారాయణను పట్టణ నూతన అధ్యక్షుడిగా, పట్టణ రజక సంఘ ప్రధాన కార్యదర్శిగా తడిగొప్పుల రమేష్, కోశాధికారిగా కొల్లూరి రాము, ఉపాధ్యక్షుడుగా నెల్లుట్ల సాంబయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక సంఘ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, పట్టణ ఉడ్డి పెద్దమనుషులు కొల్లూరి భాస్కర్, రాయరాకుల శ్రీనివాస్, ఉప్పుల పరమేష్ , గుడికందుల సదానందం, డబ్బాల సంఘ అధ్యక్షులు గుడికందుల రాజు, యూత్ అధ్యక్షులు నెల్లుట్ల శివకుమార్, మరియు పట్టణ రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించాలి



గద్వాల జులై 08 (వుదయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్నటువంటి పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా బస్ సౌకర్యం కల్పించాలని రాజ్యాధికార సాధన జే ఏ సి ఆధ్వర్యంలో అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి)కి వినతి పత్రం అందజేశారు. అదే విధంగా మన గద్వాల్ జిల్లాలో ఉన్నట్టు వంటి రోడ్లు అస్థవ్యస్తంగా తయారై ప్రజలకు అసౌకర్యంగా మారాయి. అందుకు పరిష్కారంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అసౌకర్యంగా ఉన్న చోట రోడ్లను పునర్నిర్మించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ విషయాల మీద ప్రభుత్వ యంత్రాంగం దృష్టి పెట్టకుంటే రాబోయే రోజుల్లో ధర్నా చేసే అవకాశం కూడా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కే నరేష్ మహారాజ్, నాగార్జున మహారాజ్ ,నరేష్ మహారాజ్ , రమేష్ మహారాజ్, కృష్ణం మహారాజ్ , నరేష్ మహారాజ్ ,ప్రవీణ్ మహారాజ్ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి.



పరకాల జులై 8 (వుదయం ప్రతినిధి): నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యక్రమం నందు మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. అంతకముందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం గ్రామాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశలవారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు.

# దేవరకద్ర ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ముఖాముఖి కార్యక్రమం



దేవరకద్ర మండల జూలై 08(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలు ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ముఖాముఖి కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు గ్రామాలలో వివిధ సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి రావడంతో ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూయించారు సమస్య ఉన్న వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన కాంగ్రెస్ శ్రేణులు



కొండపాక జూలై 08(వుదయం ప్రతినిధి): జులై 8పర్యావరణాన్ని కాపాడుతూ, వర్షాలు సక్రమంగా పడడానికి దోహదపడేందుకు చెట్ల పెంపకం ఎంతో అవసరమని భావించిన ప్రభుత్వం ఈ వర్షాకాల సమయంలో మొక్కల పెంపకాన్ని మొదలుపెట్టిన విషయం తెలిసిందే. మానవ జీవిత మనుగడకు చెట్ల ప్రాముఖ్యత ఎంతో ఉందంటూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజు కొండపాక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నా దిన అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లు మానవాళి జీవితంలో ఎంత ఉపయోగకరమని చెట్లను పెంచాలి తప్ప నరికి వేయకూడదని, పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏర్పుల మల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ పబ్బోజు వీర బ్రహ్మం, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్, అంకిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ నర్సింగారావు, తిమ్మారెడ్డి పల్లి గ్రామ అధ్యక్షులు బ్రహ్మ%శీ%, ఎన్ఎస్ యుఐజిల్లా కార్యదర్శి భాను, కిషన్, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం భవన పనుల పరిశీలన...

### జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్



జగిత్యాల జూలై 08 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపల్లి కిషన్రావుపేట్ గ్రామాలలో నేషనల్ హెల్త్ మిషన్ ఎన్ హెచ్ ఎం ఒక భవనంకు 20 లక్షల నిధులు ఇట్టి నిధుల ద్వారా నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం భవనంలను పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు మంగళవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్తంభంపల్లి కిషన్రావుపేట్ నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పనులను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పరిశీలించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ 20 లక్షల నిధులతో ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం భవన నిర్మాణ పనులను పరిశీలించి చిన్న చిన్న పెండింగ్ పనులు ఉన్నట్లయితే వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు ప్లంబింగ్ వాటర్ ట్యాబ్ డోర్స్ వాష్ రూమ్ పెండింగ్ ఉన్నట్లయితే పూర్తి చేసుకోవాలని వారం రోజుల లోపు ఇనాగ్రేషన్ ఓపెనింగ్ చేయుట కొరకు పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ఈపిఆర్ఓ లక్ష్మణరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీనివాస్ పిడి హౌసింగ్ ప్రసాద్ తహసిల్దార్ శేఖర్ ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



పెద్దవంగర, జులై 8 (వుదయం ప్రతినిధి):మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ. రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో తీరని ముద్ర వేషాయని ఆరోగ్య రంగంలో 'ఆరోగ్యశ్రీ' పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నీ సామాన్యుడి జీవితానికి సంబంధించిన సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగ మురళి గౌడ్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాను సినినాయక్, సంకపల్లి రవీందర్ రెడ్డి, యూత్ నాయకులు చిలుక సంపత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఒక కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి.

### ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి మురళీధర్ రావు.



ఖానాపురం జూలై 08(వుదయం ప్రతినిధి): చదువుకునే విద్యార్థులందరూ ఒక కార్యక్రమాన్ని తీసుకొని దిగ్విజయంగా పూర్తి చేయడమే స్పూర్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి మురళీధర్ రావు విద్యార్థులకు తెలిపారు.

జిల్లా కలెక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు డీఈఓ సలహా సూచన మేరకు మండలంలోని అశోక్ నగర్ హై స్కూల్ లోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మండల విద్యాశాఖ అధికారిని డి శ్రీదేవి అధ్యక్షతన స్పూర్తి కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు చదువులోగాని ఆటలోగాని ఇతర ఏ రంగంలోనైనా చేసే పనిని ఒక ప్రణాళిక ప్రకారం చదవడంగానీ ఆటలు ఆడడంగానీ మరీ ఇతర పనులలోనైనా విజయం సాధించడానె స్పూర్తి కార్యక్రమము అని విద్యార్థులకు తెలిపారు. అలాగే కస్తూరిబా గురుకుల పాఠశాలలో విద్యార్థులు సైనిక్ స్కూల్ తోపాటు అన్ని హైస్కూల్లోని విద్యార్థులకు తహసీల్దార్ నంగునూరి రమేష్, ఇంచార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజు, ఆయా పాఠశాల హెచ్ఎంలు పాల్గొని విద్యార్థులకు స్పూర్తి కార్యక్రమంపై పలు విషయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, హెచ్ఎం దొడ్డ విజయ, మాజీ హెచ్ఎం దూలం రాజేందర్, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ మేనక, ఉపాధ్యాయ బృందం ఎస్ఎంసి కమిటీ చైర్మన్లు విద్యార్థుల తల్లిదండ్రులు సోమలక్ష్మి, నాయుడు, కరంచంద్, శ్రీనివాస్, సరిత, రావెన్మోహన్రావు కరంగపాణి, సరస్వతి, రాజేందర్, బాలాజీ, రాజు, సురేందర్, ప్రభాకర్, నిర్మలదేవి, సుభద్ర, వెంకటలక్ష్మి, ఏకాంబరం, సిఆర్పీ రమేష్, ఆయా హై స్కూల్ విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిలో ఎక్స్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు

ఎల్లారెడ్డి, జూలై 08(వుదయం ప్రతినిధి): సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం ఎస్ఐ. పుష్పరాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ. మాట్లాడుతూ. ప్రతీ వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, బైక్ పై వెళితే హెల్మెట్ ధరించాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖిల్లో ఏఎస్ఐ జగదీష్ పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

వేములవాడ,జూలై 08(వుదయం ప్రతినిధి): మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు మంగళవారం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తో కలిసి వేములవాడ అగ్రహారంలో మిడ్ మానేర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇల్లు కట్టుకొని ఖాళీ ఫ్లాట్స్ ఉన్నవారికి స్పెషల్ కోటా కింద 847 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

## మైలారంలో పర్యటించిన రసమయి బాలకిషన్

మానకొండూరు,జూలై 08(వుదయం ప్రతినిధి): మైలారం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్త మర్రి వెంకటమల్లును మంగళవారం పరామర్శించి, ఇటీవల మృతి చెందిన గువ్వ రవి కుటుంబాన్ని మాజీ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మైలారం గ్రామంలో పర్యటించారు.

## 108, 102 వాహనాలను ఆకస్మిక తనిఖీ

సిరిసిల్ల, జూలై 08(వుదయం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో అత్యవసర వైద్య సేవలను అందిస్తున్న 108, 102 అంబులెన్స్ వాహనాలను మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్ పాల్గొన్నారు. వాహనాలలో ఉన్న అత్యవసర మందులు, బీపీ ఆపరేటర్, మానిటర్ వంటి వైద్య పరికరాలను పర్యవేక్షించారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని వారు ఆదేశించారు.




# బిజినెస్






## మరో బ్యాంకు..

### మినిమమ్ బ్యాలెన్స్ రూల్స్ రద్దు

ఇప్పుడు పెట్టుబడిదారులు లేదా కస్టమర్లు తమ పొదుపులో చాలా తక్కువ అమౌంట్‌ను ఉంచుతారు. ప్రజలు ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లలో డబ్బును పెట్టుబడి పెడుతున్నారు. దీనితో పాటు బ్యాంకులు పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును కూడా తగ్గించాయి.బ్యాంక్ ఆఫ్ బరోడా పొదుపు ఖాతాదారులకు పెద్ద ఉపశమనం కల్పించింది. ఇప్పుడు వినియోగదారులు పొదుపు ఖాతాలో కనీస బ్యాలెన్స్ మెయింటెన్ చేయాల్సిన అవసరం లేదు. అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ లేకున్నా ఎలాంటి జరిమానా ఉండదు. గతంలో కెనరా బ్యాంక్, ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్ కూడా తమ కస్టమర్లకు ఈ సౌకర్యాన్ని అందించాయి. ప్రీమియం పొదుపు ఖాతా పథకాలపై ఈ తగ్గింపు వర్తించదని గుర్తుంచుకోండి. ఇప్పుడు పెట్టుబడిదారులు లేదా కస్టమర్లు తమ పొదుపులో చాలా తక్కువ అమౌంట్‌ను ఉంచుతారు. ప్రజలు ఇప్పుడు మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లలో డబ్బును పెట్టుబడి పెడుతున్నారు. దీనితో పాటు బ్యాంకులు పొదుపు ఖాతాలపై వడ్డీ రేటును కూడా తగ్గించాయి. దీని కారణంగా కస్టమర్లు తమ డబ్బును మంచి రాబడిని పొందుతున్న ప్రదేశాలలో పెట్టుబడి పెడుతున్నారు. అటువంటి పరిస్థితిలో బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. బ్యాంకు అకౌంట్ల నిర్వహణ కోసం బ్యాంకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# 34 కి.మీ మైలేజీ ఇచ్చే

## ఈ చౌక కారుపై లక్ష రూపాయల తగ్గింపు




మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. మారుతి సుజుకి ఈ నెలలో తన అరీనా అవుట్‌లెట్‌ల ద్వారా విక్రయించే మోడళ్లపై డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ వాహనాల జాబితాలో మారుతి సుజుకి వాగన్ ఆర్ పేరు కూడా ఉంది. ఈ బెస్ట్ సెల్లింగ్ హ్యాచ్‌బ్యాక్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తోంది కంపెనీ. వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ 1.0 పెట్రోల్ మాన్యువల్ వేరియంట్, వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ సిఎన్జి మాన్యువల్ పై అత్యధిక డిస్కౌంట్ రూ.1.05 లక్షలుగా ఉంది. దీనితో పాటు వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష డిస్కౌంట్ అందుబాటులో ఉంది. సీఎన్‌జీ మోడల్ మైలేజీ లీటర్‌కు 34 వరకు ఇవ్వనుంది. మారుతి వాగన్ ఆర్ జపనీస్ ఆటోమేకర్ల అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ కారు. మారుతి వాగన్ ఆర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 5,78,500 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీని టాప్ స్పెక్ వేరియంట్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 7,61,500 చెల్లించాల్సి ఉంటుంది. మారుతి వ్యాగన్ ఆర్ 1197 సిసి, కె12ఎన్, 4-సిలిండర్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ కారులోని ఈ ఇంజిన్ 6,000 ఆర్‌పిఎమ్ వద్ద 66 కిలోవాట్ లేదా 89.73 పిఎస్‌ల శక్తిని, 4,400 ఆర్‌పిఎమ్ వద్ద 113 ఎన్ఎమ్‌ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. ఈ కారులో ఆటో గేర్ షిఫ్ట్ టెక్నాలజీ కూడా ఉంది. వాగన్ ఆర్‌లో వాలులపై ప్రయాణించడానికి హిల్ హోల్డ్ అసిస్ట్ ఫీచర్ ఉంది. ఇప్పుడు భద్రత కోసం ఈ కారులో 6 ఎయిర్ బ్యాగ్స్ ఫీచర్ కూడా చేర్చింది కంపెనీ.




## వింటేజ్ కాఫీ రూ.215 కోట్ల సమీకరణ

పిఫరెన్షియల్ పద్ధతిలో ఈక్విటీ షేర్లు, కన్వర్టబుల్ వారంట్ల జారీ ద్వారా రూ.215.76 కోట్ల సమీకరణకు బోర్డు సభ్యుల నుంచి ఆమోదం లభించిందని హైదరాబాద్‌కు చెందిన వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ (వీసీబీఎల్) సోమవారం వెల్లడించింది. అయితే, ఈ ఇష్యూకు షేర్‌హోల్డర్లతో పాటు ఇతర అనుమతులు ఇంకా రావాల్సి ఉందని కంపెనీ స్పష్టం చేసింది. ఈ ఇష్యూ ద్వారా సమీకరించనున్న నిధులను 5,000 ఎంటీపీఏ సామర్థ్యంతో ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగించనున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ప్రీమియం కాఫీ విభాగంలో మెరుగైన మార్కెట్ వాటాను దక్కించుకునేందుకు ఇది దోహదపడుతుందని పేర్కొంది. కాగా, కంపెనీకి చెందిన స్ప్రే డ్రైడ్ అండ్ అగ్లోమెరాటెడ్ కాఫీ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతమున్న 6,500 ఎంటీపీఏ నుంచి 2026 మార్చి చివరికల్లా 11,000 ఎంటీపీఏకు పెరగవచ్చని వీసీబీఎల్ అంచనా వేస్తోంది.

# భారీగా పెరిగిన బంగారం ధరలు



భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు దిగి వస్తుండగా, ఉదయం తగ్గినట్లే తగ్గి కొన్ని గంటల్లోనే బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత వారం రోజులుగా లక్ష రూపాయలను దాటేసిన బంగారం.. తరవాత తగ్గుముఖం పట్టింది. కానీ ఈ రోజు పది గంటల సమయానికి భారీగా ఎగబాకింది. ఈ మధ్య కాలంలో బంగారం ధరలు ఒకింత భారీగా పెరిగాయి. దీంతో ప్రజలు, పెట్టుబడిదారులు ఈ ధరల పై ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆర్థిక అంశాల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. దీనితో పాటు భారతదేశంలో కూడా బంగారం ధరలు ఎక్కువగా పెరుగుతున్నాయి. భారతదేశంలో బంగారం ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. ప్రస్తుతం, 24 క్యారెట్ బంగారం ధర రూ.98,840 వరకు ఉండగా, 22 క్యారెట్ బంగారం ధర రూ.90,600 వద్ద ఉంది. ఈ ధరలు కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే వాటి ఆఫర్-డిమాండ్, ట్యాక్స్ తదితర కారణాల వల్ల మార్పులు ఉండవచ్చు. అయితే ఇదే బంగారం ఉదయం గంటల సమయానికి చూస్తే రూ.98,290 ఉండేది.

అంటే గతం రోజుతో పోలిస్తే భారీగా తగ్గుముఖం పట్టింది. కానీ కొన్ని గంటల్లోనే తులంపై ఏకంగా రూ.550 వరకు ఎగబాకింది. గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు. ప్రపంచంలో ఉన్న ఆర్థిక సంక్షోభాలు, యుఎస్ డాలర్ విలువ తక్కువవడం, ఇన్ఫ్లేషన్ కారణంగా బంగారం ధరలు పెరిగాయి. బంగారం అంటే ఫిజికల్ ఆస్తి అని భావించే పెట్టుబడిదారులు, నష్టాల నుంచి రక్షణ కోసం ఎక్కువగా బంగారం కొనుగోలు చేస్తున్నారు. ఆర్థిక మాంద్యం, లేదా మార్కెట్ సంక్షోభం పరిస్థితులను ఎదుర్కొనే దృక్కోణం నుంచి భవిష్యత్తులో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు. అగ్నేయ ఆసియాలో బంగారం తవ్వకాలు తగ్గడం, ఇంకా కొన్ని ఇతర పర్యావరణ కారణాలు కూడా బంగారం ధరలకు ప్రభావం చూపుతుంటాయి. పెళ్లిళ్ల మార్కెట్. బంగారం ధరలు పెరగడం వల్ల, పెళ్లిళ్ల ఆభరణాల కొనుగోలులో కొంత మందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పెళ్లిళ్లు జరుగుతున్నప్పుడు బంగారం కొనుగోలు చేసే వారికీ ఈ ధరలు సవాలుగా మారాయి. పెట్టుబడి అవసరం. బంగారం ధరలు పెరిగితే, పెట్టుబడుల కోసం బంగారం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్న వ్యక్తులు, ఇప్పుడు మరింత సమీక్ష చేసి, ముందుగా నిర్ణయం తీసుకుంటున్నారు. ఆర్థిక మాంద్యం వలన ఇతర ఆస్తుల ధరలు క్రమంగా తగ్గడంతో బంగారం పై ఎక్కువగా పెట్టుబడులు పెట్టాలని ఆలోచించే వారు సంఖ్య పెరిగింది. మీరు బంగారం కొనుగోలు చేసేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి ఉంటే, తాజా ధరలు, మార్కెట్ ట్రెండ్స్‌ను గమనించటం అవసరం.

## పెరగనున్న రీఛార్జ్ ప్లాన్స్ ధరలు..



2024 జులైలో టెలికాం సంస్థలు మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచాయి. ఏడాదిగా అవే ప్లాన్లు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలలో 5జీ నెట్‌వర్క్‌కు అనువుగా ధరల పెంపు ఉండొచ్చని జెఫ్రీస్ అంచానా వేస్తోంది. ఇప్పటికే మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్నారా? అయితే మీకు మరింత బ్యాడ్ న్యూస్. ఈ ఏడాది డిసెంబర్ నాటికి జియో, ఎయిర్‌టెల్ మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు 10 నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జెఫ్రీస్ అంచానా వేసింది. 2024 జులైలో టెలికాం సంస్థలు మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచాయి. ఏడాదిగా అవే ప్లాన్లు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలలో 5జీ నెట్‌వర్క్‌కు అనువుగా ధరల పెంపు ఉండొచ్చని జెఫ్రీస్ అంచానా వేస్తోంది. మొబైల్ కనెక్షన్ల సంఖ్య ఈ ఏడాది మే నెల నాటికి 108 కోట్లకు చేరింది. గత 29 నెలల్లో ఇదే గరిష్ట స్థాయి. ఈ కనెక్షన్లలో రిలయన్స్ జియో మార్కెట్ వాటా 53 శాతం కాగా, ఎయిర్‌టెల్ మార్కెట్ షేర్ 36 శాతం. మే నెలలో రిలయన్స్ జియోకు 55 లక్షల మంది వినియోగదారులు అదనంగా పెరిగారు. అలాగే ఎయిర్‌టెల్‌కు 13 లక్షల మంది చందాదారులు జత కలిశారు. ఈ మేరకు వోడాఫోన్ ఐడియా నుంచి వినియోగదారులు భారీగా ఈ రెండు టెలికాం నెట్‌వర్క్‌లకు మారిపోయారు. జియో, ఎయిర్‌టెల్ సంస్థలకు అదనంగా వినియోగదారులు పెరుగుతున్నందున ధరలు పెంచేందుకు ఇదే అనువైన సమయమని జెఫ్రీస్ అంచనా వేసింది. దీంతో ప్రస్తుతం ఉన్న ప్లాన్‌తో పోల్చుకుంటే 10 నుంచి 12 శాతం మేర ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. వేగం, డేటా వినియోగం, సమయం ఆధారంగా ధరలను పెంచుతారని అంచనా వేస్తోంది.

# తక్కువ పని గంటలు..ఎక్కువ ఉత్పత్తి



సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన దేశాలు తమ కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే.. దీనికి భిన్నంగా భారత్‌లో కార్మికులపై పని గంటలను మరింత పెంచుతూ బానిసలను చేసే ప్రయోగాలు ముమ్మరం చేస్తున్నారు. జపాన్‌లో దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ పని గంటల తగ్గింపు ప్రయోగంతో భారీగా ఉత్పత్తి పెరిగింది. మైక్రోసాఫ్ట్ 2019 ఆగస్టులో "వర్క్-లైఫ్ ఛాయిస్ ఛాలెంజ్ సమ్మర్ 2019" అనే ప్రయోగాన్ని జపాన్‌లో నిర్వహించింది. ఇందులో ఉద్యోగులకు వారానికి నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేసింది. ఐదవ రోజు పైగా చెల్లింపు సెలవుగా ఇచ్చింది.

ఈ ప్రయోగం 2,300 మంది ఉద్యోగులపై నిర్వహించబడింది. ఫలితంగా ఉత్పాదకత 40 శాతం పెరిగింది. ఇది "లెస్ టైమ్, మోర్ అవుట్‌పుట్ (తక్కువ సమయం, ఎక్కువ ఉత్పత్తి)" సూత్రాన్ని రుజువు చేసింది. ఈ కార్యక్రమం జపాన్‌లోని సుదీర్ఘ పని గంటల సంస్కృతిని సవాలు చేయడానికి రూపొందించింది. ఇక్కడ "కరోషి" (అధిక పని వల్ల మరణం) ఒక తీవ్రమైన సమస్యగా ఉండటంతో మైక్రోసాఫ్ట్ ఈ కొత్త విధానాన్ని ప్రయోగించింది. దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ ప్రయోగ వివరాలు..

ఉద్యోగులకు శుక్రవారాలు సెలవు ప్రకటించారు. అలాగని వారి జీతంలో ఎటువంటి కోత పెట్టలేదు. సమావేశాలను 30 నిమిషాలకు పరిమితం చేశారు. ఆన్‌లైన్ సమావేశాలను ప్రోత్సహించడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. ఫలితంగా సమావేశాల సంఖ్య 46 శాతం తగ్గింది. ఉద్యోగులు పనిలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. సగటు ఉద్యోగి ఉత్పాదకత, అమ్మకాలు 39.9 శాతం పెరిగింది. విద్యుత్ వినియోగం 23.1 శాతం తగ్గింది. కాగితం ముద్రణ 58.7 శాతం తగ్గడంతో పర్యావరణ ప్రయోజనాలు పెరిగాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## హక్కులు కాపాడేందుకే సమ్మె




న్యూఢిల్లీ: ఈనెల 9న జరిగే అఖిల భారత సార్వత్రిక సమ్మె దేశ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకేననీ, ఇది పెద్ద ఆందోళనకు నాంది పలుకుతుందని కేంద్ర కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేశారు. లేబర్ కోడ్లతో కార్మికులను బానిసలుగా మార్చడమే కేంద్ర ప్రభుత్వ చర్య అని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ కార్మిక చట్టాలను అమలు చేయాలనే నిర్ణయాలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తోన్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర్య పోరాటం అవసరమైతే, దానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని వారు స్పష్టం చేశారు. సోమవారం నాడిక్కడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద కార్మిక సంఘాల నేతలు సంయుక్తంగా సమ్మెకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సార్వత్రిక సమ్మెలో వివిధ రంగాలకు చెందిన లక్షలాది మంది కార్మికులు పాల్గొంటారని తెలిపారు. రైల్వేలు, రోడ్డు రవాణా, ఓడరేవులు, విద్యుత్, రక్షణ, పోస్టల్, టెలికాం, బ్యాంకింగ్, బీమా, మైనింగ్, పెట్రోలియం, ఉక్కు రంగాలకు చెందిన కార్మికులతో పాటు అసంఘటిత రంగాల కార్మికులు కూడా సమ్మెలో పాల్గొంటారని చెప్పారు. గ్రామాలు, నగరాల్లో సమ్మె విజయవంతానికి ఇప్పటికే సన్నాహాలు జరిగాయని పేర్కొన్నారు. రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, మేథావులు, ఉపాధ్యాయులు, కళాకారులు, రచయితలు, సామాజిక సంస్థలు సమ్మెకు సంఘీభావం ప్రకటించాయని అన్నారు.

దీంతో సమ్మెకు దేశవ్యాప్తంగా విశేష మద్దతు లభించిందని ప్రకటించారు. అన్ని రాష్ట్రాల్లోని యూనియన్లు సమ్మెకు నోటీసులు ఇచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను చర్చలకు ఆహ్వానించిందని తెలిపారు. ప్రతి యూనియన్‌తో విడివిడిగా చర్చలు జరుపుతామని కార్మిక మంత్రిత్వ శాఖ పేర్కొందనీ, అయితే, సమ్మె జరగకుండా చేసేందుకు చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామనే అభిప్రాయాన్ని చెప్పడానికి మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. అంతేతప్ప కేంద్ర ప్రభుత్వానికి కార్మిక సంఘాలు లేవనెత్తుతున్న డిమాండ్లపై, కార్మికుల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. గతంలో ట్రేడ్ యూనియన్లతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలు, వాగ్దానాలను కార్మిక మంత్రిత్వ శాఖ ఇంకా అమలు చేయలేదని తెలిపారు. సమ్మెను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం, యాజమాన్యాలు ఏవైనా కుట్రలు,

కుతంత్రాలకు పాల్పడతాయేమోనని కార్మికుల్లో ఉందనీ, అయితే వాటిని ఎదుర్కోవడానికి కార్మికులు పూర్తిగా సిద్ధంగా ఉన్నారని నేతలు స్పష్టం చేశారు.

## జల ప్రళయం..

### 100 దాటిన మృతుల సంఖ్య

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సంభవించిన ఆకస్మిక వరదలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ జల ప్రళయంలో మరణించిన వారి సంఖ్య 100 దాటినట్లు అధికారికంగా ప్రకటించారు. ఇంకా చాలా మంది గల్లంతైన నేపథ్యంలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ దుర్ఘటనలో కెర్ కౌంటీలోని బాలికల వేసవి శిబిరంలో చోటుచేసుకున్న విషాదం అందరినీ కలచివేస్తోంది. 'క్యాంప్ మిస్టిక్' అనే ఈ శిబిరంలో బస చేస్తున్న 27 మంది బాలికలు, సిబ్బంది వరద ఉధృతికి బలయ్యారు. మరో 10 మంది అమ్మాయిలు, ఒక క్యాంప్ కౌన్సిలర్ ఆచూకీ ఇంకా తెలియరాలేదు. గ్వాడలుపే నది ఆకస్మికంగా ఉప్పొంగడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాద సమయంలో చిన్నారులను కాపాడేందుకు ప్రయత్నించి, క్యాంప్ డైరెక్టర్ రిచర్డ్ ఈస్ట్‌లాండ్ (70) కూడా ప్రాణాలు అర్పించారు. ఆయనో హీరోలా మరణించారని స్థానికులు కొనియాడారు. సహాయక బృందాలు బురదలో చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలను కొనసాగిస్తున్నాయి. మరోవైపు ఈ విపత్తుపై రాజకీయ దుమారం రేగింది. జాతీయ వాతావరణ శాఖ లో ట్రంప్ ప్రభుత్వం ఉద్యోగాల కోత విధించడం వల్లే ముందస్తు హెచ్చరికల వ్యవస్థ విఫలమైందని విమర్శకులు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను వైట్‌హౌస్ తీవ్రంగా ఖండించింది. ఇది పూర్తిగా దైవిక ఘటన అని, దీనికి ప్రభుత్వ వైఫల్యాన్ని ఆపాదించడం సరికాదని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ స్పష్టం చేశారు. వాతావరణ శాఖ సరైన సమయంలోనే హెచ్చరికలు జారీ చేసిందని ఆమె తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దీనిని వందేళ్లలో చూడని విపత్తుగా అభివర్ణించారు. ఇది పరస్పరం రాజకీయ ఆరోపణలు చేసుకునే సమయం కాదని సెనేటర్ టెడ్ క్రజ్ హితవు పలికారు.



## మొన్న పాకిస్థాన్ నేడు ఇజ్రాయిల్

దొంగలందరూ కలిసి ఊర్లను పంచుకున్నట్లుగా ఇజ్రాయిల్ తీరు అద్దంపడుతోంది. ట్రెంపరీ ట్రంప్‌కు నోబెల్ శాంతి అవార్డు ఇవ్వాలని ఆరాటపడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను నోబెల్ శాంతి పురస్కారానికి నామినేట్ చేస్తున్నట్టు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ స్వయంగా ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్‌తో జరిగిన సమావేశం నేపథ్యంలో ఈ ప్రకటన చేశారు. ఈ క్రమంలో నోబెల్ కమిటీకి పంపిన నామినేషన్ లేఖను నెతన్యాహు ట్రంప్‌నకు అందించారు. ట్రంప్ అంతర్జాతీయంగానే కాకుండా మధ్యప్రాచ్యంలో శాంతి భద్రతల కోసం చేసిన కృషిని నెతన్యాహూ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదివరకు పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ట్రంప్ పేరును నోబెల్ శాంతి కమిటీకి నామినేట్ చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. భారత-పాక్ మధ్య తలెత్తిన ఉద్రిక్తతనలు నియంత్రించారని కొనియాడింది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం



అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన కుటుంబంలోని నలుగురు సజీవదహనమయ్యారు. రాంగ్ రూట్‌లో వచ్చిన మినీ ట్రక్కు, కారును ఢకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. హైదరాబాద్‌లోని సుచిత్రలో నివాసం ఉండే తేజస్విని, శ్రీవెంకట్ దంపతులు తమ ఇద్దరు పిల్లలతో కలిసి సెలవుల్లో సరదాగా గడిపేందుకు డల్లాస్‌కు వెళ్లారు. సెలవులు ఉండటంతో అట్లాంటాలోని తమ బంధువుల ఇంటికి కారులో వెళ్లి, డల్లాస్‌కు తిరిగి వస్తుండగా గ్రీన్‌కౌంటీ వద్ద రాంగ్ రూట్‌లో వచ్చిన ఓ మినీ ట్రక్కు వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని ఢకొట్టింది. దీనితో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఆ కుటుంబంలోని నలుగురూ సజీవదహనమై ప్రాణాలు కోల్పోయారు. కారు పూర్తిగా మంటల్లో కాలి బూడిద అయ్యింది. డీఎన్‌ఏ శాంపిల్స్ సేకరించి మృతదేహాలను బంధువులకు అప్పగిస్తామని అక్కడి పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటన గురించి తెలిసి శ్రీవెంకట్ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

## ట్రంప్ సుంకాల బెదిరింపుపై బ్రెజిల్ ఫైర్

**బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ సదస్సు జరుగుతున్న వేళ ట్రంప్** ..అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10 శాతం టారిఫ్‌లు విధిస్తామని పేర్కొన్నారు. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలపై బ్రిక్స్ కూటమి సభ్యదేశాలు కౌంటర్ ఇస్తున్నాయి. వాణిజ్య యుద్ధంలో విజేతలెవరూ ఉండరని, బ్రిక్స్ ఎవరితో ఘర్షణ పడదని, అందర్నీ కలుపుకోని పోయే సానుకూల శక్తి అని చైనా విదేశాంగ శాఖ కౌంటర్ ఇచ్చింది. తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై బ్రెజిల్ తీవ్రంగా స్పందించింది. ప్రపంచానికి చక్రవర్తి అవసరంలేదని ఆ దేశ ప్రెసిడెంట్ లూయిస్ ఇన్నాసియో లూలా డా సిల్వా ఎద్దేవా చేశారు. తమ దేశంతో పాటు BRICS కూటమిలోని ఇతర సభ్యదేశాలన్నీ సార్వభౌమత్వం కలిగిన స్వతంత్ర దేశాలేనని ఆయన గుర్తు చేశారు. అమెరికా నిర్ణయాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాలపై ప్రభావం చూపడం సరైనది కాదని బ్రెజిల్ లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగింపు కార్యక్రమంలో లూలా మాట్లాడారు.. ఒకరిని ఎదుర్కోవడం కోసం బ్రిక్స్ ఎవరికీ హాని చేయదని, కానీ రాజకీయాలు చేసేందుకు మరో ఉదాహరణ ఉండాలని మాత్రమే ఈ కూటమి కోరుకుంటోందని లూలా వ్యాఖ్యానించారు.

## ఎఫ్అండ్ఓ మార్కెట్ 'పెద్ద పెట్టుబడిదారుల' ప్లేగ్రౌండ్:



మోడీ ప్రభుత్వం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ) మార్కెట్‌లోని పెద్ద సంస్థల 'తారుమారు'పై మౌనంగా ఉండటం ద్వారా పెద్ద పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ, సాధారణ మదుపరులను నష్టాల పాలు చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ విమర్శించారు. ఎఫ్ అండ్ ఓ మార్కెట్లలోని లొసుగులను తాను ఊహించానని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. '2024లోనే స్పష్టంగా చెప్పాను. ఎఫ్అండ్ఓ మార్కెట్ 'పెద్ద పెట్టుబడిదారుల' ప్లేగ్రౌండ్‌గా మారింది. చిన్న పెట్టుబడిదారుల జేబులు నిరంతరం ఖాళీ అవుతున్నాయి' అని పేర్కొన్నారు. సెబి ఇప్పుడు జేన్ స్ట్రీట్ వేలకోట్లను తారుమారు చేసిందని అంగీకరిస్తోందని, ఇంతకాలం ఎందుకు మౌనంగా ఉండిపోయిందని ఆయన ప్రశ్నించారు. రాహుల్ తన పోస్టుకి 2024 సెప్టెంబర్ 21 నాటి పోస్టును ట్యాగ్ చేశారు. ఆ పోస్టులో రాహుల్ 'నియంత్రణ లేని ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్ ఐదేళ్లలో 45 రెట్లు పెరిగింది. 90 శాతం చిన్న పెట్టుబడిదారులు మూడేళ్లలో 1.8 లక్షల కోట్లు కోల్పోయారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు.

## చేతబడి అనుమానం..

### ఒకే కుటుంబంలో ఐదుగురు సజీవ దహనం


పాట్నా : బీహార్‌లో ఓ కుగ్రామంలో చేతబడి మూఢనమ్మకం చివరికి ఓ నిండు కుటుంబాన్ని అగ్నికి ఆహుతి చేసింది. ఐదుగురు కుటుంబ సభ్యులు సజీవ దహనం అయ్యారు. పూర్నియా జిల్లాలోని టెట్గామా గ్రామంలో ఈ దారుణం చోటుచేసుకుందని పోలీసు వర్గాలు సోమవారం తెలిపాయి. కుటుంబం వారు చేతబడులకు దిగుతున్నారని, పలువురిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని అనుమానం పెనుభూతం అయింది. ఆదివారం రాత్రి ఊరంతా నిద్రిస్తున్నప్పుడు 50 మందితో కూడిన మూక సీతాదేవీ అనే మహిళ ఇంటిపై దాడికి దిగింది. ఆమె, కుటుంబ సభ్యులు మంత్రాలకు చేతబడులకు దిగుతున్నారని పేర్కొంటూ ఇంట్లోకి దూరి, అందరిని ముందుగా చితకబాదారు. సీతాదేవి కొడుకు 16 సంవత్సరాల సోను కుమార్ ఏదో విధంగా వారి బారిన పడకుండా తప్పించుకుని బయటపడ్డాడు. బడితెలు పట్టుకుని వచ్చిన వారు ఇంటిలోని వారిపై పెట్రోలు పోసి తగులబెట్టారు. కుమారుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. గాలింపు తరువాత శవాలను కనుగొన్నారు. గ్రామంలో ఓ ఇంట్లో వ్యక్తులు అనుమానాస్పద రీతిలో చనిపోతూ ఉండటంతో సీతాదేవీ కుటుంబమే చేతబడులకు దిగిందని నమ్మి గుంపు దారుణానికి పాల్పడిందని పోలీసు వర్గాలు తెలిపాయి.

## బ్రెజిల్‌లో ప్రధాని మోడీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం



బ్రెజిల్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఆ దేశ రాజధాని బ్రాసిలియాలో ఘన స్వాగతం లభించింది. సోమవారం బ్రాసిలియా చేరుకున్న ఆయనకు ప్రవాస భారతీయులు త్రివర్ణ పతాకాలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. రియో డి జనీరోలో 17వ బ్రిక్స్ సదస్సును విజయవంతంగా ముగించుకున్న ప్రధాని, అధికారిక పర్యటన నిమిత్తం బ్రాసిలియా విచ్చేశారు. విమానాశ్రయంలో బ్రెజిల్ రక్షణ మంత్రి జోస్ మ్యూసియో మొంటెరో ఫిల్హో ఆయనకు లాంఛనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా బ్రెజిల్ సాంప్రదాయ వాయిద్యమైన సాంబా రెగే సంగీత ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రవాస భారతీయులు అందించిన స్వాగతం తనను ఎంతగానో ఆకట్టుకుందని, ఇది చిరస్మరణీయమని ప్రధాని మోడీ 'ఎక్స్' (ట్విట్టర్)వేదికగా పేర్కొన్నారు. తమ మూలాలతో ప్రవాసులు ఎంత బలంగా అనుసంధానమై ఉన్నారో ఇది తెలియజేస్తోందని ఆయన అన్నారు. తన పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వాతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో భారత్-బ్రెజిల్ ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, ఇతర కీలక అంశాలపై చర్చించనున్నారు.

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద



హైదరాబాద్: శ్రీశైలం జలాశయానికి వరద ఉధృతి కొనసాగుతుంది. శ్రీశైలం జలాశయానికి ఇన్ ఫ్లో 1,72,705 క్యూసెక్కులుండగా ఔట్ ఫ్లో 67,563 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 881.60 అడుగులు ఉందని ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నారు. కర్నాటకలో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ నుంచి వరద ప్రవాహం వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.708 టిఎంసిలుకాగా ప్రస్తుతం 166.3148 టిఎంసిలుగా ఉందని అధికారులు వెల్లడించారు.

## భారీ వరదలు.. 72 మంది మృతి

ఆపరేషన్ సిందూర్ తర్వాత ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న పాకిస్తాన్ దేశంపై భారీ వరదలు విరుచుకుపడ్డాయి. జూన్ 26 నుంచి జూలై 6 వరకు భారీగా మాన్సూన్ వర్షాలు కురవడంతో వచ్చిన ఆకస్మిక వరదలు .. తూర్పు పంజాబ్, బలూచిస్తాన్, ఖైబర్ పఖ్తున్‌ఖ్వా, సింధ్‌లతో సహా దేశవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపాయి. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ స్థానిక అధికారుల ప్రకారం..ఈ వరదల్లో కనీసం 72 మంది మరణించగా, 130 మందికి పైగా గాయాలు అయ్యాయి. అందులో 28 మంది పిల్లలు, 17 మంది పురుషులు, 12 మంది మహిళలు ఉన్నారు. గాయాలైన వారిలో 39 మంది పిల్లలు, 33 మంది పురుషులు, 27 మంది మహిళలు ఉన్నారు. మెరుపు వేగంతో వచ్చిన ఆకస్మిక వరదల కారణంగా.. దేశవ్యాప్తంగా వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. ముఖ్యంగా బలూచిస్తాన్ ప్రాంతంలో 15,000 ఇళ్లు దెబ్బతిన్నట్లు తెలుస్తుంది. అలాగే వ్యవసాయ భూములు, పంటలు, రోడ్లు, వంతెనలు, పాఠశాలలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. పంజాబ్‌లోని సుట్లేజ్ నది అత్యధిక స్థాయిలో ప్రవహించడంతో లక్ష మంది స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

## డబుల్ ఇంజన్ సర్కార్‌తో బీహార్‌లో శాంతిభద్రతలు నశించాయి:

బీహార్‌లో రోజురోజుకు హింస పెరిగిపోతుందని, శాంతి భద్రతలను అదుపు చేయడంలో ఎన్డీయే కూటమి భాగస్వామి పక్షం నితిష్ కుమార్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. రాష్ట్రంలో నేరాలు పెరిగిపోయి, శాంతిభద్రతలు నశించిపోతున్నాయని ఆయన ఎక్స్ వేదికగా ఆందోళన వ్యక్తం చేశారు. " రాష్ట్రంలో వ్యాపారవేత్తల హత్యలు. అవకాశవాద డబుల్ ఇంజిన్ ప్రభుత్వం బీహార్‌లో శాంతిభద్రతలను నాశనం చేస్తుంది. గత 6 నెలల్లో ఎనిమిది మంది వ్యాపారవేత్తలు చంపబడ్డారు, 5 సార్లు పోలీసుల చేత హింసించబడ్డారు, నిన్ననే, మూఢనమ్మకాల కారణంగా ఒకే కుటుంబంలోని ఐదుగురు సభ్యులు చంపబడ్డారు. అమాయక పిల్లలను కూడా వదిలిపెట్టలేదు!" అని ఆయన X లో పేర్కొన్నారు. బీహార్‌లోని పూర్ణియాలో ఒక కుటుంబంలోని ఐదుగురు సభ్యులను మూఢనమ్మకాల కారణంగా సజీవ దహనం చేశారని తెలిపారు.

## జనగామలో భర్తను చంపిన భార్యలు

లింగాలఘనపురం: మద్యానికి బానిసగా మారి భార్యలను వేధిస్తుండడంతో భర్తను గొడ్డలి ఇద్దరు భార్యలు నరికి చంపారు. ఈ సంఘటన జనగామ జిల్లా లింగాలఘనపురం మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. ఏనబావి గ్రామ శివారులో పిట్లోనిగూడెంలో కాల్వ కనకయ్య(30) ఇద్దరు భార్యలతో కలిసి ఉంటున్నాడు. కనకయ్య మద్యానికి బానిసగా మారాడు. మే నెలలో మద్యం మత్తులో అక్కను కనకయ్య హత్య చేసి పారిపోయాడు.అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ భార్యలతో పాటు గ్రామస్థులను బెదిరించేవాడు. అతడి ఆగడాలకు ఎక్కువ కావడంతో భార్యలు విసిగిపోయారు. సోమవారం రాత్రి ఇంటికి చేరుకొని భార్యలను చంపేస్తానని గొడ్డలి పట్టుకొని తిరిగాడు. దీంతో భార్యలు ఎదురుతిరిగి గొడ్డలి తీసుకొని అతడిని నరికేశారు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## ఆగని ఇజ్రాయిల్ దాడులు

ఓ వైపు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే మరోవైపు ఇజ్రాయిల్ దళాలు సోమవారం గాజాపై విరుచుకుపడ్డాయి. సహాయం కోసం శిబిరాల వద్ద బారులు తీరిన అన్నార్తులపై కూడా అమానుషంగా దాడులు చేశాయి. తాజా దాడుల్లో 24 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గత 24 గంటల కాలంలో కనీసం 105 మృతదేహాలు, 356 మంది క్షతగాత్రులను ఆస్పత్రులకు తీసుకొచ్చారని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. గతంలో హమాస్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ మార్చి 18న ఉల్లంఘించింది. అప్పటి నుంచి కనీసం 6,964 మంది పాలస్తీనియన్లు చనిపోగా 24,576 మంది గాయపడ్డారు. 2023లో గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ 57,523 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. 1,36,617 మంది గాయపడ్డారు. వేలాది మంది శిథిలాల కింద చిక్కుబడి ప్రాణాలు కోల్పోయి ఉంటారని భావిస్తున్నారు. ఇజ్రాయిల్ దళాలు తాజాగా బెయిట లహియాపై డ్రోన్ దాడి జరిపాయి. సెంట్రల్ గాజా సిటీలోని అల్-ఫవాఖిర్ వీధిపై కూడా దాడి జరిగింది. గాజా సిటీకి పశ్చిమాన ఉన్న అల్-నజర్‌లోని అల్-షిఫా వీధి పైనా ఇజ్రాయిల్ దాడి చేసింది.

## భారీ వర్షం..

### 67 మంది ప్రాణాలు కాపాడిన శునకం

హైదరాబాద్ భారీ వర్షం కురుస్తుండగా, నరేంద్ర అనే గ్రామస్థుడి ఇంట్లో నిద్రిస్తున్న కుక్క అర్ధరాత్రి సమయంలో గట్టిగా అరవడం, ఊళలు వేయడం ప్రారంభించింది. "దాని అరుపులకు నాకు మెలకువ వచ్చింది. వెళ్లి చూడగా ఇంటి గోడకు పెద్ద పగులు కనిపించి, నీరు లోపలికి రావడం మొదలైంది. వెంటనే కుక్కతో పాటు కిందకు పరిగెత్తి, నా కుటుంబ సభ్యులను, ఆ తర్వాత గ్రామస్తులందరినీ నిద్రలేపి సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను" అని నరేంద్ర వివరించారు.వారు గ్రామాన్ని వీడిన కొద్దిసేపటికే కొండచరియలు విరిగిపడి పదుల సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. గ్రామం మొత్తం శిథిలాల కింద కూరుకుపోయింది. ప్రాణాలతో బయటపడిన వారంతా ప్రస్తుతం సమీపంలోని నైనా దేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. ఈ ఘటనతో చాలామంది రక్తపోటు, మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. ప్రభుత్వం వారికి రూ. 10,000 తక్షణ సాయం అందించింది. జూన్ 20న రుతుపవనాలు ప్రవేశించినప్పటి నుంచి హిమాచల్ ప్రదేశ్‌లో వర్ష సంబంధిత ఘటనల వల్ల 50 మంది, రోడ్డు ప్రమాదాల్లో 28 మంది సహా మొత్తం 78 మంది మరణించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా 16 కొండచరియలు విరిగిపడటం, 19 మేఘ విస్ఫోటాలు, 23 ఆకస్మిక వరదలు సంభవించాయి. అత్యధిక మరణాలు మండి జిల్లాలోనే నమోదయ్యాయి. మరోవైపు, భారత వాతావరణ శాఖ 10 జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరిక జారీ చేసింది.

## మూఢనమ్మకంతో తల్లిని కొట్టి చంపిన కొడుకు

మూఢనమ్మకం కన్నతల్లి ప్రాణాలను తీసాడు ఒ కసాయి కొడుకు. ఆమెకు దెయ్యం పట్టిందన్న అనుమానంతో కన్నకొడుకే కొందరితో కలిసి ఆమెను కర్రలతో కొట్టి చంపించిన అమానవీయ ఘటన కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే%ొ% గీతమ్మ (55) ప్రవర్తనలో మార్పులు రావడంతో ఆమెకు దెయ్యం పట్టిందని ఆమె కొడుకు సంజయ్ బలంగా నమ్మాడు. ఈ తరుణంలో భూతవైద్యం చేస్తానని చెప్పిన ఆశ అనే మహిళను, ఆమె భర్త సంతోశ్‌ను సంప్రదించాడు. సోమవారం రాత్రి గీతమ్మ ఇంటికి వచ్చిన ఆశ, సంతోశ్ దెయ్యం వదిలించే పూజలు మొదలుపెట్టారు. ఈ తతంగాన్ని వీడియో కూడా తీశారు. ఆ వీడియోలో అర్ధ స్పృహలో ఉన్న గీతమ్మ తలపై నిమ్మకాయతో కొట్టడం, జుట్టు పట్టుకుని లాగి చెంపపై కొట్టడం వంటి దృశ్యాలు ఉన్నాయి. రాత్రి 9:30 గంటలకు మొదలైన ఈ దాడి తెల్లవారుజామున 1:00 గంట వరకు కొనసాగింది. కర్రలతో విచక్షణారహితంగా కొట్టడంతో గీతమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, గీతమ్మ కొడుకు సంజయ్‌తో పాటు భూతవైద్యం పేరుతో దాడికి పాల్పడిన ఆశ, ఆమె భర్త సంతోశ్‌ను అరెస్ట్ చేశారు. ముగ్గురిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చక్కని ఆరోగ్యం

## ఒత్తిడి పెంచే ఆహారాలు..?



ఈ హార్మోన్ మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. మీరు ఈ ఆహారాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలోనూ ఉంటుంది. ఇది ఇప్పుడు ప్రజల జీవితంలో ఒక భాగంగా మారింది. ఒత్తిడి అనేది ఆరోగ్యానికి చాలా హానికరం. కొన్ని పరిస్థితులు ఒత్తిడిని కలిగిస్తాయి. అయితే మీ జీవితాన్ని ఒత్తిడికి గురిచేసే కొన్ని ఆహారాలు కూడా ఉన్నాయని మీకు తెలుసా? ఈ ఆహారాలు మీ శరీరంలో కార్టిసాల్ స్థాయిని పెంచుతాయి. దీనిని ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. ఈ హార్మోన్ మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే మీ రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తుంది. మీరు ఈ ఆహారాల గురించి తెలుసుకోవడం చాలా ముఖ్యం కెఫిన్: మీరు ఉదయాన్నే కాఫీ తాగితే అది కార్టిసాల్ హార్మోన్‌ను పెంచుతుందని మీరు తెలుసుకోవాలి. మీరు ఎక్కువగా కాఫీ తాగినప్పుడు లేదా ఇప్పటికే ఒత్తిడిలో ఉన్నప్పుడు మీ కార్టిసాల్ స్థాయిని చాలా పెంచుతుంది. మీరు ఇప్పటికే ఒత్తిడిలో ఉంటే లేదా చాలా అలసిపోయినట్లు అనిపిస్తే కాఫీ, ఎనర్జీ డ్రింక్స్ లేదా బ్లాక్ టీ తక్కువగా తాగడం మంచిది. వేయించిన ఆహారాలు: ఫ్రెంచ్ ఫ్రైస్, ఫ్రైడ్ చికెన్ వంటి వేయించిన ఆహారాలలో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తినడం వల్ల మంట, రక్తంలో చక్కెర స్థాయిలలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇది కార్టిసాల్‌ను పెంచుతుంది. ఆల్కహాల్: ఒక గ్లాసు వైన్ తాగడం విశ్రాంతినిస్తుంది. కానీ ఆల్కహాల్ మీ కార్టిసాల్‌ను పెంచుతుంది. ముఖ్యంగా మీరు తరచుగా తాగితే. అలాగే ఇది రక్తంలో షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే రాత్రి పూట వైన్ తాగినట్లయితే మీ నిద్రకు అంతరాయం కలిగిస్తుందని గుర్తించుకోండి. అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్: ప్యాక్ చేసిన స్నాక్స్, తీపి తృణధాన్యాలు, ఫాస్ట్ ఫుడ్ లలో అదనపు చక్కెర, కొవ్వులు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి కడుపు సంబంధిత సమస్యలు, వాపునకు కారణమవుతాయి.

ఇది కార్టిసాల్ ను పెంచుతుంది. చక్కెర జోడించబడింది: తీపి ఆహారం తినడం మొదట్లో బాగా అనిపించినా తర్వాత ఇబ్బంది పడవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలలో వేగంగా పెంచుతుంది. దీనివల్ల మీ శరీరం మరింత కార్టిసాల్‌ను విడుదల చేస్తుంది.



## శరీరంలో యూరిక్ యాసిడ్ ఎలా పెరుగుతుంది..

యూరిక్ యాసిడ్ అనేది ఒక రకమైన రసాయన వ్యర్థ ఉత్పత్తి.. శరీరంలో ఉండే ప్యూరిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఇది ఏర్పడుతుంది. ప్యూరిన్ సహజంగా శరీర కణాలలో కనిపిస్తుంది.. కొన్ని ఆహారాలలో కూడా సమృద్ధిగా ఉంటుంది. ప్యూరిన్ విచ్ఛిన్నమైనప్పుడు, శరీరంలో యూరిక్ ఆమ్లం ఏర్పడుతుంది. యూరిక్ యాసిడ్ అనేది ఒక రకమైన రసాయన వ్యర్థ ఉత్పత్తి.. శరీరంలో ఉండే ప్యూరిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఇది ఏర్పడుతుంది. ప్యూరిన్ సహజంగా శరీర కణాలలో కనిపిస్తుంది.. కొన్ని ఆహారాలలో కూడా సమృద్ధిగా ఉంటుంది. ప్యూరిన్ విచ్ఛిన్నమైనప్పుడు, యూరిక్ ఆమ్లం ఏర్పడుతుంది. ఈ ఆమ్లం రక్తంలో కరిగి, మూత్రపిండాల ద్వారా ఫిల్టర్ చేయబడి.. మూత్రంతో బయటకు వస్తుంది. యూరిక్ యాసిడ్ పెరుగుదలను తేలికగా తీసుకోవడం ప్రమాదకరం.. ఎందుకంటే ఇది కేవలం కీళ్లకే పరిమితం కాకుండా మూత్రపిండాలు, గుండె, చర్మం, జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. శరీరంలో ఎక్కువ యూరిక్ యాసిడ్ ఉత్పత్తి అయితే లేదా మూత్రపిండాలు దానిని సరిగ్గా తొలగించలేకపోతే.. అది రక్తంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. పేరుకుపోయిన యూరిక్ యాసిడ్ శరీరంలో స్ఫటికాలుగా మారవచ్చు. ఈ స్ఫటికాలు కీళ్లలో, ముఖ్యంగా కాలి వేళ్లలో పేరుకుపోయి వాపు.. తీవ్రమైన నొప్పిని కలిగిస్తాయి. ఈ పరిస్థితిని ఆర్థరైటిస్ లేదా గౌట్ అంటారు. దీనితో పాటు, యూరిక్ యాసిడ్ ఎక్కువ కాలం ఎక్కువగా ఉంటే, అది మూత్రపిండాల్లో రాళ్లను కూడా ఏర్పరుస్తుంది.. క్రమంగా మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. యూరిక్ యాసిడ్ సాధారణంగా ఉండటం శరీర ఆరోగ్యానికి ముఖ్యం.. దీని కోసం, ఆరోగ్యకరమైన ఆహారం, తగినంత నీరు, క్రమం తప్పకుండా తనిఖీలు అవసరం.. ఇలా యూరిక్ యాసిడ్ ను నియంత్రణలో ఉంచుకుని.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ప్యూరిన్ విచ్ఛిన్నం ద్వారా ఏర్పడే ఉత్పత్తిని యూరిక్ యాసిడ్ అంటారని.. ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరించారు. ఇది ఒక రకమైన వ్యర్థ ఉత్పత్తి.. ఇది సాధారణ పరిస్థితులలో మూత్రపిండాల ద్వారా మూత్రం ద్వారా విసర్జించబడుతుంది. కానీ ప్యూరిన్ స్థాయి చాలా ఎక్కువగా ఉన్నప్పుడు లేదా మూత్రపిండాలు యూరిక్ యాసిడ్‌ను సరిగ్గా ఫిల్టర్ చేయలేనప్పుడు, అది శరీరంలో పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. యూరిక్ యాసిడ్ పెరుగుదల అనేక సమస్యలకు దారితీస్తుంది.

## ఆ వ్యాధులకు తిరుగులేని దివ్యౌషధం..



వంటగదిలో అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలు, మసాలా దినుసులు ఉంటాయి.. కానీ వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర.. నాన్ వెజ్ అయినా.. పప్పు అయినా, కూర అయినా, రైతా అయినా, చట్నీ అయినా.. కొత్తిమీర ఆకులు ప్రతి ఆహారం రుచి.. వాసనను పెంచి అద్భుతంగా మారుస్తాయి.. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా, మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వంటగదిలో అనేక రకాల ఆకుకూరలు, కూరగాయలు, మసాలా దినుసులు ఉంటాయి.. కానీ వాటిలో అత్యంత ప్రత్యేకమైనది కొత్తిమీర.. నాన్ వెజ్ అయినా.. పప్పు అయినా, కూర అయినా, రైతా అయినా, చట్నీ అయినా.. కొత్తిమీర ఆకులు ప్రతి ఆహారం రుచి.. వాసనను పెంచి అద్భుతంగా మారుస్తాయి.. ఈ ఆకులు రుచిని పెంచడమే కాకుండా, మన శరీరానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఇది సాధారణంగా కనిపించే ఒక విషయం కావొచ్చు.. కానీ దానిలో దాగి ఉన్న పోషకాలు మన ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో సహాయపడతాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదంలో కొత్తిమీరను ఔషధంగా కూడా పరిగణిస్తారు. కొత్తిమీరను అనేక సాంప్రదాయ వైద్య వ్యవస్థలలో ఉపయోగిస్తారు. ఆధునిక కాలంలో కూడా దాని ప్రాముఖ్యత తగ్గలేదు. US FDA - యూరప్‌లోని ఆహార భద్రతా సంస్థలు కొత్తిమీరను సురక్షితమైన, ఉపయోగకరమైన ఆహార పదార్థంగా అంగీకరించాయి.. దీనిలోని పోషకాలు ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు.. పలు సమస్యలను నివారించేందుకు సహాయపడతాయని పేర్కొన్నారు. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం.. కొత్తిమీర ఆకులలో అవసరమైన విటమిన్లు, ఖనిజాలు కనిపిస్తాయి. వాటిలో కళ్ళు, చర్మం, ఎముకలకు చాలా ముఖ్యమైన విటమిన్లు A, C, K ఉంటాయి. దీనితో పాటు, ఫోలేట్, కాల్షియం, పొటాషియం, ఇనుము - మెగ్నీషియం వంటి మూలకాలు కూడా ఇందులో కనిపిస్తాయి. ఈ మూలకాలు శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, వ్యాధుల నుండి రక్షించడంలో కూడా సహాయపడతాయి. కొత్తిమీర తినడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో ఈ ఆకులను నమలడం లేదా వాటి నీరు త్రాగడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది.. ప్రేగులను శుభ్రపరుస్తుంది. కొత్తిమీరలోని విటమిన్ సి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీర రోగనిరోధక శక్తి బాగున్నప్పుడు, జలుబు, దగ్గు, ఫ్లూ వంటి కాలానుగుణ వ్యాధులు సులభంగా రావు. కొత్తిమీర ఆకులలో రక్తంలో చక్కెరను సమతుల్యంగా ఉంచే కొన్ని అంశాలు ఉన్నాయని పరిశోధనలో తేలింది. ఇది డయాబెటిస్ రోగులకు ప్రయోజనకరంగా ఉంటుంది. కొత్తిమీరలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు - విటమిన్ ఎ చర్మాన్ని ప్రకాశవంతం చేస్తాయి.. ముఖంపై మొటిమలు, మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి.


## నల్లటి విత్తనాలతో ఆరోగ్య ప్రయోజనాలు



ప్రస్తుత రోజుల్లో చాలా మంది ప్రజలు తమ జుట్టు, కంటి చూపు గురించి ఆందోళన చెందుతూ ఉంటారు. దీని నుండి బయటపడటానికి వివిధ రకాల ప్రయత్నాలు చేస్తుంటారు.. కానీ, ఖరీదైన ఉత్పత్తులు ఏవీ లేకుండా మన వంటింట్లో లభించే ఒక నల్లటి పదార్థం మీ జుట్టు, కంటి సమస్యలను నయం చేస్తుందని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. ఈ నల్లటి విత్తనాలతో అధిక రక్తపోటు, వాపు, నడుం నొప్పి వంటి సమస్యలను సైతం పరిష్కరించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. అధిక రక్తపోటు, వాపు, నడుం నొప్పి వంటి వాటిని నియంత్రించడంలో నల్ల జీలకర్ర సహాయపడుతుంది. దీన్ని సరైన పద్ధతిలో తీసుకుంటే బరువు త్వరగా తగ్గించవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఆకలిని తగ్గించే లక్షణాలు నల్ల జీలకర్రలో పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తీసుకోవడం వల్ల ఆకలి తగ్గుతుంది, తృప్తి పెరుగుతుంది. నల్ల జీలకర్ర, తేనెను గోరు వెచ్చని నీటిలో కలిపి తీసుకుంటే శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. సీజన్‌లో వచ్చే జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా దూరమవుతాయి. నల్ల జీలకర్ర జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. పొట్టలో రసాయనాలు విడుదలయ్యేందుకు సహాయపడుతూ, మలబద్ధకాన్ని నివారిస్తుంది. మెటబాలింజను మెరుగుపర్చడంలో నల్లజీలకర్ర తోడ్పడుతుంది. ఇది కిడ్నీ ఆరోగ్యాన్ని సైతం మెరుగుపరుస్తుంది. కొలెస్ట్రాల్ పెరగనివ్వకుండా నివారిస్తూ, లావు, ఉబ్బసం వంటి సమస్యలను అదుపు చేస్తుంది. నిమ్మరసం,నల్ల జీలకర్ర నూనెను కలిపి రోజుకు రెండు సార్లు మొహానికి అప్లై చేస్తే మొటిమలు తగ్గుతాయి. నల్ల జీలకర్ర నూనె పంటికి సంబంధించిన సమస్యలను, చిగుళ్ళకి సంబంధించిన సమస్యలను, బలహీనమైన పంటి నొప్పిని తగ్గిస్తుంది. వయసు పైబడిన వారిలో మతిమరుపు సమస్య ఎక్కువగా కనిపిస్తుంటుంది. అలాంటి వాళ్లు ఖాళీ కడుపుతో నల్ల జీలకర్రను తీసుకుంటే మెమరీ పవర్ పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. నల్ల జీలకర్ర నూనెని నుదిటి పై మర్ధన చేసుకోవటం వల్ల తలనొప్పి దూరం అవ్వడమే కాకుండా, ప్రశాంతంగా నిద్ర పడుతుంది. నల్ల జీలకర్ర నూనె, తేనె, గోరు వెచ్చని నీటిలో కలిపి రోజు తీసుకుంటే ఆస్థమా ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల జీలకర్ర నూనెలో ఉండే ప్రోటీన్స్, ఫ్యాటీ ఆసిడ్స్ బ్లడ్ సర్క్యులేషన్‌కు ఉపయోగపడుతుంది. కొబ్బరి నూనె, నల్ల జీలకర్ర నూనెను కలిపి తలకు రాసుకుంటే జుట్టు ఒత్తుగా పెరిగి బలంగా యారవుతుంది. అంతేకాదు.. తలలో చుండ్రును కూడా తగ్గిస్తుందని నిపుణులు చెబుతున్నారు. షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తూ టైప్-2 డయాబెటిస్‌ని అదుపు చేస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడంతో పాటు గుండెకి సంబంధించిన సమస్యలను ఇది తగ్గిస్తుంది. కంటి సమస్యలను నివారించి కంటిచూపును మెరుగుపరుస్తుంది. ఆడవాళ్లకు నెలసరి ఇబ్బందులను దూరం చేస్తుంది. పీరియడ్స్ టైంలో వచ్చే కడుపునొప్పిని తగ్గిస్తుంది. నల్ల జీలకర్రలో యాంటీ ఆక్సిడెంట్స్ మెండుగా ఉంటాయి. ఇవి బ్రెస్ట్ కాన్సర్, సెర్వికల్ కాన్సర్, లంగ్ కాన్సర్, పాంక్రియాటిక్ కాన్సర్ లను నివారిస్తాయి.

## నోటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తే

### ఏం జరుగుతుందో తెలుసా..?



నోటి ఆరోగ్యం గురించి చాలా మంది నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఆరోగ్యకరమైన జీవనశైలికి ఇది మొదటి మెట్టు. నోటి శుభ్రత కేవలం దంతాల రక్షణకే కాకుండా.. పేగుల ఆరోగ్యానికి కూడా కీలకం. సరైన దంత సంరక్షణ అలవాట్లు పాటించడం ద్వారా మన జీర్ణక్రియను, రోగనిరోధక శక్తిని మెరుగుపర్చుకోవచ్చు. చాలా మంది గట్ హెల్త్ గురించి మాట్లాడేటప్పుడు ప్రొబయోటిక్స్, ఫైబర్, ఫర్మెంటెడ్ ఫుడ్స్ వంటి వాటిపై దృష్టి పెడతారు. కానీ జీర్ణక్రియ మన నోటిలోనే మొదలవుతుంది అన్న విషయం చాలా మందికి గుర్తుండదు. మన నోరు కేవలం ఆహారం ప్రవేశించే ద్వారం కాదు.. ఇది జీర్ణవ్యవస్థకు, రోగనిరోధక శక్తికి మొదటి రక్షణ గోడ లాంటిది. నోటి శుభ్రతను నిర్లక్ష్యం చేస్తే.. దాని ప్రభావం నేరుగా మన పేగుల ఆరోగ్యం మీద కనిపిస్తుంది. నోటిలో ఏర్పడే హానికర బ్యాక్టీరియా కేవలం దంతాలను పాడుచేయడం మాత్రమే కాదు.. అవి లోపలికి ప్రయాణించి పేగుల మైక్రోబయోమ్ ను అసమతులితంగా మార్చగలవు. నోటి లోపల పెరిగే చెడు బ్యాక్టీరియా.. రక్తప్రవాహంలోకి చేరినప్పుడు శరీరమంతటా దెబ్బతీసే ఇన్ఫ్లమేషన్ కు కారణమవుతుంది. ముఖ్యంగా గట్ లో ఈ ఇన్ఫ్లమేషన్ పెరిగితే.. జీర్ణక్రియలో గందరగోళం ఏర్పడుతుంది. అంతేకాకుండా నోటిలో నొప్పి లేదా ఇన్ఫెక్షన్ వల్ల తినే ఆహారం సరిగ్గా నమలకపోవడం వల్ల.. కడుపు జీర్ణానికి ఆహారం పూర్తిగా సిద్ధంగా ఉండదు. దీని వల్ల జీర్ణక్రియ నెమ్మదిగా మారుతుంది. తద్వారా శరీరం అవసరమైన పోషకాలను పూర్తిగా గ్రహించలేకపోతుంది. పేగులు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారపు అలవాట్లతో పాటు నోటి శుభ్రత కూడా అవసరం. ఈ చిన్న చిన్న మార్పులు దీర్ఘకాల ఆరోగ్యాన్ని నిర్ధారించగలవు. సహజ మూలికలతో తయారైన దంత సంరక్షణ ఉత్పత్తులు ఉపయోగించండి. నిమ్మ, త్రిఫల, మిస్వాక్ వంటి మూలికలు బ్యాక్టీరియా వ్యతిరేక లక్షణాలు కలిగి ఉండి దంతాల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. భోజనం తర్వాత నోరు పుక్కిలించడం అలవాటు చేసుకోండి. ఆహారపు అవశేషాలు తొలగిపోవడమే కాకుండా.. నోటిలో సహజ బ్యాక్టీరియా సమతుల్యతను నిలబెట్టడానికి ఇది సహాయపడుతుంది. తగినంత నీళ్లు తాగడం మర్చిపోవద్దు. లాలాజల ఉత్పత్తి పెరిగి నోరు సహజంగా శుభ్రంగా ఉండేలా చేస్తుంది. ఇది ఆహారాన్ని విడగొట్టడంలోను ఉపకరిస్తుంది. ఫైబర్ పుష్కలంగా ఉన్న పండ్లు, కూరగాయలు తినడం. యాపిల్, క్యారెట్, ఆకుకూరలు వంటి పదార్థాలు నోటి ఆరోగ్యాన్ని రక్షించడంతో పాటు జీర్ణవ్యవస్థకు మద్దతిస్తాయి. తీపి ప్రాసెస్డ్ ఆహారాన్ని తగ్గించండి. చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలు నోటిలో చెడు బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదపడతాయి. ఇది నోరు, గట్ రెండింటినీ దెబ్బతీయగలదు.

## ఈ ఆహారాలు చాలు.. సమస్యకి ఫుల్‌స్టాప్..



ప్రస్తుత కాలంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరం బలహీనతకు గురవుతుంది. బలహీనత వల్ల ఏ పని కూడా సక్రమంగా చేయలేం ఏకాగ్రత పూర్తిగా దెబ్బ తింటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తేలికగా జీర్ణమయ్యేవి, శరీరానికి శక్తి లభించే వాటిని ఎప్పుడూ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుత కాలంలో సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల శరీరం బలహీనతకు గురవుతుంది. బలహీనత వల్ల ఏ పని కూడా సక్రమంగా చేయలేం ఏకాగ్రత పూర్తిగా దెబ్బ తింటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తేలికగా జీర్ణమయ్యేవి, శరీరానికి శక్తి లభించే వాటిని ఎప్పుడూ తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో బలహీనతకు కారణం: విటమిన్ బి12 లేకపోవడం వల్ల శరీరంలో బలహీనత ఏర్పడుతుంది. డిప్రెషన్, ఆందోళన కూడా శరీరాన్ని బలహీనం చేస్తాయి. ఇది ఏదో ఒక రకమైన వ్యాధి వల్ల కూడా ఇలా జరుగుతుంది. శరీరంలో బలహీనత ఉంటే ఆహారంలో వీటిని జోడించండి.. పచ్చి కూరగాయలు తినడం వల్ల ఎన్నో ప్రయోజనాలు. ఫైబర్ కూరగాయలలో లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. దీంతో పొట్ట త్వరగా నిండడంతో పాటు ఆకలిని ఎక్కువసేపు అదుపులో ఉంచుతుంది. బరువు తగ్గుతుంది. ఊబకాయం పెరగదు. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి కూరగాయలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. లీన్ ప్రొటీన్ తీసుకోండి: శరీర బలహీనతను తొలగించడానికి లీన్ ప్రొటీన్లు అధికంగా ఉండే వాటిని తీసుకోవాలి. దీని కోసం ఆహారంలో సముద్రపు (చేపలను) ఆహారాలను, మాంసం, గుడ్లు వంటి వాటిని చేర్చుకోవచ్చు. ఇంకా ఆకుకూరలు, పెరుగు, కాయధాన్యాలను తీసుకోవచ్చు. లీన్ ప్రోటీన్ గుండెకు చాలా మంచిది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నట్స్, తృణ ధాన్యాలు తినండి: శరీరంలో బలహీనత ఉన్నప్పుడు నట్స్, తృణ ధాన్యాలు తినవచ్చు. ఎందుకంటే వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. దీని కారణంగా అవి సులభంగా జీర్ణమవుతాయి. మరోవైపు ప్రతిరోజూ నట్స్, తృణ ధాన్యాలును తీసుకుంటే మీ బలహీనత, అలసట తొలగిపోతుంది.

# సినిమా



## దీర్ఘాయుష్మాన్ భవ.. రిలీజ్ డేట్ ఫిక్స్

కార్తీక్‌రాజు, నోయల్ ,మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం "దీర్ఘాయుష్మాన్ భవ". ఈ సినిమాకు ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా విడుదలకు సిద్దమైంది. ఈ చిత్రం ట్రైలర్, పాటలను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె.ఎల్.దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ..'కొత్త నిర్మాతలకు చిత్ర పరిశ్రమ ఎల్లప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుంది. అయితే కొత్త నిర్మాతలు చిత్ర పరిశ్రమ మీద కనీసం ఒక ఏడాది పాటు అవగాహన పెంచుకుని వస్తే బాగుంటుంది. దీనికి సంబంధించి ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, ఛాంబర్ తరపున మేము ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ ఇస్తూనే ఉన్నాం. పెద్ద, చిన్న సినిమాల సమస్యలు, సాధ్యాసాధ్యాల గురించి ఛాంబర్‌లో చర్చించబోతున్నాం. ఇక ఈ సినిమా విషయానికి వస్తే, మంచి అభిరుచితో, మంచి కాంబినేషన్ ఆర్టిస్టులతో ఈ సినిమా తీసినట్లు అనిపిస్తోంది. తప్పకుండా ఈ చిత్రం ప్రేక్షకులను అలరిస్తుందని ఆశిస్తున్నా" అని అన్నారు. నిర్మాత నట్టి కుమార్ మాట్లాడుతూ.. "చిన్న సినిమాల సమస్యలను తీర్చేందుకు ఇటు పరిశ్రమ, అటు రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకోవాలి. మల్టీ ఫ్లెక్స్‌ల్లో పేదవాడు సినిమా చూసే విధంగా ఆక్యుపెన్సీలో 20 శాతం టిక్కెట్ రేట్లను 75 రూపాయలుగా నిర్ణయించాలి. ఫామిలీ అంతా కూర్చుని హాయిగా చూసుకునేలా ఈ చిత్రం ఉంటుంది" అని అన్నారు. చిత్ర దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ.. "ఫ్యామిలీ ప్యాక్ చిత్రమిది. అందరినీ ఆహ్లాదపరిచే కామెడీ, ఉంది. సోసియో ఫాంటసీగా దీనిని మలిచాం" అని తెలిపారు. ఈ చిత్రంలో ఆమని, కాశీ విశ్వనాథ్, పృథ్వీరాజ్, సత్యం రాజేష్, గెటప్ శ్రీను , తాగుబోతు రమేష్, జె మిని సురేష్, నోయల్, గుండు సుదర్శన్ కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి వినోద్ సంగీతమందించారు. ఈ చిత్రం ఈనెల 11న థియేటర్లల్లో విడుదల కానుందని మేకర్స్ ప్రకటించారు.

## 'కుబేర'... ఇదే టాప్



ఈ రోజుల్లో కొత్త సినిమాల జోరంతా వీకెండ్ వరకే. పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సినిమాలు కూడా వారాంతం తర్వాత డల్ అయిపోతుంటాయి. ఇంకో వీకెండ్ వచ్చేసరికి మళ్లీ కొత్త సినిమాలు వస్తాయి. అవి లీడ్ తీసుకుంటాయి. ముందు వారం వచ్చిన సినిమా చల్లబడిపోతుంటుంది. ఐతే ఈ వీకెండ్లో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. కొత్త సినిమాకు ఆక్యుపెన్సీలు అంతంతమాత్రంగా ఉన్నాయి. గత వారం వచ్చిన సినిమాకు కూడా స్పందన గొప్పగా లేదు. కానీ రెండు వారాల ముందు రిలీజైన సినిమానే లీడ్ తీసుకుంటుండడం విశేషం. ఆ చిత్రమే.. కుబేర. ఈ సినిమా రిలీజై రెండు వారాలు దాటినా.. బాక్సాఫీస్ దగ్గర ఇంకా స్ట్రాంగ్‌గా సాగుతోంది. వీక్ డేస్‌లో ఆక్యుపెన్సీలు పెద్దగా లేవు కానీ.. వీకెండ్ వచ్చేసరికి ధనుష్-నాగ్‌ల సినిమా ,రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ సిటీస్‌లో మంచి ఆక్యుపెన్సీలతో నడుస్తోంది. ముఖ్యంగా మల్టీప్లెక్సుల్లో ఈ సినిమాకు స్పందన బాగుంది. ఈ వీకెండ్లో రిలీజైన 'తమ్ముడు' సినిమాకు పూర్తిగా నెగెటివ్ టాక్ తెచ్చుకోవడంతో తొలి రోజు నుంచే డల్లుగా నడుస్తోంది. శని, ఆదివారాల్లో వసూళ్లు ఆశాజనకంగా లేవు. సినిమా రిజల్ట్ ఏంటో అర్థమైపోయాక నిర్మాత దిల్ రాజు దీన్ని పుష్ చేయడానికి ప్రయత్నించట్లేదు. ఇక గత వారం రిలీజైన 'కన్నప్ప' తొలి వీకెండ్ తర్వాత బాగా డౌన్ అయిపోయింది. మళ్లీ ఆ సినిమా పుంజుకోలేదు. వీకెండ్ వచ్చాక కూడా 'కన్నప్ప' ఆక్యుపెన్సీల్లో పెద్దగా మార్పు కనిపించలేదు. ఈ రెండు చిత్రాలనూ వెనక్కి నెట్టి పాత చిత్రమైన 'కుబేర' లీడ్ తీసుకోవడం విశేషమే. ఐతే తమిళంలో మాత్రం 'కుబేర' తొలి వీకెండ్ తర్వాత వాషౌట్ అయిపోయింది. అక్కడ డిజాస్టర్ అయిన సినిమా.. తెలుగులో మాత్రం సూపర్ హిట్ రేంజిని అందుకుంది.



## రామాయణ' కోసం వారిద్దరికి భారీ రెమ్యునరేషన్

బాలీవుడ్‌లో అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ' దంగల్ మూవీ దర్శకుడు నితీశ్ తివారీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రాముడిగా బాలీవుడ్ హీరో రణ్‌బీర్ కపూర్ నటిస్తుండగా.. సీతగా సాయిపల్లవి కనిపించనున్నారు. అయితే, వారిద్దరి రెమ్యునరేషన్ గురించి పలు వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. రెండు భాగాలుగా రానున్న ఈ చిత్రం.. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగం విడుదల కానున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. రామాయణ చిత్రం రెండు భాగాలు కలిపి సుమారు రూ. 1600 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కనుందని సమాచారం. విజువల్ వండర్‌గా రానున్న ఈ మూవీని రాకింగ్ స్టార్ యశ్ నిర్మాణ సంస్థ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్, అలాగే నమిత్ మల్హోత్రా నిర్మాణ సంస్థ ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ సంయుక్తంగా కలిసి ఈ మూవీని నిర్మిస్తున్నాయి. దేశంలోనే అత్యంత ఖరీదైన సినిమాగా 'రామాయణ' చరిత్ర సృష్టించింది. అయితే, ఈ సినిమాలో రాముడిగా నటిస్తున్న రణ్‌బీర్ కపూర్ రూ. 150 కోట్లు రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. రెండు భాగాలకు కలిపి ఈ మెత్తం తీసుకుంటున్నారని టాక్. సీతగా నటిస్తున్న సాయి పల్లవి రూ. 15 కోట్ల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీలో ఒక వార్త వైరల్ అవుతుంది. రామాయణ సినిమా లో లంకాధిపతి రావణుడి పాత్రలో 'కేజీఎఫ్' ఫేమ్ యశ్ కనిపించనున్నారు. రవి దూబే (లక్ష్మణుడు), సన్నీ డియోల్ (ఆంజనేయుడు)గా కనిపించను న్నారు. వీరితో పాటు వివేక్ ఒబెరాయ్, రకుల్ ప్రీత్ సింగ్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, అరుణ్ గోవిల్, షీబా చద్దా వంటి సూపర్‌స్టార్స్ ఈ మూవీ కోసం పనిచేస్తున్నారు. ఓ



## ఈ వారంలో చిన్న చిత్రాలదే హవా..

### ఓటీటీ, థియేటర్‌లో సందడి చేయనున్న సినిమాలేంటి?

జులై రెండో వారంలో పెద్ద సినిమాలేవి విడుదల కాకపోతుండడంతో చిన్న సినిమాలు క్యూట్ కట్టాయి. ముందుగా ఈ వారం అందరి దృష్టిని ఆకర్షించిన చిత్రం ఆర్కే నాయుడు ది 100. 'మొగలిరేకులు' ఫేం సాగర్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జులై 11న ప్రేక్షకుల ముందుకు రానుంది.ఇక ఈ సినిమాకి పోటీగా యంగ్ హీరో సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ డ్రామా ఓ భామ అయ్యో రామా చిత్రం కూడా జులై 11న థియేటర్స్‌లో సందడి చేయనుంది. ఇక గీతానంద్, మిత్రా శర్మ జంటగా నటించిన లేటెస్ట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ వర్జిన్ బాయ్స్ కూడా ఈ నెల 11న సినిమా థియేటర్లలో రిలీజ్ కానుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరూ ఇష్టపడే 'సూపర్ మ్యాన్' మూవీ ఈ నెల 11న ఇంగ్లీష్‌తో పాటు భారతీయ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలానే పుల్కిత్ దర్శకత్వంలో రాజ్ కుమార్ రావ్ ప్రధాన పాత్రలో నటించిన గ్యాంగ్ స్టర్ డ్రామా మాలిక్ చిత్రం కూడా ఈ నెల 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఓటీటీల్లోకి వచ్చే మూవీస్/వెబ్ సిరీస్‌లు విషయానికి వస్తే.. జులై 8 – మూన్ వాక్ (మలయాళం మూవీ – జియో హాట్ స్టార్), కరాటే కిడ్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), ది పొనీషియన్ స్కీమ్ (ప్రైమ్ వీడియో), ది అన్ హౌలీ ట్రినిటీ (అమెజాన్ ప్రైమ్ వీడియో), వాచ్ ది స్కైస్ (అమెజాన్ ప్రైమ్ వీడియో), భైరవం ( జీ5 తెలుగు), జులై 9 –బల్లార్డ్ (ఇంగ్లీష్ సిరీస్ – ప్రైమ్ వీడియో), రిఫార్మ్‌డ్ (జియో హాట్ స్టార్), అండర్ ఏ డార్క్ సన్ (వెబ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), జియామ్ (నెట్ ఫ్లిక్స్) లో స్ట్రీమ్ కానున్నాయి. జులై 10 – 7 బియర్స్ (యానిమేటెడ్ సిరీస్ – నెట్ ఫ్లిక్స్), బ్రిక్ (నెట్ ఫ్లిక్స్), ఏ బ్రదర్ అండ్ సెవెన్ సిబ్లింగ్స్ (నెట్ ఫ్లిక్స్), జులై 11 – నరివెట్ట (సోనీ లివ్), ఆప్ జైసా కోయి (నెట్ ఫ్లిక్స్), కలియుగం (సన్ నెక్స్ట్), మిస్టర్ అండ్ మిస్ బ్యాచిలర్ (మనోరమ మ్యాక్స్), కర్కి (సన్ నెక్స్ట్), మిస్టర్ రాణి (లయన్స్ గేట్ ప్లే), స్పెషల్ ఓపీఎస్ (జియో హాట్ స్టార్), ఏ మోస్ట్ కాప్స్ (నెట్ ఫ్లిక్స్), ఫోర్ ఇయర్స్ లేటర్ (లయన్స్ గేట్ ప్లే), మేడ్ యాజ్ డెస్టినేషన్ వెడ్డింగ్ (నెట్ ఫ్లిక్స్), ది రియల్ హౌస్ వైవ్స్ ఆఫ్ ఆరెంజ్ కంట్రీ సీజన్ 9 (జియో హాట్ స్టార్), డ్రాప్ (ప్రైమ్ వీడియో), నోబు (ప్రైమ్ వీడియో), పేవ్‌మెంట్స్ , సావరిన్ (ప్రైమ్ వీడియో), జులై 13 – బ్యూరీడ్ ఇన్ ద బ్యాక్ యార్డ్ సీజన్ 6 (జియో హాట్ స్టార్) చిత్రాలు స్ట్రీమ్ కానున్నాయి.

## ఆ క్రికెటర్‌తో అనవసరంగా డేటింగ్ చేసా..



టాలీవుడ్ లో ఈ అమ్మడు ఓ హాట్ బ్యూటీ. తన అందంతో ఎంతో మంది కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చింది. హీరోయిన్ గా రాణిస్తూనే స్పెషల్ సాంగ్స్ తో అదరగొట్టింది. నిజానికి హీరోయిన్ గా కంటే స్పెషల్ సాంగ్స్ తోనే ఎక్కువ పాపులర్ అయ్యింది ఈ వయ్యారి భామ. కెరీర్ బిగినింగ్ లో ఈ చిన్నది పలు యాడ్స్ చేసి ప్రేక్షకులను మెప్పించింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ బ్యూటీ ఇప్పుడు గ్లామర్ పాత్రలకే పరిమితం అయ్యింది ఈ చిన్నది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? స్టార్ హీరోలతో స్టెప్పులేసింది.. అలాగే స్టార్ క్రికెటర్స్ తో ఎఫైర్స్ పెట్టుకుంది ఈ భామ. తాజాగా ఆమె స్టార్ క్రికెటర్ గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇంతకూ ఆ భామ ఎవరంటే.. రాయ్ లక్ష్మి 2005లో తమిళ చిత్రం "కర్క కసదర"తో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది కన్నడ చిత్రం "వాల్మీకి" లో శివ రాజ్‌కుమార్ సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో "కంచనమాల కేబుల్ టీవీ" (2005), "నీలి మేఘం" (2012), "బలుపు" (2013) వంటి చిత్రాలలో నటించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ అదరగొట్టింది. పవన్ కళ్యాణ్, చిరంజీవి, బాలకృష్ణలాంటి స్టార్ హీరోలతో స్టెప్పులేసింది. ప్రస్తుతం ఈ బ్యూటీ సినిమాల స్పీడ్ తగ్గించింది. నటి రాయ్ లక్ష్మీ మహేంద్ర సింగ్ ధోనితో తనకు గతంలో ఉన్న రిలేషన్‌షిప్ గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. రాయ్ లక్ష్మీ ధోనితో తన సంబంధాన్ని "ఒక మచ్చ" గా అభివర్ణించింది. భవిష్యత్తులో తన పిల్లలు ఈ విషయం గురించి ప్రశ్నిస్తే తాను ఎలా సమాధానం చెప్పాలోనని ఆందోళన వ్యక్తం చేసింది. అలాగే గతంలో ధోనితో తనకు సంబంధం ఉందని వచ్చిన వార్తలను తాజాగా తవ్వి తీస్తున్నారని, ఇంటర్నెట్‌లో ఈ విషయాలు ఇప్పటికీ వైరల్ అవుతున్నాయని రాయ్ లక్ష్మీ అసహనం వ్యక్తం చేసింది. ఈ పిచ్చి ప్రచారాన్ని దూరం పెట్టాలని కోరింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

# ఏపీ సుభిక్షం కావాలన్నదే తమ ధ్యేయం

-మొదటిపేజీ తరువాయి

దేవాలయాల వంటివని అభివర్ణించారు. నీళ్లు ఇస్తే రైతులు బంగారం పండిస్తారన్నారు. సాగు బాగుండాలంటే నీళ్లు ఉండాలని చెప్పారు.

**టీడీపీ హయాంలోనే..**

సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఒక్క రాయలసీమలోనే రూ.12,500 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రూ. 2 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని గుర్తు చేశారు. రాయలసీమలో అన్ని ప్రాజెక్టుల నిర్మాణం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే జరిగాయని సీఎం చంద్రబాబు వివరించారు.

**అదే లక్ష్యం..**

తెలుగు రాష్ట్రాలు బాగుండాలన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రపంచంలోనే నెంబర్ వన్‌గా తెలుగు జాతి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ఒక పెద్ద వరం అని అభివర్ణించారు. గోదావరిలో 2 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోతున్నాయన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం ఉండదని చెప్పారు. పోలవరం పూర్తయితే తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. సముద్రంలోకి వృథాగా పోతున్న గోదావరి నీటినే వినియోగిస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు.

**బనకచర్ల వరకు నీరు వస్తే..**

ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఇండస్ట్రియల్ హబ్‌గా మారబోతోందని స్పష్టం చేశారు.



శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, శ్రీకాళహస్తి, కాణిపాకం, అహోబిలం, పుట్టపర్తి, కడప దర్గా.. తదితర ప్రదేశాలు మనకు పవిత్రమైన ఆస్తులని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. పోలవరం నుంచి బనకచర్లకు నీరు రావాలన్నారు. గోదావరి నీరు.. బనకచర్ల వరకు వస్తే కరవు అనే మాటే ఉండదని ఆయన పేర్కొన్నారు.

**ఏపీని విధ్వంసం వైపు నుంచి..**

ఏపీని విధ్వంసం నుంచి వికాసం వైపు తీసుకెళ్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీల అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. సంపద సృష్టిస్తాం.. అభివృద్ధి చేస్తాం.. ఆదాయం పెంచుతామన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు అని చెప్పారు. వైసీపీ హయాంలో పెన్షన్లు రూ.2 వేల నుంచి రూ. 3 వేలు పెంచేందుకు ఐదేళ్లు పట్టిందని.. కానీ కూటమి అధికారంలోకి రాగానే ఆ పెన్షన్లు రూ.4 వేలు చేశామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

**మరో 75 అన్నా క్యాంటీన్లు..**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 203 అన్న క్యాంటీన్లు ప్రారంభించామని.. మరో 75 క్యాంటీన్లు ప్రారంభిస్తామని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం అమలు చేశామన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని వివరించారు.

**15 నుంచి మహిళలకు..**

ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్థన్‌రెడ్డితోపాటు ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, అఖిల ప్రియ, ఎంపీ బైరెడ్డి శబరి పాల్గొన్నారు.

# ఇండోసోల్ ప్రాజెక్టు.. అప్పుడు అలా... ఇప్పుడు ఇలా

**నెల్లూరు :** వేలాది మంది రైతులు.. గొంతెత్తి అరుస్తున్నారు.. రోడ్డెక్కి నినదిస్తున్నారు? దీనంగా మొరపెట్టుకుంటున్నారు.. అయినా ఏలిన వారు స్పందించడం లేదు. దక్షిణ కోస్తా ప్రాంతంలో ఇండోసోల్ సంస్థ ఏర్పాటు చేస్తున్న ఓ సోలార్ కంపెనీకి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం ఇది. తమ పొలాలు పోతున్నాయని.. రైతులు రగిలిపోతుంటే.. ప్రభుత్వం సెలెంట్.. ప్రభుత్వాధినే?తా సైలంట్.. అధికార పార్టీ సెలంట్.. మిత్రపక్షాలు సెలంట్.. ప్రతిపక్షాలూ.. సైలంట్.. టోటల్‌గా ఓ నిశ్శబ్దమే రాజ్యమేలుతోంది..నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలంలోని కరేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఓ 15 గ్రామాల పరిధిలో షుమారు 4500 ఎకరాల్లో భూసేకరణకు జూన్ 22న నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ భూమి సేకరణ ఎందుకంటే..ఇండోసాల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఆ సంస్థ ఈ ప్రాంతంలో సోలార్ పీవీ మాడ్యూల్స్ తయారు చేస్తుంది. ఇది దేశంలోనే అతిపెద్ద, ఇంటిగ్రేటెడ్ సోలార్ ప్యానల్స్ తయారీ ప్లాంట్ అని చెబుతున్నారు. 8,000 ఎకరాల్లో 5ఉచి చొప్పున మొత్తం రెండు దశల్లో 10ఉచి సామర్థ్యంతో దీనిని నిర్మించనున్నారు. పరిశ్రమలో సోలార్ సెల్స్, వాఫర్స్, పాలిసిలికాన్, గ్లాస్ ప్యానెల్స్ తయారీతో పాటు అనుబంధ పరిశ్రమలు, టౌన్‌షిప్, ఇతర మౌలిక వసతులు కూడా ఉంటాయి. మొత్తం రూ. 25,000 కోట్ల పెట్టుబడితో 23,000 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించే అవకాశం ఉందని కంపెనీ చెబుతోంది.అంతపెద్ద పెట్టుబడితో.. ఇంత పెద్ద పరిశ్రమ వస్తుంటే సంతోషించాలి కానీ... మరి వివాదం ఎందుకు..?ఎందుకంటే. పచ్చని పొలాలతో.. పకృతి రమణీయంగా ఉన్న ఈ ప్రాంతాన్ని పరిశ్రమ కోసం ఎంపికచేయడమే సమస్య..! ఇక్కడ ఉన్న భూమిని తీసుకుని పరిశ్రమకు ఇవ్వడానికి రైతులు ఒప్పుకోవడం లేదు. తమ భూమిని ఇవ్వం అని తెగేసి చెబుతున్నారు. ఎక్కడ పరిశ్రమ ఏర్పాటు అయినా రైతుల నుంచి అభ్యంతరాలు తప్పవు. కాకపోతే.. పంటలు సరిగ్గా పండని బంజరు ప్రాంతాలు, నీటి సౌకర్యం తక్కువ ఉన్న పొలాలను.. వీటికోసం ఎంపిక చేస్తారు. వ్యవసాయం కంటే.. అక్కడ ఉపాధి అవసరం ఎక్కువ ఉన్న భూములు తీసుకుంటారు. కానీ ఇలాంటి సారవంతమైన భూములను తీసుకుంటామనడంతో గొడవ మొదలైంది. రైతులు తమ జీవనాధారం కోల్పోతామని, ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తున్నారు. జూన్ 29 న వీళ్లు జాతీయ రహదారిని దిగ్భందించారు. గ్రామసభల్లో తమ భూములు ఇవ్వమని చెప్పేశారు.మరి ఇంత జరుగుతుంటే.. సంబంధిత మంత్రి? గొట్టిపాటి రవికుమార్ మాట్లాడలేదు. ? ఒకప్పుడు ఈ ప్రాంతం ప్రకాశం జిల్లాలోనే ఉండేది ఆయన ఆ జిల్లా మంత్రి కూడా..! డిపార్ట్‌మెంట్ నుంచి మాట్లాడటం లేదు. చిన్న విషయానికి కూడా స్పందించే సీఎం చంద్రబాబు నోరెత్తడం లేదు.. ఆ పార్టీ నేతలు అధికారికంగా స్పందించడం లేదు. ఆ పార్టీ భవిష్యత్ అని చెప్పే నారా లోకేష్ నో రెస్పాన్స్? అన్యాయం జరిగితే నినదిస్తా అని చెప్పే కూటమి మిత్రుడు పవన్ కల్యాణ్ పత్తాలేరు.. బీజేపీ నోరెత్తడం లేదు. ఇలా మొత్తం సర్కారు వారి సైలెన్స్ లా పరిస్థితి ఉంది.ఈ విషయంలో ప్రభుత్వం కు మేలు చేయడానికి ప్రయత్నాలు చేస్తోందని అందరూ అనుకునేలా వాళ్ల వ్యవహారశైలి ఉంది. కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకోవడానికి ప్రధాన కారణం.. ఈ ప్రాజెక్టును అధికారంలోకి రాకముందు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎలక్షన్‌కు ముందు ఆ పార్టీకి వాయిస్ గా ఉన్న లోకేష్ తన పాదయాత్రలో ఇండోసోల్‌ను కంపెనీ అన్నారు. మరి అప్పటి ఫేక్ కంపెనీ రెండేళ్లలో కంపెనీ అయిపోయిందా అని జనం ప్రశ్నిస్తున్నారు. ఒకసారి లోకేష్ అప్పుడు ఏం చెప్పారో చూడండి..కనీసం లక్ష రూపాయల కేపిటల్ లేనటువంటి.. కంపెనీ 72వేల కోట్ల పెట్టుబడులు పెడుతందా అన్నది ఆయన ప్రశ్న. మరి ఈ రెండేళ్లలో పెట్టుబడులు ఎక్కడ నుంచి తెచ్చింది ఇండో సోల్ సంస్థ షిరిడిసాయి ఎలక్ట్రికల్స్ కు చెందిన సబ్సిడరీ కంపెనీ.. ఈ సంస్థకు కిందటి జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం ఆయాచిత లబ్ధి చేకూర్చిందని తెలుగుదేశం పదే పదే ఆరోపించింది. ట్రాన్స్ ఫార్మర్లలో దోపిడీ చేసిందన్నారు. స్మార్ట్ మీటర్లతో దోచుకున్నారు అని చెప్పారు. అసలు ఆ కంపెనీలో జగన్ బినామీ అని కూడా చెప్పారు. మరి అలాంటి కంపెనీపై అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది.. ఎందుకు విచారణ జరిపించడం లేదు. అది చేయకపోగా.. ఇలా భూములను ఎందుకు కట్టబెడుతున్నారు.. పరిశ్రమలు రావడం అవసరమే కానీ.. నిజంగా దానికి అంత భూమి ఎందుకు.. కిందటి ప్రభుత్వం 5వేలు ఎకరాలు ప్రతిపాదిస్తే ఇప్పుడు 8వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారు...?అంత పెట్టుబడిని ఎక్కడ నుంచి తీసుకొస్తుంది.. వీటికి దేనికీ సమాధానాలు లేవుసహజంగా అధికారపక్షం వైపు తప్పు ఉంటే ప్రతిపక్షం రాజకీయ లబ్ధి కోసమైనా దానిని టేకప్ చేస్తుంది. కానీ ఇక్కడ కరేడు వాసులది దీనస్థితి.. తెలుగుదేశం ప్రభుత్వం, పార్టీ అధికారికంగా స్పందించకపోయినా.. ఆ పార్టీ లోకల్ నాయకత్వం, సానుభూతి పరులు వాళ్లకి మద్దతు తెలుపుతున్నారు. కానీ దీనిపై స్పందించాల్సిన మాత్రం పూర్తి సైలంట్. కొంతమంది రౌడీషీటర్లను కొడితేనే పనిగట్టుకుని వెళ్లి పరామర్శించి వచ్చిన జగన్ మోహనరెడ్డికి కనీసం దీనిపై స్పందించడం లేదన్నది వాళ్ల ఆవేదన. ఈ ప్రాజెక్టు యాజమాన్యానికి వైసీపీకి సంబంధాలున్నాయన్న మాట నిజం అనుకోనేలా ఉంది ఆయన స్పందన.కూటమిలో భాగస్వామిగా ఉన్న పవన్ కల్యాణ్ కొన్ని సందర్భాల్లో నేరుగా వెళ్లి మాట్లాడారు.

# వన్ టైమ్ ఎమ్మెల్యేపై జరాభద్రం

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఎవరినీ స్పేర్ చేసే పరిస్థితుల్లో లేరు. గత ఎన్నికల్లోనే సీనియర్ నేతలను పక్కన పెట్టారు. అలాంటిది ఏమాత్రం అలక్ష్యం ప్రదర్శించినా, పనితీరులో వెనకబడినా ఏ మాత్రం ఉపేక్షించరు. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేలు అర్థమయింది. ఇప్పుడు గెలిచిన ఎమ్మెల్యేల్లో దాదాపు 90 శాతం మంది సొంత బలంతో గెలిచిన వారు కాదు. కేవలం టీడీపీ గుర్తు, కూటమి పార్టీల కలయిక వల్లనే ఒక్కసారిగా హైప్ క్రియేట్ అయి గత ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా స్ట్రయిక్ రేటు వచ్చింది. చంద్రబాబు నాయుడులో కూడా ఆత్మవిశ్వాసం పెరిగింది. మరోసారి జగన్ ను రానిచ్చేది లేదని చంద్రబాబు పదే పదే చెబుతుండటానికి కారణం కూడా అదే.2029 ఎన్నికల నాటికి ఇక నియోజకవర్గంలో వెనకబడిన ఎమ్మెల్యేలకు టిక్కెట్ ఉండదు. ఆయనకు కార్యకర్తలు ముఖ్యమని పదే పదే చెబుతున్నారు. ఎమ్మెల్యేల పనితీరును నెలవారీ సమీక్షలు చేస్తానని, అనుకున్న లక్ష్యాలను నెరవేరిస్తేనే తిరిగి టిక్కెట్ అని, లేకుంటే వన్ టైమ్ ఎమ్మెల్యేలుగానే మిగిలిపోతారని ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. తనకు పార్టీ ముఖ్యం. తిరిగి గెలవడమ లక్ష్యం. అంతే కాని కొత్త ముఖాలు అస్సలు ప్రధానం కాదు. ఈ విషయం ఎమ్మెల్యేలకు కూడా తెలియంది కాదు. వార్నింగ్ లు ప్రస్తుతం సుతిమెత్తంగానే హెచ్చరిస్తున్నా అవి రేపు టిక్కెట్ల కేటాయింపు సమయంలో కౌంట్ అవుతాయన్నది అందరూ అంగీకరిస్తున్న మాట.2024 ఎన్నికల్లో సీనియర్ నేతలను చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టారు. దేవినేని ఉమ వంటి వారికి కూడా టిక్కెట్ లేదు. పొత్తులో భాగంగా అనేక మంది నేతలు టిక్కెట్లు కోల్పోయారు. ఇక ఒక కుటుంబానికి ఒక టిక్కెట్ అన్నది ఖచ్చితంగా అమలు చేశారు. జేసీ, కోట్ల వంటి కుటుంబాలను కూడా కేర్ చేయలేదు. కేవలం ఒక టిక్కెట్ ను మాత్రమే ఇచ్చి దానితో సంతృప్తి పడమన్నారు. అంటే మొన్నటి ఎన్నికల్లోనే చంద్రబాబు ఎఫెన్స్ లో వెళ్లినప్పుడు ఇక వచ్చే ఎన్నికల్లో ఇంకెంత స్పీడ్ గా ఉంటారో



వేరే చెప్పాల్సిన పనిలేదు. గెలుపు గుర్రాలకే టిక్కెట్లు కేటాయిస్తారన్నది వాస్తవం. అది కూడా అన్నీ లెక్కలు వేసుకుని మరీ బరిలోకిదింపుతారు. అందులో ఏమాత్రం సందేహం లేదు.ఇది వరకటి టీడీపీ కాదు. ఇప్పుడు చంద్రబాబుకు తోడుగా లోకేశ్ ఉన్నారు. ఇద్దరూ వేగంగా నిర్ణయాలు తీసుకునే నేతలే.పార్టీని గతంలో వీడి వెళ్లిన వారిని కూడా పెద్దగా పార్టీలోకి తీసుకోవడం లేదు. అదే సమయంలో పార్టీ లైన్ ను దాటి వ్యవహరించిన వారిని కూడా ప్రస్తుతం ఏమీ అనకపోయినా నాలుగేళ్ల తర్వాత మాత్రం అది కౌంట్ అవుతుంది. అందుకే ఎమ్మెల్యేలు గతంలో మాదిరిగా చంద్రబాబు మెతక వైఖరితో ఉంటారనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఆయన పూర్తిగా మారిపోయారు. అదీ ఆయన గత ఏడాది నుంచి నడుస్తున్న తీరును చూస్తుంటే అర్థమవుతుంది. ఈసారి అనేక మంది కొత్తగా ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు, సీనియర్ నేతలకు కూడా భంగపాటు తప్పేట్లు లేదు.

## జగన్ భయంకర కుట్రలకు తెరలేపుతున్నాడు

**అమరావతి :** వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి భయంకర కుట్రలకు తెరలేపుతున్నారని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీయాలని జగన్ కుట్ర చేస్తున్నారని పయ్యావుల ఆరోపించారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో మార్పు లేదన్న పయ్యావుల.. ఓట్లు వేయలేదని ప్రజలపై అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏపీలో సమర్థవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఏపీకి పెట్టుబడులు వస్తుంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని పయ్యావుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులు పెట్టొద్దని పారిశ్రామికవేత్తలకు.. ఉదయ్‌భాస్కర్ అనే వ్యక్తితో 200 మెయిల్స్ పెట్టించారని మంత్రి పయ్యావుల చెప్పారు. ఆ తర్వాత లేళ్ల అప్పిరెడ్డిని తెరపైకి తీసుకొచ్చారని.. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదని పయ్యావుల అన్నారు. మేం పక్కా ఆధారాలతో మాట్లాడుతున్నామన్న మంత్రి పయ్యావుల.. 'గత వైసీపీ హయాంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారు.. జగన్ నీ ఏడుపు ఇంకెంతకాలం?' అని మంత్రి పయ్యావుల కేశవ్.. వైఎస్ జగన్‌కు ఘాటుగా కౌంటరిచ్చారు.

## ప్రపంచంలోనే అతిపెద్ద కుంభకోణం.. ఏపీ లిక్కర్ స్కామ్

-మొదటిపేజీ తరువాయి

జిల్లాను సర్వనాశనం చేసిన కొడాలి నాని, జోగి రమేష్, వంశీ అవినీతి బాగోతాలు అన్నీ ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్నారు. అందరం కలిసి జిల్లాలోని గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించే విధంగా కృషి చేస్తున్నాం. గాడి తప్పిన పరిపాలనను గాడిలో పెట్టాం. ఒకటో తేదిన జీతాలు, పింఛన్లు ఇస్తున్నాం" అని మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పనిచేస్తుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు చదువు భారం కాకూడదని సీఎం చంద్రబాబు తల్లికి వందనం కుటుంబంలోని పిల్లలందరికీ ఇస్తున్నట్లు వెల్లడించారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.

## స్ట్రీట్ ఫైట్‌కు సిద్ధమవుతున్నారా?

-మొదటిపేజీ తరువాయి

సవాల్ విసురుతున్నారు.వైఎస్ జగన్ పదే పదే వచ్చే ఎన్నికల్లోనూ గెలుపు తథ్యమని చెబుతుండటంతో పాటు అవసరమైతే కొత్త తరం నేతలను ఎంపిక చేస్తామని చెబుతుండటంతో ఇక బయటకు రాక తప్పడం లేదు. ప్రధానంగా జగన్ కూడా ఎవరు ఈ ఏడాది నుంచి యాక్టివ్ గా ఉన్నారు? ఎవరు ప్రజలకు, కార్యకర్తలకు దూరంగా ఉన్నారన్న లెక్కలు తీస్తున్నారట. వారు ఇన్నాళ్లు బయటకు రాకపోవడానికి గల కారణాలపై కూడా నివేదికలు తెప్పించుకున్నారని తెలిసిన నేతలు ఇక అసలుకే ఎసరు వస్తుందని భావించి ఇప్పుడు స్ట్రీట్ ఫైట్ కు సిద్ధమయ్యారు. జగన్ కూడా వరసగా కార్యక్రమాలను ఇస్తుండటం, ఏ నియోజకవర్గాల్లో ఎవరు పాల్గొన్నారన్నది రిపోర్టులు తెప్పించుకోవడంతో కొంత నేతల్లోనూ అలజడి స్టార్టయిందంటున్నారు.మొన్నటి వరకూ ఉత్తరాంధ్ర నేతలు పెద్దగా యాక్టివ్ గా లేరు. అలాగే తూర్పు గోదావరిజిల్లా నేతలు కూడా తమకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా? లేదా? అన్నసందేహంలో ఉన్నారు. అయితే కాపు సామాజికవర్గంలోనూ కొంత సానుకూలత ఏర్పడటంతో పాటు జగన్ వైపు కొన్ని వర్గాలు మొగ్గు చూపుతున్నాయని తెలుసుకున్న నేతలు ఇక దూకుడుగా వెళ్లాలని నిర్ణయించుకున్నట్లే కనపడుతుంది. మరొక వైపు ఏదో ఒక సమస్యపై జగన్ జిల్లాల పర్యటనలకు వస్తుండటంతో కూడా తమ ప్రాంతానికి వచ్చినప్పుడు జగన్ కు తప్పుడు సమాచారం ఎవరైనా ఇస్తారేమోనని చెప్పి కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారట. పార్టీ కార్యాలయంతో పాటు నియోజకవర్గంలోనే ఉంటూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఏడాదిలోనే ఫ్యాన్ పార్టీలో ఎంత మార్పు అని సొంత పార్టీ నేతలే ముక్కున వేలేసుకుంటున్నారు.

## జనవరి నుంచి మరో 62 అన్న క్యాంటిన్లు

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ప్రారంభించిన అన్న క్యాంటీన్‌లపై ప్రజల్లో పాజిటివ్ రెస్పాన్స్ ఉంది. అందుకే దీన్ని ప్రతి అసెంబ్లీ నియోజవర్గంలో ఏర్పాటు చేస్తున్నట్టు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే దాదాపు 113 నియోజకవర్గాల్లో అన్న క్యాంటీన్లు ఉన్నాయి. ఇప్పుడు మిగతా 62 నియోజకవర్గాల్లో క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. వచ్చే జనవరి నాటికి ప్రతి నియోజకవర్గంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్న ప్రభుత్వం బిల్డింగ్‌లు నిర్మిస్తుంది. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో ప్రక్రియ కూడా ప్రారంభించేశారు. ఈ భవనాలను డిసెంబర్‌కు పూర్తి చేసి జనవరిలో అన్న క్యాంటీన్లు ప్రారంభించాలని చూస్తున్నారు. ఈ మేరకు అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రూ.61 లక్షలతో ఒక్కో భవనం నిర్మిస్తున్నారు. అంటే ఇప్పుడు కొత్తగా నిర్మించే భవనాలకు ప్రభుత్వం రూ.41.70 కోట్లు ఖర్చు చేస్తుంది. పేదలి ఆకలి తీర్చేందుకు ఈ అన్న క్యాంటీన్ కాన్సెప్ట్ తీసుకొచ్చారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్‌లు ఉన్నాయి. వాటిలో 1,84,500 మంది ఫుడ్ తీంటున్నారు. దీనిపై ప్రభుత్వం నెలకు రూ.11 కోట్లు ఖర్చు చేస్తోంది. అంటే ఏడాదికి రూ.132 కోట్లు వెచ్చిస్తోంది. అన్న క్యాంటీన్‌లలో ఐదు రూపాయలకే అన్నం పెట్టడంతో ఈ క్యాంటీన్లు ప్రజాదరణ పొందాయి. ఉదయం టిఫిన్ మధ్యాహ్నా భోజనం, రాత్రి భోజనం కూడా పెడుతున్నారు. ఇలా ఫుడ్ పెట్టేందుకు టిఫిన్‌పై 17 రూపాయలు, మధ్యాహ్నం, రాత్రి భోజనంపై చెరో 29 రూపాయలు ఖర్చు చేస్తోంది. మొత్తంగా ఒక వ్యక్తి అన్న క్యాంటీన్‌లో మూడు పూటల భోజనం చేస్తే ఆ వ్యక్తిపై 75రూపాయలు ఖర్చు పెడుతున్నందన్నమాట. క్వాలిటీ ఫుడ్ ఐదు రూపాయలకే పెడుతుండటంతో నియోజక వర్గస్థాయిలో పెడితే మంచిందనే ఆలోచన ప్రజల్లో వచ్చింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన చంద్రబాబు 70 అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు ఓకే చెప్పారు. ఇప్పుడు ఉన్నవి ఎక్కువ పట్టణ, నగర ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. అందుకే ఒక్కో నియోజకవర్గానికి ఒక్కో క్యాంటీన్ ఉండేలా సర్దుబాటు చేస్తున్నారు. కొత్తగా మరో 62 నిర్మిస్తున్నారు. వాటిని జనవరిలో ప్రారంభించేలా ప్లాన్ చేస్తున్నారు.

## మూలపేట నుంచి మరో జాతీయ రహదారి

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. ఉత్తరాంధ్రలో కీలకమైన మరో గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు లైన్ క్లియర్ అయ్యింది. శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టు నుంచి భీమిలి వరకు గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ హైవే నిర్మాణం కానుంది. ఇటీవల ఈ హైవే గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని రిక్వెస్ట్ చేశారు.. దీంతో ఓకే చెప్పారు. ఈ హైవే మూలపేట పోర్టుకు అనుసంధానంగా ఉంటుందని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా, వేగంగా వెళ్లేందుకు ఉపయోగంగా ఉంటుందంటున్నారు.విశాఖపట్నం నుంచి భీమిలి వరకు జాతీయ రహదారి ఉంది.. భోగాపురం దగ్గర ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మాణం జరుగుతోంది.. అటు శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు ఆరు లేన్ల రహదారి అవసరం ఉందన గుర్తించారు. అందుకే భోగాపురం ఎయిర్ పోర్టుకు, మూలపేట పోర్టుకు కనెక్టివిటీని పెంచే పనిలో ఉన్నారు.. విశాఖఫట్నం వరకు లింక్ చేయనున్నారు. అటు పర్యాటకం అభివృద్ధి చెందడంతో పాటుగా ఆక్వా పరిశ్రమలు కూడా వస్తాయని భావిస్తున్నారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ హైవేకు సంబంధించి ఫోకస్ పెట్టారు. ఆయన కూడా ఈ కోస్టల్ నేషనల్ హైవే ఆవశ్యకతను కేంద్రానికి వివరించారు. అయితే సుమారు 200 కిలోమీటర్ల గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవేకు భూ సేకరణ ఏపీ ప్రభుత్వం చేపట్టాల్సి ఉంటుంది. అయితే ఈ హైవేకు సంబంధించి ఆదేశాలు ఇంకా రాలేదని.. ఒకవేళ వస్తే కనుక డీపీఆర్ రెడీ చేస్తామంటున్నారు అధికారులు. ఈ ప్రాంతంలో అటవీ, తీరప్రాంత, జిరాయితీ, స్థలాలు ఎంత అవసరమో గుర్తిస్తామన్నారు.మరోవైపు మూలపేట పోర్టు పరిధిలో అమెరికాకు చెందిన ఎగ్జాంబిల్ కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్ట్ పాలీఇథలీన్ పరిశ్రమను 1,250 ఎకరాల్లో రూ.83,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. గతవారం ఆ సంస్థ ప్రతినిధులు అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని పరిశీలించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆర్డీవో ప్రభుత్వం సంస్థకు కల్పించే సౌకర్యాలను వివరించారు. మూలపేట పోర్టుకు రైలు, రోడ్డు రవాణా సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.